
# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*

Non-Profit
Organiziation
Bulk Rate

**Address Correction Requested**

September 1995

# తెలుగు జ్యోతి

**************************
సంపుటి:12 సెప్టెంబరు 1995 సంచిక: 9
**************************

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

## తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1994 & 1995**

**President**
Mr. Satyam Srikonda
26 Taylor Ave.
Hawthorne, NJ 07506
P: (201) 423-4444
F: (201) 423-4459

**Vice President**
Dr. Sri Sailam Vardha
P: (908) 780-5642
F: (908) 780-6401

**Secretary**
Dr. Srinivasa K. Rao
76-22 265th Street
New Hyde Park, NY 11040
P & F (718) 347-9070

**Treasurer**
Mr. Seshu Tatikola
(908) 238-1681

**Committees**

Annual Events
Mr. Manohar N. Rao
(908) 382-8481

Membership Services
Mr. C. Siva Kumar
(908) 417-5921

Special Programs
Dr. D. Srinivasa Rao
(914) 838-0840

Community Affairs
Mrs. Nirmala Kocherlakota
(908) 302-1063

Youth Activities
Ms. Lakshmi Rao
(718) 886-4647

Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


అట్టమీదిబొమ్మ:

నాట్యగణపతి

తురగా చలం

బొంబాయి

## మామాట

ఈ నెలలో ఇరవై ప్రశ్నలు వెయ్యలేకపోయాం సమయానికి రాకపోవడం వల్ల. క్షమించండి. ఈ నెల శ్రీ వేమూరి వెంకటేశ్వరరావు గారు వైద్యవిషయాలను కథలాగ చెప్పారు. పాఠకులు తమ అభిప్రాయాలను తెలుపు తారుగా. అక్టోబరు 28, 1995 న మన కళాసమితి నిర్వహిస్తున్న కూచిపూడి నృత్యపోటీ వివరాలను 9 వ పేజీలో చూడవచ్చును.అలాగే శ్రీ నేదునూరి కృష్ణమూర్తిగారి సంగీత కచ్చేరీ వివరాలు 13 వ పేజీలో చూడవచ్చును.

సెప్టెంబరు 10 న శ్రీ చిట్టి మూర్తి గారి ఆధ్వర్యంలో తమయింటిలో ఏర్పాటుచేసిన శ్రీ మేడసాని మోహన్ గారి అష్టావధాన కార్యక్రమం ఉత్సాహంగా ఉందని, పలువురు పాల్గొన్నారని వార్త. ఈ సంచికనుండి సమస్యాపూరణం (పేజీ 36) ప్రారంభిస్తున్నాము. పాఠకులు పాల్గొనగలరని ఆశిస్తున్నాము.

ఈ సారి రాజాలక్ష్మి అవార్డు కార్యక్రమం నవంబరు 19న జరుగుతుంది. మన సభ్యులు ఎవరైనా వెళ్ళవచ్చునని, ముందుగా తెలుపుతే తగిన స్వాగతమర్యాదలు జరుపగలనని, శ్రీ రమణయ్యరాజాగారన్నారు. మన ట్రస్టీలనెవరినైనా, శ్రీ కే.వి.రావు ( 718) 886-4647 గారిని గానీ పిలువండి.

వచ్చే సంచిక లో అడవి బాపిరాజుగారి శతజయంతోత్సవము పురస్కరించుకుని ప్రత్యేక సంచికగా వెలువడుతుంది. పాఠకులు రచనలను పంపవలసిందిగా కోరుతున్నాము.

నవంబరులో దక్షిణ కాలిఫోర్నియా తెలుగు సంఘం తమ 25 వ వార్షికోత్సవం ఘనంగా జరుపుకొంటుందని అధ్యక్షులు డా. శ్రీమతి రాధా శర్మగారు తెలియజేశారు. మన తెకస, తెలుగు జ్యోతుల తరపున వారికి శుభాకాంక్షలనందజేస్తున్నాము.

ఇంతేమరి.

తమనేస్తం

కి.ర.

## విషయ సూచిక


1. మామాట ........ 2,5
2. From the President ........ 3
3. ఉత్తరాలు ........ 3
4. హైదరాబాదు లేఖ..ముదిగొండ శివప్రసాద్ ........ 5
5. జీవనగీతం...బహుమతికథ..రెంటాల నాగేశ్వర్రావు ........ 6,7
6. Kuchipudi Dance Competitions ........ 9
7. నమశ్శివాభ్యామ్...కథ..సత్యవాడ ఇందిరాదేవి ........ 14–15
8. మెలపులు...ఒక శతజయంతి....వేమూరి రామనాథము ........ 18,19
9. Application Form ........ 20
10. పరలోమందుండెడు..కథ....కనకప్రసాద్ ........ 21–23
11. ప్రమాణాలు...గేయం...సీయస్సీ మురళి ........ 23
12. అస్తమించని సూర్యుడు...బహుమతి కథ..వేదుల శకుంతల ........ 24,25
13. నీతి–లోకరీతి...పద్యాలు....ప్రభాకర్ ........ 25
14. శోషిల్లిన కల..గేయం...పి. కుసుమకుమారి ........ 25
15. ఆంధ్రవైభవం...వ్యాసం..గు. వెంకట చెల్వపిళ్ళ ........ 26
16. ఆర్జజీవులు...కథ..వేమూరి వెంకటేశ్వరరావు ........ 27–31
17. Matrimonials.. Sept. 1995 ........ 32
18. స్వదేశంలో చాలాకాలం తర్వాత..గేయం....రమ్య ........ 32
19. నీరు పల్లమెరుగు..వ్యాసం...సీయస్సీ మురళి ........ 33
20. అపరకవి...కథ...ముదిగొండ శివప్రసాద్ ........ 34–36
21. శ్రీ సూర్యనారాయణా....పాట...దూసి ధర్మారావు ........ 36
22. క్రొత్త శీర్షిక..సమస్యాపూరణం ........ 36
23. ప్రయాణంలో...కథ...మంగళా కందూర్ ........ 37,38


దీపావళి - అక్టోబరు 28, 1995
10AM - 6PM.
కూచిపూడి నృత్యపోటీలు, నాటక
కదంబ కార్యక్రమములు

నేదునూరి కృష్ణమూర్తి కచ్చేరి: అక్టోబరు 8, 1995 [illegible]


EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Ms. Bharati Bhavaraju, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.

++++++++++++++++++++++++++++++++++++++++++

The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

==========================================



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........
TFAS & TJ Committees.

**FROM THE PRESIDENT:** **SEPTEMBER 1995**

Dear Members & Guests:

The flyers for the Kuchipudi dance competition were mailed out in early September. Based upon the number of inquiries received so far, we are confident that many participants will be performing in the competition. Due to time constraints of the Deepavali program, we will have to limit the number of entrants. Please send your completed entry forms as soon as possible.. The dance competition is being conducted for the first time - it is a learning process for all of us - the organizing comittee will do its best to incoporate the many suggestions we have received in formulating rules and procedures.

We have started receiving advertisements and donations to meet the program costs for the Deepavali program. If you receive a phone call, please help up us with your generous contributions.

The term of the Board of Trustees will be ending in December 1995 and nominations for new trustees will be invited by the Nominating Committee in the coming months. We would like to see the younger members of the organization get involved and suggest new ideas and programs for the coming years.

In the past, we collected contributions from ten of our members for prizes awarded to the winners of the Short Story Competitions conducted in India with the cooperation of the Rajalakshmi Foundation and Andhra Jyothi magazine. This year the entire amount was donated by Dr.K.V. Rao and Dr. Jyothi Rao. On behalf of all of the trustees, I would like to convey my thanks to both of them for their generosity.

Satyam Srikonda
President

---

## ఉత్తరాలు

ప్రియమిత్రులు శ్రీ రఘునాథ్‌గారికి,

జూన్ 1995లో 2 గేయాలు వందేమాతరం, ఆంధ్రమహోమందిరం ప్రచురించినందుకు కృతజ్ఞతలు. రాబోయే దీపావళికి అమెరికాంధ్రులను ఆయత్తం చేస్తూ, కూచిపూడి పోటీలు ప్రకటిస్తూ సాగిన సంపాదకీయం, యువకులను బాధ్యత చేపట్టవలసినదిగా విజ్ఞప్తి చేస్తూ ముచ్చటగా ముగిసింది.

ప్రియము — హితము వ్యాసంలో శ్రీ వేమూరివారు సునిశితమైన మనస్తత్వవిషయాన్ని విశ్లేషించారు. 'కథ–జీవితం', 'సరిపడని సూత్రాలు' సినారె ఛలోక్తులు, నా ప్రేమగీతం అంశాలు ప్రశంసనీయమైనవి.

నమస్కారములతో

— దూసి ధర్మారావు
*Srikakulam, AP*

తెలుగుజ్యోతి సంపాదకులకు,

నమస్తే.

'తానా' దశమ సమావేశాల గురించి 'తెలుగు జ్యోతి' త్వరితగతిన సమీక్షలు ప్రచురించటం ముదావహం. తానా సంస్థాగత పత్రిక తానాపత్రికలో ప్రచురించబడే సమీక్షలకన్నా ఇలాటి స్వతంత్రపత్రికలో ప్రచురించబడే సమీక్షలకు విలువ ఉండటం సహజం. తానా సమావేశాన్ని సమీక్షిస్తూ, సమావేశాన్ని గురించి వచ్చిన నిర్మాణాత్మకమైన విమర్శలను విశ్లేషిస్తూ, ముందు సమావేశాలకు సహాయకారిగా ఉండటం కోసం తానా సమావేశపు సావెనీర్ సంఘం 'పోస్ట్–కాన్ఫరెన్స్ రిపోర్ట్' ప్రచురించనున్నది. శ్రీయుతులు వేమూరి వేంకటేశ్వరరావు, పి. వేణుగోపాలరావుల సమీక్షలు ఈ విషయంలో ఉపయోగిస్తాయి. వారికీ, మీకూ మా కృతజ్ఞతలు.

అయితే జూలైనెల సంపాదకీయంలో వ్యాఖ్యానించిన కొన్ని అంశాలు మాత్రం 'పోస్ట్ కాన్ఫరెన్స్ రిపోర్ట్'లో పొందుపొరిచే విషయాలు కాబట్టి విడిగా మీకు ఈ ఉత్తరం.

సమావేశం మకుటం (థీమ్): 'కొత్త తరాలు — సరికొత్త తీరాలు'లో 'కొ' కు ర వత్తు లేకుండా 'మరి ఈ కొత్త ఎక్కడినుండి వచ్చిందో' అని తెలుగుజ్యోతి సంపాదకుల ప్రశ్న: 'ఆ తేడాయేనేమో కొత్త తరాలు అంటే' అని సంపాదకుల సందేహం. సమావేశం సమయంలోనే మకుటాలు మర్చిపోవటం సాధారణమయిన రోజుల్లో, సమావేశమంతటా అంతర్గతంఘా మిళితమయి కనిపిస్తూ వచ్చిన ఈ దశమ తానా మహాసభల మకుటం సమావేశమయిపోయాక కూడా చర్చనీయాంశం కావటం, ఈ మకుటం నిర్ణయంలో పాత్ర వహించిన మాకు చాలా సంతోషంగానే ఉంది.

'కొత్త' పదం తెలుగువారికి కొత్త కాగూడదు. తెలుగులో శిష్టవ్యావహారికాన్ని ఉపయోగించిన వాళ్ళలో నిష్ణాతులు శ్రీ నార్ల వేంకటేశ్వరరావుగారు నలభయ్యో దశకంలోనే 'కొత్తగడ్డ' పేరుతో ఒక నాటక సంపుటిని ప్రచురించారు. సరళవ్యావహారికంతో మధ్యతరగతి జీవితాలను వర్ణించిన ప్రసిద్ధ రచయిత శ్రీ కొడవటిగంటి కుటుంబరావుగారు యాభయ్యో దశకంలోనే 'కొత్త అల్లుడు' పేరిట ఒక నవలను ప్రచురించారు. ఇన్ని సంవత్సరాల, తరాల తర్వాత కూడా ఈ కొత్త ఇంఖా సంపాదకులకు కొత్తగా ఉండటం ఆశ్చర్యమే.

'కొత్త' విషయంలో వినిపించిన విమర్శనాధ్వనే, ఈ సంపాదకీయంలో యితరత్రా వినిపించింది. కాని, అభిరుచులకూ, అభిప్రాయాలకూ సంబంధించిన విషయాలగురించి మేము వేరే వ్యాఖ్యానించటం లేదు.

శుభాకాంక్షలతో

— ఉప్పలూరి వేంకట సుబ్బారావు
అధ్యక్షుడు, ధశమ తానామహాసభల సావెనీర్ సంఘం.
*Olympia Fields, IL*

— జంపాల చౌదరి
ముఖ్య సంపాదకుడు, సావెనీర్.
*Beavercreek, OH*

*With Best Compliments from* THOGA VISWAM

# Viswam Financial Services

Financial Strategies for the 90's

✦ Business ✦ Executive
✦ Professional ✦ Personal

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

### INSURANCE PRODUCTS

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

### RETIREMENT PLANS

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

### INVESTMENT PRODUCTS

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### ANNUITIES

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

హైతెలుగుదేశం రెండు ముక్కలైంది. చంద్రబాబు నాయుడు రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి అయినారు. ఎన్.టి.ఆర్. భవిష్యత్తు ప్రశ్నార్థకంలో ఉంది. పాకిస్తాన్ టెర్రరిష్టు దేశంగా మారింది. భారతదేశంలో అమరనాథ్ తీర్థయాత్రికులపై కాల్పులు జరపటం, మందు పాతరలు పెట్టడం వంటివి చేయించింది. కాశ్మీర్‌లోని విదేశీ పర్యాటకులను అపహరించి చంపించటం మొదలు పెట్టింది. ఆగస్టు 15 నాడు టెర్రరిజాన్ని హైలైట్ చేసిన రోజా హిందీ చిత్రాన్ని నేషనల్ నెట్‌వర్క్ మీద ప్రసారం చేశారు. రాష్ట్రంలో కూడా శాంతి భద్రతల పరిస్థితి సంతృప్తికరంగా లేదు. జడ్చర్ల శాసన సభ్యుడు ఎర్రం సత్యంను పోలీసు కానిస్టేబుల్ కాల్చి చంపాడు. రాష్ట్రంలో నక్సలైట్లు విజృంభిస్తున్నారు. ఎన్.టి.ఆర్. లో వెనుకటి వాడి-వేడి కన్పడటంలేదు. కాంగ్రెసుపార్టీ కూడా అంతఃకలహాలతో మునిగిపోయింది. లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ నిజానికి సమైక్యంగా ఉండవలసిన తెలుగుదేశం పార్టీ హరికృష్ణ వర్గం - లక్ష్మీపార్వతి వర్గంగా స్పష్టంగా చీలిపోయింది. ముసలితనంలో దశరథుడు అటు పడుచు భార్య కైకమాట వింటాడా? ఇటు రాముని మాట వింటాడా? అని ఒక ప్రముఖ హైదరాబాదు జర్నలిష్టు బహిరంగంగా వ్యాఖ్యానించారు. ప్రముఖ నటుడు రావు గోపాలరావుగారి పేరుమీద కిన్నెరసంస్థ నాటకోత్సవాలు నిర్వహించింది. త్వరలో ఆ మహానటుని విగ్రహాన్ని నగరంలో నెలకొల్పుతామని రాష్ట్ర సమాచర శాఖ మంత్రి ప్రకటించారు. వెనుకటిలాగా గణేశ నిమజ్జనం హుస్సేన్ సాగర్‌లో చేయకూడదని రాష్ట్రప్రభుత్వం నిషేధాజ్ఞలు విధించింది. దీనిపై సెప్టెంబరులో ఘర్షణలు జరుగుతాయేమోనని భయపడుతున్నారు. ప్రముఖ నర్తకుడు నాట్యగురు నటరాజరామకృష్ణగారు వారంరోజుల ఆంధ్ర నాట్యోత్సవాలు నిర్వహించారు. గుంటూరులో శ్రీనాథ పీఠమువారు పెద్ద ఎత్తున మహా కవుల శతజయంతులు జరిపారు. జిల్లా కలెక్టరు చామర్తి ఉమా మహేశ్వరరావుగారు మంచి సహకారం అందజేశారు. విశ్వనాథ సత్యనారాయణ గారి జయంతి సభలో వారి సాహిత్యంలో భారతీయ వైభవాన్ని గూర్చి మాట్లాడాను. ఈ సభలకు హిందూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాదరాయ కులపతి గారు సూత్రధారణ చేశారు.

ఒక అమెరికన్ కంపెనీ మహారాష్ట్రలో పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయడానికి ఒప్పందం చేసుకుంది - శివసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ఎన్‌రోన్ కంపెనీ ఒప్పందాన్ని రద్దు చేసింది. వెనుకటి ప్రభుత్వానికి అధికారులకు కోట్ల ముడుపులు ముట్టాయని ఆరోపణ. మహారాష్ట్రలో సంపూర్ణ గోవధ నిషేధచట్టం అమలులోకి వచ్చింది. రాష్ట్రంలో బస్సు చార్జీలు పెంచారు. ప్రతిపక్షాలు ఆందోళనలు జరిపారు. వర్షాలు తృప్తికరంగానే ఉన్నాయి. తిరుమల తిరుపతి పాలకమండలిలో భానుమతి, రాజకుమార్, రజనీకాంత్‌లను నియమించారు. శ్రీమతి శ్రీలేఖ కొచ్చెర్లకోట, తెలుగు విశ్వవిద్యాలయంలో సర్వ ప్రథమురాలిగా కూచిపూడినృత్యంలో వచ్చి, ఎం.ఏ.లో స్వర్ణపతకం సాధించడం విశేషం. అష్టకాల నరసింహరామశర్మ పురుషోత్తముడు అనే పద్యకావ్యం రచించి ఆవిష్కరింపజేశారు. ఇది చాలా ప్రౌఢరచన. ఈయన సరస్వతీ ఉపాసకుడు. అవధానాలుచేసి సంపాదించిన ధనంతో అనంతసాగర్ సిద్ధిపేట ప్రాంతంలో వీణాపాణి సరస్వతీ దేవాలయం నిర్మించడం చెప్పుకోదగిన కార్యం.మద్రాసు లోని జైలునుండి ఎల్.టి.టి.ఇ తీవ్రవాదులు తప్పించుకొని పారిపోయారు. లంకలో మారణహోమం సాగుతూనే వుంది. తమిళంలో సెక్కిలార్ రచించిన పెరియపురాణం తెలుగులోకి రమణమహర్షి భక్తులు శ్రీ మద్దాళి సుబ్బారావుగారు అనువదించారు-దానిని శ్రీ రఘురాం కిన్నెరఆర్ట్ సంస్థ పక్షాన ఆవిష్కరింప జేశారు. సుబ్బరావుగారు లోగడ రమణసాహిత్యాన్ని కూడా తెలుగులోకి తెచ్చిన భక్తులు. సంస్కారభారతి అనే సాంస్కృతిక .సంస్థ జన్మాష్టమి వేడుకలలో భాగంగా కొన్నివేలమంది శిశువులకు బాలబాలికలకు శ్రీకృష్ణ వేషధారణ వేయించి హైదరాబాదులో మహోత్సవం నిర్వహించారు. అమెరికానుండి వచ్చిన ఉష నృత్యం నగరంలోని ఆగస్టు కార్యక్రమాలలో ఓ హైలైట్. ఈ ఉత్తరం నేను వినాయకచవితి ప్రాంతంలో పోస్టు చేస్తున్నాను. మీరుచదివే నాటికి ఇక్కడ అనేక రాజకీయ పరిణామాలు జరిగే అవకాశం ఉంది. వివరాలు మళ్ళీ వ్రాస్తాను. అందాకా సెలవు. –

--మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, ఎం.ఏ.పి.హెచ్.డి.
2-2-647/ 132- Central Excise Colony, Hyderabad 500 013 (AP), India, P: 761 4668.

**Dr. Nirmala Akkapeddi**

Clifton Medical Center

Where a professional and caring staff offer the most modern technology available in the area

| TRI/STAR PHYSICAL THERAPY CENTER | MAIN MEDICAL IMAGING CENTER | CLIFTON MEDICAL CENTER |
|---|---|---|
| (201) 777-9595 | (201) 777-6661 | (201) 777-9595 |

1003 Main Avenue, Clifton, New Jersey 07011

- Sports Medicine
- Arthritis And Muscle Diseases
- Stroke Rehabilitation
- Post-Operative Orthopedic Cases
- Diagnostic X-Rays
- Latest Generation CAT Scan
- Ultrasound, Ecocardiogram
- Sonogram, Nuclear Medicine
- Emergency Medical Care
- Laboratory - Internists
- Surgeons, Cardiologists
- Neurologists, Podiatrists

**Daily, Evening & Saturday Appointments Available**
**Most Insurances Accepted**

న్యూజెర్సీ కథల పోటీలో రూ. 1000ల బహుమతి పొందిన కథ

# జీవన గీతం

**– రెంటాల నాగేశ్వరరావు**

నాకు ప్రొఫెసర్‌షిప్ వచ్చాక కొంచెం అహంభావం పెరిగిందనుకుంటాను. అందరి ప్రొఫెసర్లతోపాటు ఒకే కాలనీలో వుండటం, వారిలో పెరిగిన పరిచయాలు, వారి సబ్జక్ట్స్ గురించి కూడా మాట్లాడటం, వివరాలు తెలుసుకోవటం చేస్తున్నారు. నాకు చాలా విషయాలు తెలుసుననే నిర్ణయానికి వచ్చాననుకుంటాను. 'అన్నీ నాకు తెలుసు' అనుకోవటంలోనే అజ్ఞానం పెరుగుతూ పోతుందని నాకు తెలుసు. కాని 'నాకు తెలుసు'నన్నది నేను నమ్మిన నిజం. ఇది అహంభావం కాదేమో, ఆత్మవిశ్వాసం పెరిగిందేమోననుకున్నాను. నేను యూనివర్సిటీలో సోషియాలజీలో రీడర్ నుండి ప్రమోషన్ పొందాను. అందుకేనేమో ప్రజలందరి జీవన విధానాలు, వారి నమ్మకాలు, ఆశలు, అనుబంధాలు... ఇలా ఎన్నో నాకు తెలుసునని నా నమ్మకం.

అయితే గత సంవత్సరంగా 'నాకు తెలియదు' అనే ఒక విషయం నా అహాన్ని దెబ్బ కొడుతోంది. ఒక మనిషిని నేనర్థం చేసుకోలేక పోతున్నాననిపిస్తుంది. అతడేమీ గొప్పవాడుకాదు, ఉద్యోగస్తుడు కాదని... అసలు నీతో మాట్లాడగలిగే అర్హత లేనివాడు! నేనూ అతనితో ఎప్పుడూ మాట్లాడలేదు. కాని, మా ఇంటి ఎదురుగానే వుండటంతో రోజూ చూస్తుంటాను. అతడిని చూడగానే ముందు జుగుప్స కలుగుతుంది. నాకేసి నవ్వుతూ చూస్తాడతను. నేను తలత్రిప్పుకుంటాను. అతని దారిన అతడు వెళ్ళి పోతాడు. నేను అతడి చిరునవ్వుని స్వీకరించలేదని తెలిసినా, మరునాడు నన్ను చూసి చిరునవ్వు నవ్వటం మానడు. ఇప్పుడతడే నా మెదడుకు, నా విజ్ఞానానికి ఒక సవాల్ అయి కూర్చున్నాడు.

అతడెవరంటే –

పాలరాతి మీద పేడముద్దలా, మా ప్రొఫెసర్ల కాలనీలో, నా ఇంటి ఎదురుగా వున్న పెంకుటింట్లో వుంటాడతను. కాలనీ కట్టక ముందు నుండీ అతడక్కడే వుండేవాడట. అతడు ఎంత డబ్బిస్తామన్నా అతడా ఇల్లు వదలడు. శరీరంపై గజ్జికురుపులా, అతి విలాసవంతంగా వుండే మా కాలనీలో, అసహ్యంగా వుంటుందాతడి ఇల్లు. అతడికి యాభైఏళ్ళు పైనే వుంటాయి. పోనీ 'మనిషన్నా బాగుంటాడా' అంటే అదీ లేదు. నల్లగా, వడలిన శరీరంతో వుంటాడు. అయినా అతడి ముఖంపై చిరునవ్వు చెరగదు. అతడికిద్దరు కొడుకులు. ఇద్దరూ పొద్దుటే పనులకు వెళ్ళి పోతారు. ఇక కోడళ్ళు అతడిని పురుగును చూసినట్టు చూస్తారు. ముష్టాడికి పడేసినట్టు ఇంత తిండి పడేస్తారు.. . అంతే ఇక అతని గురించి ఏమీ పట్టించుకోరు. పట్టించుకున్నారంటే తిట్లవర్షం కురిసిందన్నమాటే!

నిజానికతడు ముష్టాడిలానే వుంటాడు. అతడికి రెండు కాళ్ళు తొడల వరకు ఏదో ప్రమాదంలో పోయాయి. ఎడమ చేయి చచ్చుపడింది. ఒక చిన్న పీటకు నాలుగు చక్రాలు బిగించి దాని మీద కూర్చుని, కుడిచేత్తో తోసుకుంటూ ప్రొద్దుటే బయటకు బయల్దేరతాడు. మళ్ళీ మధ్యాహ్నం అలాగే ఇంటికి చేరతాడు. దూరంనుండి తెలియని వాళ్ళు చూస్తే ముష్టెత్తుకునే కుష్ఠురోగిలా కనిపిస్తాడు. మళ్ళీ సాయంత్రం నాలుగింటికి బయల్దేరి, దగ్గరగా వున్న రైల్వే ట్రాక్ వరకు వెళతాడు. చీకటి పడుతుండగా తిరిగొస్తాడు. భోంచేసి, కోడళ్ళ తిట్లు తిని, నవ్వుకుని హాయిగా నిద్రిస్తాడు. అతడివల్ల ఇంట్లో వాళ్ళకి బరువు తప్ప, లాభంలేదు. బయట నా బోటి వారికి జుగుప్సతప్ప ప్రేమలేదు. కనీసం ఎవరూ ప్రతిగా చిరునవ్వుకూడా నవ్వరు.

నా కర్థంకాని విషయం అదొక్కటే.


అతడు ప్రేమరాహిత్యంలో బ్రతుకుతున్నాడు. అతడి వలన ఎవరికీ ఉపయోగం లేదు. నష్టం తప్ప. పైపెచ్చు తిట్లు, శాపనార్థాలు, వ్యంగవు విసుర్లు, నీచంగా చూడబడటం... ఇలాంటివెన్నో... మరి అసలు అతడు ఎందుకు బ్రతికివున్నట్టు? అందరికీ భారమై అలాటి నరకంలో బ్రతకటం కంటే చావు నయం కదా? మరెందుకు ఆత్మహత్య చేసుకోడు? అదీ – నాకర్థం కాని విషయం.

జంతువుల 'బేసిక్ ఇన్‌స్టింక్ట్స్'లో ముఖ్యమైంది బ్రతకటం. వాటికి ఆలోచనలు తక్కువగనుక –

●●●●

**జంతువుల బేసిక్ ఇన్‌స్టింక్ట్‌లో ముఖ్యమైంది బ్రతకటం. ఇతడు కూడా పశు స్థాయి నుండి మానవుని ఆలోచనల స్థాయికి పెరగకపోవటమే అతడి జీవన రహస్యమా?**

●●●●



చనిపోదామని అనుకోవు. అసలు ఎలా చనిపోవాలో వాటికి తెలియదు. ఇతడు కూడా పశు స్థాయి నుండి మానవుని ఆలోచనల స్థాయికి పెరగక పోవటమే అతడి జీవన రహస్యమా? కాదు. జంతువులకు నవ్వటం తెలియదు. ఇతడికి మనస్ఫూర్తిగా నవ్వటం తెలుసు. ఎన్ని తిట్లు తిన్నా, ఎన్ని బాధలొచ్చినా నవ్వుతూనే వుంటాడు. ఆ నవ్వు చూస్తే నాకు వళ్ళు మంట. చదువు, హోదా పెరిగిన కొద్దీ – నవ్వు కూడా ధనంలాగానే పొదుపుగా వాడతారు నవనాగరీకులు.

ఒకరోజు సన్నటి జల్లు పడుతుంటే స్కూటర్ని ప్రక్కకు తీసి ఒక బస్ షెల్టర్‌లో ఆపాను. అతనూ అక్కడేవున్నాడు చిరునవ్వుతో, ఆ చక్రాల బండిపై.

'వాన ఎంత అందంగా వుంది సార్!' అన్నాడతను. ముఖం చిట్లించాను నేను.

నకు తడిసిన మట్టి వాసన ఎంత బావుంటుందో' నవ్వుతూనే అన్నాడతను. నాకతడితో మాట్లాడాలనిపించలేదు, వానలో తడుస్తూనే ఇంటికెళ్ళిపోయాను.

రోజూ ప్రొద్దుటే లేస్తాడతడు. స్నానం చేసి ఉదయించే సూర్యుని, పక్షుల కిలకిలరావాల్ని కదిలే మేఘాల్ని, పిల్లగాలికి ఊగే రెమ్మలను చూస్తూ పరవశిస్తూ తనలో తానే నవ్వుకుంటుంటాడు. ఆ చిరునవ్వుని చూస్తేనే నాకు చిరాకు.

ఇతడి వలన ఇంట్లోవారికి గాని, సంఘానికి కాని ఉపయోగం లేదు. అనురాగం, ప్రేమ, ఆత్మీయులూ అలాటి వేవీ అతడికి తెలియవు. మరి బ్రతకటమెందుకట? బ్రతికి సాధించేదేమిటట? అవీ నాకు సమాధానం తెలియని ప్రశ్నలే.

ఒకరోజు యూనివర్సిటీ నుండి వచ్చేసరికి కొంచెం చీకటి పడింది. అందుకని స్కూటర్ మీద స్పీడుగా వస్తున్నాను. అందులో ఆ రోజే ఎమ్సెట్ ర్యాంక్స్ వచ్చాయి. మా అమ్మాయికి సీట్ రాలేదు. అందుచేత కోపంగానూ, చిరాకుగానూ వుంది.


కాలనీలోకి అడుగుపెట్టగానే అతడు స్కూటర్‌కి అడ్డంగా వచ్చాడు. విసుక్కుంటూ సడన్ బ్రేక్ వేసి ఆపాను.

"సారీ..."

"ఏమిటి?" విసుగ్గా కోపంగా అన్నాను. అదే ఆతడిలో మొదటిసారి మాట్లాడటం.

"అమ్మాయిగారికి ఎమ్‌సెట్‌లో సీట్‌రాలేదని రైలు కింద పడబోయారు సార్... నేనే తప్పించాను. మీరింటికెళ్ళి కోప్పడకండిసార్... ఈ కాలం పిల్లలకి అంతా ఉద్రేకమేసార్... జీవితం విలువ తెలియదు..." వార్త వినగానే నా వళ్ళు ఝల్లుమన్నది. "థాంక్యూ" అనే నాగరికపు పదాన్ని వాడి స్కూటర్ ముందుకు దూకించాను. త్వరగా ఇంటికెళ్ళాను.

సోఫాలో కూర్చుని తమ్ముడితో నవ్వుతూ కబుర్లు



"నవ్వండి సార్! మనిషి మన స్ఫూర్తిగా నవ్వితే ప్రకృతి పులకరిస్తుంది. అది మన హక్కు. మన జీవన గతం... ప్రకృతి మనిషికిచ్చిన వరం..."

చెబుతోంది నా కూతురు.

"ఆ ఎదురింటి ముసలోడు చెప్పింది నిజమేనా?" కోపాన్ని బాగా తగ్గించుకుని అనునయంగా అడిగాను. నవ్వేసి 'అవున'న్నట్టు తలూపింది. "ఏంటో ఉద్రేకంలో విరక్తి కలిగింది... ఇక ఎప్పుడూ అలా చేయను... చేయబోను కూడా... ఆ తాత జీవిత సత్యం చెప్పాడు నాన్నా! అతడెంతో చదువుకున్న వాడు కూడాను" నవ్వుతూనే చెప్పింది. ఎమ్‌సెట్‌లో సీట్ రాలేదే అనే బాధ దానిలో కనిపించలేదు. అది ఏడుస్తూ వుంటుంది. భోజనం చేయదు. బుజ్జగించి తినిపించాలి అని ఆలోచిస్తూ వచ్చాను నేను. కాని నా బిడ్డలో ఎంత మార్పు?!

నేనూ నవ్వాను రిలీఫ్‌గా ఆమెను కోప్పడదలచ లేదు.

"ఏవిటా జీవిత సత్యం?" నవ్వుతూనే అడిగాను.

మాట్లాడలేదు. లేక మాట్లాడటం చేతకాలేదో... 'కాఫీ తెస్తాన'ని లోనికెళ్ళింది.

ఏదైనా ఆ ముసలోడి మీద నాకు సదభిప్రాయం కలిగింది.

మరునాడుదయం అతడు బయటకి వెళుతూ నాకేసి చూసి నవ్వాడు. అదే చిరునవ్వు. ఎప్పుడూ చెదరని చిరునవ్వు. వికసించిన గులాబీల్లాంటి నవ్వు.

నేనూ మొదటిసారిగా ప్రత్యుత్తరంగా నవ్వాను.

అతడు వెళ్ళిపోయాడు – నవ్వుతూనే. కానీ, నాలో మొదటిప్రశ్న మళ్ళీ వచ్చింది. అతడెందుకు బ్రతుకుతున్నాడు? ఆత్మహత్య చేసుకోకుండా? నాకు సమాధానం తెలియలేదు.

సాయంత్రం అతడు వెళ్ళిన కాసేపటికి నేనూ అతడు వెళ్ళిన వేపు వెళ్ళాను. నా బిడ్డను రక్షించినందుకు కనీసం కృతజ్ఞతలయినా చెప్పటం నాబోటి నాగరికుల లక్షణం కదా!

చిన్న రైల్వే బ్రిడ్జికి ప్రక్కగావున్న సిమెంట్ చప్టాపై కూర్చుని ప్రకృతిని చూస్తున్నాడతడు. అస్తమిస్తున్న సూర్యుడు, పైరగాలికి తలలూపే పచ్చటి పంట పొలాలు, చల్లగా వీచే గాలి... ప్రకృతిలో తానూ కలిసిపోయి వున్నాడతను. అతడి అధరాలపై చిరునవ్వు కళ్ళలో కొత్త కళ.

"రండిసార్ కూర్చోండి... షికారు కొచ్చారా?" నా అలికిడి విని, తన తన్మయత్వం నుండి బయటకు వచ్చి అన్నాడతడు. నవ్వుతూ ప్రక్కన కూర్చుని ఏదో చెప్పబోయాను.

"మీరేమీ చెప్పకండి సార్... మీరు చెప్పబోయేది నాకు తెలుసు. నాకలాటివి ఇష్టముండవు..." నవ్వాడతను.

నా అనుమానం తీర్చుకుందామనుకున్నాను గాని ఎలా అడగాలో అర్థం కాలేదు.

"ఎంత బావుందిసార్ ఈ ప్రదేశం... నాకు కాళ్ళు లేవుగాని వుంటే పరవశంతో నృత్యం చేసివుండేవాడిని..." నవ్వుతూ అన్నాడు. నేను మాట్లాడలేదు.

"నవ్వండిసార్! జంతువులకి మనుషులకు తేడా ఏమిటో మీకు తెలుసుసార్. భాషని వదిలేస్తే... మిగిలింది నవ్వటమే సార్! మనిషి మనస్ఫూర్తిగా నవ్వితే ప్రకృతి పులకరిస్తుంది. అది మనహక్కు. మన జీవన గతం... ప్రకృతి మనిషికిచ్చినవరం..."

నేను లేచాను. చిరునవ్వుతో అతడి భుజాన్ని తట్టి ముందుకు కదిలాను.

'నిజమే! ప్రకృతి ఎంత శోభాయమానంగా వుంది!' అనిపించింది. ఆలోచిస్తూ నడుస్తున్నాను. 'నిజమే... జీవించటమెందుకో అతడికి తెలుసు.' అతడికి తెలుసునని నాకర్థమయింది. నా చదువు, నా హోదా, నా డబ్బు, నా సంస్కారం, ఇవేవీ దానిని చెప్పలేదు. అదేదో నేను తెలుసుకున్నాననిపిస్తుంది. అంతలోనే తెలియదు. మరి మీకు తెలుసా?

*

# Investment Management & Estate Planning On a fee Basis

## Individual Asset Planning Corporation offers:

### Investment Management Services:

* Existing portfolio review
* Investment goal setting
* Investment policy statement preparation
* Investment selection & on going management
* Assets in custody with a NYSE member firm
* Quarterly performance reports in compliance with AIMR standards
* Year-end tax data reports
* On going financial planning services

### Estate Planning Services (wills & trusts):

* Designing of wills & trusts
* Zero estate tax strategies
* Assistance with implementation of planning strategies
* State of the art advice & 15 years of experience

**For a no-obligation initial consultation, please contact:**

**Ram Kolluri CFP**
**Principal, Individual Asset Planning Corporation**
**Registered Investment Advisors**
**103 Carnegie Center, Ste. 100**
**Princeton, NJ 08540**
**800-637-9955 / 609-452-2929**

TELUGU FINE ARTS SOCIETY

PROUDLY ANNOUNCES THE

# First Annual Kuchipudi Dance Competition

## October 28, 1995.

**Telugu Fine Arts Society invites applications for entry into the First Annual Kuchipudi Dance Competitions from eligible candidates.**

- The candidates should not have given rangapravesam in Kuchipudi.
- The candidate may use any dance item in the Kuchipudi repertoire, but must limit the item to no longer than **8 (eight) minutes.**
- The composition of each candidate's piece must contain both **Abhinaya** and **Jathi.**
- The competition shall be open **to all youngsters**
- All items shall be sung in Telugu.

**The following are the general rules and regulations:**

- The applicant's entry form must be completed honestly in its entirety.
- By signing the form, the applicant agress that judges' decisions are final.
- During the competition, only the participant's name shall be announced. The recognitions, however, will include the Guru's name as well.
- Students and family members of judges may not participate.

**Awards:**

- First Prize: Gold Medal from Vemuri Chandravati Ramanadham Trust.
- Second Prize: Silver Medal from Sri Satyam Srikonda.
- Third Prize: Silver Medal from Sri Jonnada Ramakrishna.

**Entrance Fee:** $ 25 per entrant, payable by check to TFAS.

**Entrance Deadline: Sepetember 30, 1995.**

**Information:** Satyam Srikonda (201-427-4047), Nirmala Kocherlakota (908-302-1063), K. Sreenivasa Rao (718-347-9070).

---

## Entry Form

Mail to: Nirmala Kocherlakota, 5 Jasmine Dr., Piscataway, NJ, 08854.

Participant: ______________________________ Age: __________

Address: ______________________________________________

Telephone/Fax: ______________________ Guru's Tel: __________

Guru's Name/Dance School: ______________________________

Item to be performed: __________________________________

Signature of applicant (date): ___________________________


When you journey home, discover the India you've never seen.
India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.
India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.
Srinagar
Delhi
Agra
Jaipur
Khajuraho
Varanasi
Ahmedabad
Kanha National Park
Nagpur
Orissa
Calcutta
Bombay
Bhubaneswar
Puri
Panaji
Goa
Bangalore
Madras
Mysore
Cochin
Trivandrum
india
Experience the adventure
☐ Yes! Please send me information on the India I've never seen before.
Name
Address
City
State
Zip
Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112
Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

# SRI RAJA LAKSHMI FOUNDATION

5, SECOND CROSS STREET, T.T.K. ROAD, MADRAS – 600 018. INDIA
PHONE: 453138/451565 CABLE: KRUPA FAX: 91-44-458354

## 1995 రాజాలక్ష్మి ఫౌండేషన్ వారి పురస్కారములు

### 1995 రాజాలక్ష్మి పురస్కార గ్రహీత డా. అంబటి బాలమురళీకృష్ణ

ఈ సంవత్సరపు రాజాలక్ష్మి ఫౌండేషన్ అవార్డు ప్రపంచంలోనే అతిచిన్నవయస్సులో డాక్టరైన న్యూయార్క్ వాస్తవ్యులు అంబటి బాలమురళీకృష్ణకు లభించింది. అమెరికా అధ్యక్షులు బిల్ క్లింటన్ చేత, భారతప్రధాని శ్రీ పి.వి. నరసింహారావుగారిచేత మన్ననలనందుకొన్న చి. బాలమురళీకృష్ణ న్యూయార్క్‌లోని Mount Sinai School of Medicine లో 17 సంవత్సరాల వయస్సులోనే వైద్యులవడమేగాక, పదమూడు సంవత్సరాల వయస్సులోనే New York University లో బయాలజీలో బి.ఏ. డిగ్రీ స్వీకరించారు. ఆ తరువాత పెక్కు ప్రతిష్ఠాకరమైన బహుమానాలను, పురస్కారములను పుచ్చుకొన్నారు.

రాజాలక్ష్మి అవార్డును గత 16సంవత్సరాలుగా పలుశాఖలలో ఉత్కృష్టులైనవారికి అందజేస్తూండడము, తెలుగు కళాసమితి ఈ పురస్కారప్రదానములో పాల్గొనడం మీకు విదితమే. ఈ అవార్డు మొత్తం 50,000 రూపాయలేగాక, అమెరికాలో "డాక్టర్ కేవి రావు – డా. జ్యోతి రావు అవార్డు" 2,000 డాలర్లు, డాక్టర్ సోమయాజుల చలపతిరావు దంపతుల తరఫున 500 డాలర్లు, తెలుగు కళాసమితి సహకారంతోనూ, మరో 500 డాలర్లు డాక్టర్ మొదలి శర్మ దంపతులు, గ్రేటర్ వాషింగ్టన్ తెలుగు సొసైటీ సహకారంతోనూ అందుకొంటారు. రాజాలక్ష్మి అవార్డును ప్రతి సంవత్సరం ఆగష్టు 15న ప్రకటించి, నవంబరు 19, 1995 న ఆంధ్రదేశంలో జరిగే కార్యక్రమములో బహూకరించబడుతుంది. ఆ కార్యక్రమానికి తె.క.స. సభ్యులు ఎవరైనా వెళ్లవచ్చును.

### 1995 రాజాలక్ష్మి సాహిత్య పురస్కార గ్రహీత డా. ముళ్ళపూడి వెంకటరమణ

1995 రాజాలక్ష్మి సాహిత్యపురస్కారం ప్రముఖ హాస్యరచయిత, పత్రికా విలేఖరి, చలనచిత్ర నిర్మాత, శ్రీ ముళ్ళపూడి వెంకటరమణగారికి లభించింది. ఆయన – బాపులు కలిసి సృష్టిచేసిన కళాఖండాలు జగద్విఖ్యాతి పొందినవి. ఆయను పెక్కు పురస్కారాలను, సన్మానాలను అందుకొన్నారు.

ఈ సాహిత్య బహుమానం 10,000 రూపాయలేగాక, మన సభ్యులు డా. యమ్.డి.ఎన్. రావు, వారి తల్లితండ్రులు, శ్రీ మితత్తింటి ఆదినారాయణ, శ్రీమతి మిత్తింటి అన్నపూర్ణమ్మల పేరుమీదుగా స్థాపించిన "MAN - MAP Award", మరో 10,000 రూపాయలు, మన ఇంకో సభ్యులు డా. కలశపూడి శ్రీనివాసరావుగారు సమర్పిస్తున్న మరో 5,000 రూపాయలు ఆయన స్వీకరిస్తారు.
ఈ పురస్కారాన్నికూడా నవంబరు 19వ తేదీన అందజేయబడుతుంది.

### 1995 లక్ష్మీరాజా వైదిక పురస్కార గ్రహీత శ్రీ సన్నిధానం లక్ష్మీనారాయణ మూర్తి

1995లో ఈ పురస్కారం శ్రీ సన్నిధానం లక్ష్మీనారాయణమూర్తి గారికి లభిస్తున్నది. ఆయన కృష్ణ యజుర్వేదము, వేదభాష్యం, పూపూర్వ, ఉత్తర మీమాంసలలోనూ పండితులు. వేదపుస్తకాలనెన్నో రచించారు. ఎంతో మంది వైదిక విద్యార్థులను ఆయన రూపొందించారు.

ఈ పురస్కారం, 10,000 రూపాయలు – శ్రీమతి మహలక్ష్మి రాజాగారి అరవైయ్యవ పుట్టినదినమునాడు ప్రకటించబడింది.ఈ బహుమానం కూడా నవంబరు 19వతేదీన ప్రదానం చేస్తారు.

# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES (T.I.P.S)

## EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| 1942 | Northwestern Mutual | 1 |
| 1943 | Northwestern Mutual | 1 |
| 1944 | Northwestern Mutual | 1 |
| 1945 | Northwestern Mutual | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| 1947 | Northwestern Mutual | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| 1958 | Northwestern Mutual | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| 1962 | Northwestern Mutual | 1 |
| 1963 | Northwestern Mutual | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| 1970 | Northwestern Mutual | 1 |
| 1971 | Northwestern Mutual | 1 |
| 1972 | Northwestern Mutual | 1 |
| 1973 | Northwestern Mutual | 1 |
| 1974 | Northwestern Mutual | 1 |
| 1975 | Northwestern Mutual | 1 |
| 1976 | Northwestern Mutual | 1 |
| 1977 | Northwestern Mutual | 1 |
| 1978 | Northwestern Mutual | 1 |
| 1979 | Northwestern Mutual | 1 |
| 1980 | Northwestern Mutual | 1 |
| 1981 | Northwestern Mutual | 1 |
| 1982 | Northwestern Mutual | 1 |
| 1983 | Northwestern Mutual | 1 |
| 1984 | Northwestern Mutual | 1 |
| 1985 | Northwestern Mutual | 1 |
| 1986 | Northwestern Mutual | 1 |
| 1987 | Northwestern Mutual | 1 |
| 1988 | Northwestern Mutual | 1 |
| 1989 | State Farm | 2 |
| 1990 | Northwestern Mutual | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# HINDU AMERICAN TEMPLE AND CULTURAL CENTER

(A non-profit, tax-exempt organization, ID# 22-2897340)
Sri Guruvaayoorappan Sannidhi(Sri Krishnaji Mandir)

proudly presents

## A GRAND CARNATIC MUSIC CONCERT

by

**Sangeetha Kalanidhi Dr. NEDUNURI KRISHNAMURTHY - VOCAL**
**Sri. M.S.N MURTHY - VIOLIN**
**Sri. V. RAJAMANI IYER - MRIDANGAM**

Artists Profile - on the reverse side

## on SUNDAY, OCTOBER 1, 1995 at 4 pm

at

## HICKMAN HALL, RUTGERS UNIVERSITY

**DONATION: $15 PER PERSON**
**$40 PER FAMILY**

FOR INFORMATION, PLEASE CALL:

| | | | |
|---|---|---|---|
| SASHI BALIJA | 908-248-5356 | Dr. KRISHNAN | 908-493-4548 |
| RANJANI SWAMY | 609-588-4746 | SIMANTHINI KAUTHA | 201-445-8254 |
| A. NATARAJAN | 908-493-4548 | PRABHA RAGUNATH | 908-463-0876 |
| S. SRIDHAR | 908-603-8674 | K.VENKATARAMAN | 908-905-1090 |
| T.K. SRINIVASAN | 908-370-5873 | PREMA RAMANATHAN | 718-356-2961 |

**DIRECTIONS:**

1. FROM NJ TURNPIKE : AT EXIT 9, TAKE ROUTE 18 NORTH & FOLLOW 5
2. FROM GS PARKWAY NORTH : TAKE ROUTE 287 NORTH & FOLLOW 4
3. FROM GS PARKWAY SOUTH : TAKE ROUTE 1 SOUTH & TAKE ROUTE 18 NORTH & FOLLOW 5
4. FROM 287 NORTH OR SOUTH: TAKE ROUTE 1 SOUTH & ROUTE 18 NORTH & FOLLOW 5
5. FROM ROUTE 18 NORTH : AFTER PASSING PAULUS BLVD, TAKE GEORGE STREET EXIT. AT LIGHT, MAKE RIGHT TURN INTO PARKING LOT OF HICKMAN AUDITORIUM.

# నమశ్శివాభ్యామ్

సత్యవాడ (ఓగేటి) ఇందిరాదేవి, Hyderabad, AP

'సంసారసర్ప దష్టానామ్ జంతూనా మవివేకినామ్
చంద్రశేఖర పాదాబ్జ స్మరణమ్ పరమౌషధమ్'
పూజ చేసుకుంటున్నాడు సాంబమూర్తి

'ఏమండీ – పూజ అయిందా? రాఘవరావుగారొచ్చారు' అన్నది అలివేణి.

'ఆ అయింది' అంటూ ముందుగదిలోకి వచ్చాడుమూర్తి.

'బావున్నారా మూర్తిగారూ!' పలకరించాడు రావు.

'ఆ! మీరెలా వున్నారు? ఏమిటివిషేషాలు?' అని అడిగాడుమూర్తి.

'ఈ మధ్య ఒక పుణ్యక్షేత్రం చూసొచ్చానండీ' అన్నాడు రావు.

'పుణ్యక్షేత్రమా? ఏమిటది?' కుతూహలంగా అడిగాడు మూర్తి.

'దాని పేరు సర్వేశ్వర క్షేత్రం – దాదాపు అడవిలో వుంటుంది అద్భుతమైన శిల్ప కళతో విలసిల్లుతుంటుంది – సర్వేశ్వరస్వామి పిలిస్తే పలికే దైవంట. తనని దర్శించినభక్తుల కోరికల్ని తీర్చకుండా పంపడుట. అమ్మవారు జగదాంబ చల్లనితల్లి. ఆపక్కన కోనేటిలో నీళ్ళు అమృత సమానాలు. చుట్టూ వున్న ప్రకృతి పరమ రమణీయంగా వుంటుంది. తప్పకుండా చూసి రావాల్సిన క్షేత్రం సుమండీ. మీకు భక్తి ఎక్కువ అని చెప్పటానికొచ్చాను. మరి నే వస్తా, ఆఫీసుకి టైమైంది' అని చెప్పి వెళ్ళిపోయాడు రావు.

భర్తకి అన్నం వడ్డిస్తూ 'రాఘవరావు గారి చెప్పిన గుడికి ఎప్పుడు వెళ్దామండీ' అని అడిగింది అలివేణి.

'లేడికి లేచిందే పరుగని – బావుంది నీ వరస. వెళ్దాంలే వీలుచూసుకుని. దేనికైనా కాలం కలిసి రావాలి, డబ్బు సర్దుబాటు కావాలి' అన్నాడు సాంబమూర్తి ఉసిరికాయ పచ్చడి పూర్తి చేసి తోటకూర పులుసు కూర కలుపుకుంటూ.

'ఉండండి! ఇందులోనూ ఒక్క బొట్టు నెయ్యి వేస్తా' నన్నది అలివేణి.

'నెలాఖరున నెయ్యి ఇంకా మిగిలిందా? ఔనుగాని నువ్వు నెయ్యి గిన్నెత్తుతుంటే అమృత భాండం తెస్తున్న మోహినీ దేవతలా వున్నావోయ్' అంటూ నవ్వాడు సాంబమూర్తి.

'మీకు నెయ్యి అమృతమంత ఇష్టమైతే కావచ్చు గానీ నేను మోహిని నేమిటి నా మొహం' అంటూచిరు సిగ్గుగా నవ్వింది ఆమె

'ఔను గాని మనం పంపిన డ్రాఫ్టు అందినట్లు ఉత్తరం రాయలేదేమిటి మా వాళ్ళు?' అన్నాడు మూర్తి.

'మామగారు ఎన్ని పనుల్లో వున్నారో, మరదులకి పరీక్షలాయె. ఇవాళో రేపో రాస్తార్లెండి' అంది అలివేణి అతని కంచంలో మజ్జిగ పోస్తూ.

'పేరుకి ఉద్యోగస్తుణ్ణన్నమాటే గాని నిన్నేం సుఖపెట్టలేకపోతున్నాగదూ! మా వాళ్ళకి సాయంచెయ్యడంతో మనకి అవసరాలకక్కాడా డబ్బు చాల ట్లేదు' బాధ పడ్డాడు మూర్తి. అలివేణి మెళ్ళో సన్నటి మంగళసూత్రాల గొలుసూ ముక్కుకి చిన్న ముక్కు పుడక తప్ప వేరే బంగారు నగలే లేవు. చెవులకి రోల్డుగోల్డు దుద్దులు, చేతులకి మట్టి గాజులు, వాయిలుచీర.

తనని చూసిభర్త నిట్టూరుస్తుంటే కిలకిల నవ్విందామె. 'చాల్లెండి, కన్నవాళ్ళకి డబ్బియ్యక పోతే అన్యాయం కదూ. నేనంటే మీకిష్టం అన్నారు అది చాలు. సారె చీరలు భారీనగలు సతికి కావిలి భూషణములు అన్న మాటవిన లేదూ? కానీ'

'ఏమిటి మరి?'

'మనకి పెళ్ళై అయిదారేళ్ళైనా పిల్లలు పుట్టలేదనే నా దిగులు'

'నిజమే గానీ మా వాళ్ళకి పంపగా మిగిలిన డబ్బుతో మనిద్దరం కటాకటీగా బతుకుతున్నామాయె. పిల్లలు పుడితే వాళ్ళని పెంచడం చదివించడం అదీ ఒక సమస్యే' నిట్టూర్చాడు మూర్తి.

'కాంతమ్మ పిన్నిగారు గుడ్‌హోప్ కాన్వెంటులో నాకు ఉద్యోగం ఇప్పిస్తానన్నారు. మీకేదో జీతం పెంచుతా నంటున్నా రన్నారుగా, పైగా ఇంకో ఏడాదిలో మీ చెల్లెలి పెళ్ళి, తమ్ముడి చదువూ అయిపోతాయి అప్పుడింక ఫరవాలేదు.'

'కార్యేషు దాసీ కరణేషు మంత్రీ అలివేణీ! పోనీ నేనివ్వాళ సెలవు పెట్టనా? పిల్లలు పుట్టటానికి కాస్త ప్రయత్నం.....'

'ఛీ పోండి ఏం మాటలవి జీతం వచ్చిన మర్నాడు సెలవు పెట్టండి, సర్వేశ్వరస్వామిని దర్శించుకు వద్దాం ముసి ముసిగా నవ్వుతూ అందామె.'

'సరేనోయ్ నీమాటంటే శివుడాజ్ఞ అయినట్లే' అంటూ ఆఫీసుకి బయలుదేరాడతను.

* * * * * * * * * * *

అలివేణి, సాంబమూర్తి చెట్టు కింద కూర్చున్నారు. సర్వేశ్వరక్షేత్రానికి బయలుదేరే ఒకే ఒక్క పాసింజరు బస్సు. అది ఎక్కారు వాళ్ళు. అడవి ప్రారంభం కాంగానే ఆ బస్సు కాస్తా చెడిపోయింది. అప్పటికి మూడుగంటలయింది. చీకటి పడేలోపలే స్వామివారిదర్శనం చేసుకుని అరణ్యంలో నించీ జనారణ్యంలో పడాలి. లేకపోతే క్రూర మృగాలు కూడా వుంటాయక్కడ. ఇంక వాహనమూ రావట్లేదు. కొంతమంది నడిచి వెళ్ళారు. గుడికి సైకిలు మీద వెళ్తున్న వాళ్ళ సాయంతో చుట్టుపక్కల పల్లెలకి వెళ్ళిపోయారుకొందరు. మిగిలింది వీళ్ళిద్దరే.

అంతలో ఆశాదీపంలా ఒక కారు వస్తూ కనపడింది. సంశయిస్తూనే కారాపి లిఫ్టు అడిగాడు మూర్తి. ఆ కార్లో వయసు మళ్ళిన భార్యా భర్తలున్నారు. వీళ్ళని ఎక్కించుకున్నారు.

'మేము సర్వేశ్వర క్షేత్రం వెళ్ళాలి, బస్సు చెడిపోయింది. మీరు.....' అర్థోక్తిలో ఆగాడు మూర్తి.

'మేమూ అక్కడికే వెళ్తున్నాం' అన్నాడు పెద్దాయన. 'మేము సర్వేశ్వర క్షేత్రంలోనూ నగరంలోనూ కూడా వుంటుంటాము. మా వారు డాక్టర్ శివరావుగారు పేరు వినే వుంటారు. నా పేరు కామేశ్వరి.' చిరు నవ్వుతో చెప్పింది ఆ పెద్ద ముత్తైదువ.

అలివేణి, మూర్తి అలాంటికారు ఎప్పుడూ ఎక్క లేదు. అది విమానమా కారా అనిపించింది. తొందరగా క్షేత్రం చేరారు. చక్కగా సర్వేశ్వరస్వామిని, జగదాంబనీ దర్శించు కున్నారు. అర్చన చేయించారు. మొక్కుకున్నారు.

నమశ్శివాభ్యామ్ నవయౌవనాభ్యామ్
పరస్పరాశ్లిష్ట వపుర్ధరాభ్యామ్
నగేంద్ర కన్యాం వృష కేతనాభ్యామ్
నమోన మశ్శంకరపార్వతీభ్యామ్

అని భార్యాభర్తలిద్దరూ అర్ధనారీశ్వర స్తోత్రం చేశారు. ఆలయంలోని శిల్ప సౌందర్యాన్ని పదే పదే చూశారు. ఆ యువదంపతుల భక్తి పారవశ్యాన్నీ, అనుకూల దాంపత్యాన్నీ, ఉత్సాహాన్నీ చూస్తూ మండపంలో కూచున్నారు శివరావు గారు, కామేశ్వరిగారూ నవ్వుతూ.

వాళ్ళుకూడా వచ్చి తమ దగ్గిర కూచున్నాక ఇప్పుడు నేనొక పాట పాడతానన్నారు శివరావుగారు.

'ముందు నేను తీసుకొచ్చిన పులిహోర, రవ్వలడ్లు తిని ఆ తర్వాత పాడండి బాబూగారూ!' అని అక్కడి చెట్టు ఆకులు కోసుకొచ్చి శుభ్రం చేసి ముందు పెద్ద వాళ్ళకి పెట్టి తర్వాత తనకీ భర్తకీ టిఫిను పెట్టింది. అంతా తిని మంచినీళ్ళు తాగారు.

'చాలా బాగా చేశావమ్మా. మీ ఆంటీ ఎప్పుడన్నా ఇట్లా వంట చేసి పెట్టిందా అడుగమ్మా...ఎప్పుడూ తన మిత్ర బృందాలూ

భజన సంఘాలూ...బిజీ బిజీ ఆవిడగారు.' హాపీగా నవ్వేస్తూ భార్యని ఉడికించాడాయన.

'ఓహో క్లబ్బులవ్వీనాండీ' అలివేణి అడగబోయింది.

'మీకులేరూ భక్త బృందాలూ భజన సంఘాలూ... ఎప్పుడన్నా నాగురించి పట్టించుకున్నారా? మంచి చీరకొనిపెట్టారా? చీర సరే కాసిని మల్లెపూలు కొనుక్కొచ్చారా?' కామేశ్వరిగారు మూతి ముడుచుకుంది.

యువ దంపతులకేం చెయ్యాలో తెలీలేదు.

'డాక్టరుగారు కదండీ పేషెంట్సుతో తీరికుండక, అందునా వారి హస్తవాసి మంచిదంటున్నారు' సర్దిచెప్పారు ఆవిడకి.

'మాదొడ్లో కాసినవండీ. కాంతమ్మ పిన్నిగారిచ్చారు తీసుకెళ్ళమని అంటూ జామకాయలు కూడా ఇచ్చింది అలివేణి. అంతా తిని మంచినీళ్ళు తాగారు. కోనేటిలో నీళ్ళు నెత్తిన చల్లుకున్నారు. కాళ్ళూ చేతులూ కడుక్కున్నారు.'

'ఎట్లా చేశావో చెప్పమ్మా ఆ రెసిపీ, నీ వంటచాలా బావుందంటున్నారు మావారు' అంది కామేశ్వరిగారు.

'అబ్బే చాలా సింపులండీ' అంటూ వివరాలు చెప్పింది అలివేణి. కడుపు నిండిన ఉల్లాసంలో శ్రీరాముడి మీద పాట పాడాడు శివరావుగారు.

'ఎంత బాగా పాడారో డాక్టరుగారు. సర్వేశ్వరక్షేత్రంలో శ్రీరాముడి మీద పాట...' ఆగాడు ఏమనాలో తలీక మూర్తి.

'ఆ! ఇద్దరూ ఒకటే లేవయ్యా! మతం మతం అని మనుషులు కొట్టుకుచావడమే గాని దేవుళ్ళకీ ప్రవక్తలకీ లావాదేవీలు ప్రేమ సూత్రాలూ, న్యాయమార్గాలూ, ధర్మాభిమానాలూ ఎన్నో వుంటై. అది సరేగానీ ఏమయ్యా ముసలాయనగారూ! పిల్లలు ముచ్చట పడుతున్నారు గాని ఇంకో పాట పాడండి.' అంది కామేశ్వరిగారు.

'నీ ఆజ్ఞ దాటగలనా అర్ధాంగీ! తప్పకుండా పాడుతాను' అని నగు మోము గలవాని నా మనోహరునీ...జగమేలు శూరుని జానకీ పతినీ...దేవాది దేవుని దివ్య సుందరునీ... ధర్మాది మోక్షమ్ము దయ జేయు ఘనునీ...అని త్యాగరాజ కీర్తన పాడాడాయన.

తర్వాత నలుగురూ కారెక్కారు. కార్లో మూర్తి, అలివేణుల చేత కొన్ని భక్తిగీతాలు అడిగి పాడించుకుని విన్నారు వాళ్ళు. చీకటి పడేలోపలే అడవి దాటించేశాడాయన. మూర్తీ వాళ్ళింటి వీధి మొదలులో దింపుతూ 'మీ కోరికలు తీరినట్లే అనుకోండి. మూర్తికి ప్రమోషనూ వస్తుంది అమ్మా అలివేణీ! నీకు ఉద్యోగమూ వస్తుంది. సర్వేశ్వరక్షేత్రం దర్శించిన ఏడాదిలోగా సంతాన ప్రాప్తీ కలుగుతుంది. ఆదర్శవంతమైన కుటుంబ జీవితం గడపండి జీవితాంతమూ ఉత్తమ సమాజానికి ఆదర్శ కుటుంబమే పునాది. ఎన్ని ధర్మాలు నశించినా చక్కటి కుటుంబ వ్యవస్థ నశించక పోతే చాలు భూమి క్షేమంగా వర్ధిల్లుతుంది. ఆ! మేము వెళ్ళి రామా మరి?' అని అడిగారు శివరావుగారు.

'మీ అడ్రసు?' అడిగాడుమూర్తి.

ఇంటి గుర్తులు చెప్పి వెళ్ళిపోయారాా వృద్ధ దంపతులు.

తర్వాత నాలుగు నెలలు బిజీ అయిపోయినాడు మూర్తి. తన ప్రమోషన్‌తో చెల్లెలి పెళ్ళితో, అలివేణికి వేవిళ్ళు మొదలైనై. ఇన్ని శుభవార్తలూ ఒకేసారి చెప్పాలని శివరావుగారి ఇల్లు వెతుక్కుంటూ వెళ్తే అక్కడ ఏ ఇల్లూ లేదు. శివాలయం ఉన్నది. అమ్మవారి పేరు కామేశ్వరిట!!!!!!

---

ఏమండీ జమీందారుగారూ బావున్నారా? - అని కుశల ప్రశ్న వేశాడు, జగదీశ్వర్రావు.

'బాగానే వున్నానయ్యా - ఈ జమీందారీ రద్దయినా, జమీందారీ పద్ధతులు మాత్రం పోవడం లేదు నాకు.'

'అట్లా అంటున్నారేమిటి ?'

'పది వేలన్నా దగ్గిర లేకపోతే బావుండదని, సేట్‌దగ్గిర అప్పుచేసి, బాంకులో వేశాను.'

—కె రామకృష్ణ, రేపల్లె


తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

Full Color • High Quality • Budget Based

**Arangetram**

Invitations & Programs

*Each Uniquely Designed in consultations with the Guru, Parents and Disciple.*



**ACCU-PRINTS, Inc.**

(609) 627-2228

# CALL INDIA 0.59¢/MINUTE

# ANY TIME, ANY DAY !

IT'S NOW POSSIBLE WITH OUR ~~PCI's EVERSAVER~~™ *PREPAID CALLING CARD. A $100.00 VALUE CARD CAN BE OBTAINED BY SENDING A CHECK IN THE NAME OF PACIFIC CONTRACTS FOR $101.00 TO THE ABOVE ADDRESS. USE AND THROW TYPE CARD. SERVING THE COMMUNITY WITH LOW LONG DISTANCE RATES FOR MORE THAN A YEAR AND WE ARE THE FIRST COMPANY INTRODUCED NTC'S* **SURESAVER™** *THE BEST INTERNATIONAL CALLING CARD.*

**YOU ALWAYS GET RELIABLE PRODUCT FROM *" PACIFIC CONTRACTS, INC"* THE RELIABLE COMPANY**

## WANTED! COMPUTER PROGRAMMERS

PACIFIC CONTRACTS, INC has been providing Data Processing Consulting services to a diverse client base. Our target is to a diversified group of American Companies and the U.S. Government. Currently we are offering exiting opportunities to developers, System Testers, Project Leaders, System Administrators, Technical Supports and DBA's.

Please fax us your resume for immediate consideration. Sponsorship for H-1 and permanent residency available for qualified programmers.

## DIAMOND,RUBY,EMARALD & 22 K GOLD INDIAN JEWELRY

PACIFIC CONTRACTS, INC has been pioneering in Importing the highest quality Indian diamond jewelry from India since 1988 and serving the Indian community through out the United States. The next time you plan to buy Indian 22K gold jewelry , please check with us for our next Jewelry show dates in your city.

Acting Agents for :

**G.R.THANGA MALIGAI JEWELERS - MADRAS - INDIA**

**VUMMIDI BANGARU CHETTY TRUST - JEWELERS-MADRAS - INDIA**

## BUSINESS OPPORTUNITIES AT & WITH PACIFIC CONTRACTS

If you have an interest in doing business with in United States / with India & United States or with in India, please check with us regularly to participate in available Business Opportunities(No Network Marketings). PACIFIC CONTRACTS was established in 1988 and has several markets on hand and is always expanding in to different markets in the United States and India.

For additional information on our company or any of our products, please feel free to call me from 10.00 a.m to 9.00 p.m any day. I thank you for your time and looking forward to discuss more in detail in the near future.

With Regards,
Srinivas Polavarapu

**PACIFIC CONTRACTS, INC.**™

INTERNATIONAL TRADE • COMMUNICATIONS • COMPUTER CONSULTANTS

434 RIDGEDALE AVE. #11-108 • EAST HANOVER, NJ 07936, U.S.A.

TEL (201) 882-9083 FAX (201) 882-4286

**Indo-American Cultural & Religious Foundation (IACRF), Inc.**
15 Lenox St., Edison NJ 08817
Tel: (908) 819-0773 Fax: (908) 985-4799
(A non-profit organization registered in New Jersey) ***proudly presents***



# Three Grand Music Concerts

*in **New York** by the famous*
**SANJAY SUBRAMANYAM - Vocal**
*with **Vittal Ramamurthy** on the violin*
*and **K. Arun Prakash** on the mridangam*

on **Sunday, Oct. 8, '95, 3 P.M.**
at **South Orangetown Middle School ***
Van Vyck Road, Blauvelt, New York

**** Directions to Blauvelt, New York :***
***1. From South Jersey, NY City and Long Island :*** Palisades Parkway North to Exit 6E (Orangeburg Road, Orangeburg) -- Left at 2nd light (Western Highway). Left at 2nd light -- Erie St.. Go 0.6 miles to school parking lot on left. ***2. From West Jersey*** Follow direction # 1, or take ***GSP North*** to end. Bear right to Thruway (87,287) East. Exit 13S to Pallisades Pkwy South. Take Exit 6E (Orangeburg Rd. , Orangeburg). Then follow later part of direction #1. ***3. From Northern Westchester:*** Cross Tappan Zee Bridge. Take Exit 12 (Route 303). Bear right and go south. At 3rd light (approx. 3 miles) right onto Erie St.. Go one mile to school parking lot on left.

SANJAY - is "the most talked about and widely acclaimed young Carnatic vocalist ." - ***Times of India***. Well known for his deep classicism and boundless imagination. The late M.M. Narayan of "*The Hindu*" referred to him as "the aesthete's delight." "I am convinced that Carnatic music is in safe hands." - ***Subbudu***. ".. held his audience spell bound..." - ***Indian Express***. ".his method of building up alapanas lent distinction to his vidwat. .. in Anandabhairavi there was deep delicacy of feeling, while Sankarabharanam exuded the sanctified aroma of Carnatic purity." - ***The Hindu*** Jan. 6,'95.



by the melodious
**Smt. S. Sowmya - Vocal**
***Smt. M. Narmada - Violin***
(daughter of Padma Shri M.S. Gopalakrishnan)
***Sri. M.K. Balaji - Mridangam***

***Sowmya*** "has music in her large eyes. A major music company sees her as the successor to the legendary M.S. Subbalakshmi." -- ***India Today***.

"I heard Sowmya sing a Papanasam Sivan song. I was captivated by her sweeter than Nightingale's voice, the clarity of the lyrics, and the devotion. I saw her face light up at the word Ramanujar. I have not seen this specialty in any other artistie." -- ***Subbudu***. "The Madras rasikas are declaring loud and clear that their votes for the 1994 season is for Sowmya only. She is more than a "Star of the future", she is a "Sure Bet". -- ***Anantha Vikatan***, Dec. '94.

***in New Jersey***
on **Sunday, November 5, '95, 3 P.M.**
at **Sri Venkateswara Temple**
780 Old Farm Rd, Bridgewater, NJ **Tel : (908) 725-4477**

***in New York***
on **Saturday, November. 11, '95, 5 P.M.**
at **South Orangetown Middle School ***
Van Vyck Road, Blauvelt, New York



***Tickets Each Concert :*** ***Benefactors : $30 (Front Rows)***
(Call for special rates for attending multiple concerts) ***Patrons : $12 in advance (4 for $40) ; $15 at door***

| | | | |
|---|---|---|---|
| Bargavi Sundararajan | (908) 819-0773 | Rajam Ramanathan | (201) 666-6811 |
| Viji Raghu | (914) 738-5166 | Rajiv Ramaswamy | (914) 762-7078 |
| Savitri Ramanand | (718) 479-3192 | Lakshmi Visveswaran | (914) 359-8302 |

# మెఱపులు - ఒకశతజయంతి

-వేమూరి వేంకట రామనాధం, Piscataway, NJ

ఇటీవల (1995 జూలై 6 నుండి) ఒక విశిష్ట మైన శతసంవత్సర జయంతి లండన్‌లో జరిగింది, ఒకవారంరోజులపాటు. అది ఏవ్యక్తిదీ కాదు, ఒక సంస్థది- నేను చదివిన లండన్‌స్కూల్ ఆఫ్ ఎకనామిక్సుది. (ఇది ఎలెసీ- ఘశతి-అనివ్రాస్తాను. అక్షరక్లుప్తత కోసం, సౌలభ్యంకోసం, క్షమించండి. ) ఈ ఉత్సవాలకు వివిధ దేశాలనుండి ఆసంస్థకు చెందిన ఔత్సాహికులు ఎందరో వచ్చారు. నేను కూడ వెళ్ళాను.

స్కూలువారు మాకు అందచేసిన పేర్లపుస్తకం జాగ్రత్తగా పరిశీలించగా, కొన్ని గమనార్హములైన అంశాలు నాకుతట్టినాయి. ఒకటి మొత్తము వచ్చినవారి సంఖ్య 2,060 కి మించి ఉన్నది. ఇందఱు ఏ ఒక్క హాలులోనైనా పట్టగలరా అని సందేహించకండి. అందఱు ఒక్క సభాశాలలో కలిసికొన వలసిన అవసరం లేనేలేదు. ఎందుకంటే, స్కూలు అభ్యసనం చేసే వివిధశాఖలకు చెందినవారు వారివారి ప్రత్యేక సభలలో పాల్గొనేట్లు కార్యక్రమం ఏర్పఱచబడ్డది. అంతేకాక కొన్నికొన్ని సంవత్సరాల మేరలో స్కూలులో చదివిన వారికి వివిధమైన పునస్సమ్మేళనాలు ఉన్నాయి- ఉదాహరణకు 1957-61, 1979-82.....సమూహాలు.

రెండు : వీరు 55 దేశాలనుండి వచ్చారు. ఎలెసీకి విదేశాల నుండి చాలమంది విద్యార్థులు వస్తూ ఉండటం మొదటినుండి పరిపాటి అయింది. ఇండియాలోని ప్రఖ్యాత ఆర్థికశాస్త్రవేత్తలెందరో ఇక్కడ చదివినవారే. ఆఫ్రికా దేశాలలో స్వాతంత్ర్యం వచ్చిన పిదప ప్రధానమంత్రులుగాను, మిగత ప్రముఖ పరిపాలకులుగాను ఎందఱో ఎలెసీ ప్రాత విద్యార్థులు పనిచేశారు. ఈ 55 దేశాల విభజన యిలా ఉంది 'యూరప్ 21', 'ఆసియా 13', 'దక్షిణమెరికా 9', 'ఆఫ్రికా 8', 'అమెరికా', 'కెనడా 2 ', 'ఆస్ట్రేలియా, న్యూజిలాండు 2.' అత్యధిక సంఖ్య ఇంగ్లండు నుండే వచ్చారు అనుకోండి. అమెరికానుండి సుమారు 130 మంది వచ్చారు. ఇండియానుండి-ఇటీవల ఎలెసీ డైరెక్టరుగా పనిచేసిన మేధావి శ్రీ ఐ.జి. పటేలును తప్పించి - ఒక్కరు వచ్చారు, ఒక్కరు. చాలమంది ఇండియన్లు-నాబోటివారు-అమెరికా, యూ.కే, కెనడా మొదలగు దేశాలక్రింద ఉదహరించబడ్డారు. ఎందుకంటే వారు ఉంటున్నది భారతేతరదేశాలలో. ఇండియా, ఆఫ్రికావంటి ప్రదేశాలనుండి తక్కువమంది రావటానికి ముఖ్యకారణం నేను వేఱే చెప్పనక్కరలేదు-విదేశద్రవ్య-అభావం, నిజానికి ద్రవ్య-అభావం. ఆ ఉత్సవాలలో కనపడ్డ కొలదిమంది భారతీయులనుబట్టి, ఎలెసీకి మనదేశంపైగల ప్రభావం స్వల్పమనికాని, ఆ స్కూల్‌యొక్క విశిష్టతకు మన దోహదం అల్పమనికాని మనం తీర్మానించరాదు. నిజానికి ధనసమస్యల భాధకు తట్టుకొని అక్కడకు వెళ్ళి చదువుకు వచ్చిన చిన్న సంఖ్యయొక్క సగటు విజ్ఞాన పరిమాణం మిగత ఎన్నో దేశాలతో పోల్చితే ఫలితం మనకు గర్వం కలిగిస్తుందికానీ, మనలను కించపఱచదు.

మూడు: గుమిగూడిన పూర్వ విద్యార్థులసమూహం వివిధ సాంఘిక శాస్త్రాలలో అత్యుత్తమమయిన స్థాయికి చెందినది. ఎందఱో ప్రొఫెసర్లు, చాలమంది డాక్టరేట్లు, వ్యాపార, పరిపాలన రంగాలలో ఆరితేరినవారు. ఒకరితో ఒకరు ముచ్చటించుకొనటం ఎంతో సహజ- ఆహ్లాదం కూర్చింది. అందఱి పుట్టిల్లు-విద్యావిషయకంగా-ఒకటేగదా. అసమాన ఖ్యాతిగల ఎలెసీ పాత విషయాలను పునస్స్మరణం చేసికొనటంలోనే కాక, ఏదైన విషయం చర్చించటంలో కూడ ఒక విధమైన అవ్యక్త-ఆనందం ఉవ్విళ్ళూరుతుండేది. అందఱిలోను అగోచరమైన బాంధవ్యం, సన్నిహితత్వం ఉత్పన్నమయింది.

ఇక కార్యక్రమం గుఱించి కొంత విశదీకరిస్తాను. ఒక్క ఆదివారం (9 జూలై ). నాటి వ్యాయామరంగం విశాషాలను తప్పించి, మిగత ఆరు రోజులు ఉదయం 9.30 - 10.00 నుండి సాయంత్రం 6వఱకు వివిధశాఖలకు చెందిన బరువైన ఉపన్యాసాలు, చర్చలు ఏర్పఱచబడినాయి. ఉపన్యసాలు ఎందుకు బరువంటే, అవి యిచ్చినవారు తమతమ శాఖలలో నేటివఱకు జరుగుతూ వచ్చిన పరిశోధనలతీరును, ఫలితాలను, ఇంకా అగమ్య గోచరంగా ఉన్న అంశాలను, క్లుప్తశైలిలో తెలియపఱచేవారు. అవివిన్నవారు దాదాపు పిహెచ్.డీ.లు ప్రొఫెసర్లు, వయసుతోపాటు మనస్సు పెరిగినవారు కనుక, ఆ ఉపన్యాసాలు బరువుగాకాక ఉలిపిరిగా ఉంటే, కార్యక్రమం నవ్వులపాలవుతుంది. పైగా ఎలెసీ క్లుప్తతకు పేరు పొందినది. అయితే ఇంగ్లీషువారికి భగవంతుడు ఇచ్చిన అనుపమానమైన హాస్యోక్తి ఆక్లుప్తతయొక్క పంచప్రాణాలలో ఒకటిగా ఉండటంబట్టి, ఉపన్యాసం అర్థవంతంగానే కాక, వినసొంపుగా ఉండేది. అతిసార్థకమైన ఇంగ్లీషు సామెతలలో ఒకటి Brevity is the soul of wit" తరువాతి చర్చలలో సభనుండి వచ్చిన విమర్శన వాక్యాలు కూడ దానికి తగినట్లే ఉండేవి. తిరిగి ఎలెసీ లోని వెనుకటి రోజులు మెఱసేవి ప్రతి ఒక్కరి మనోఫలకంలో.

ఈ పాఠశాలకు ఎలెసీ అన్నది ప్రఖ్యాత పదంగా నలుదిక్కులా వ్యాపించినా, దీని పూర్తిపేరు లండన్ స్కూల్ ఆఫ్ ఇకనామిక్సు అండ్ పొలిటికల్‌సైన్సు. అందులో క్రమంగా వృద్ధిచెందిన విజ్ఞాన శాఖలు ఎన్నో ఉన్నాయి, అర్థశాస్త్రం రాజకీయ శాస్త్రమేకాక. ఉదాహరణకు - సాంఘికశాస్త్రం (ఎన్నో చిలవలు పలవలతో) , చరిత్ర (బహుముఖమైన శాస్త్ర-అంతస్సంబంధాలతో),న్యాయశాస్త్రం, తత్వశాస్త్రం, భూగోళశాస్త్రం ఎన్నో ఆర్థిక, రాజకీయ-ఉపశాఖలతో ). ఆర్థిక శాస్త్రానికి అత్యవసరమైన అవయవాలెన్నో తమ ప్రత్యేకతలకు తగిన పరిమాణంలో క్రమంగా వృద్ధి చెందినాయి - అక్కౌంటింగు, సంఖ్యాశాస్త్రం, వ్యాపారనిర్వహణ,టింగ్ మొదలయినవి. పైగా కార్మిక విషయాలు, అంతర్జాతీయ సంబంధాలు వంటి ప్రధాన-ఉపవ్యాసంగాలు కూడ లోతుగా, పరిశోధనస్థాయిలో కొనసాగుతున్నాయి. వీటి అన్నిటికి సంబంధించిన ప్రత్యేక సమ్మేళనలు ఏర్పరచబడినాయి ఈవారంలో. ఇలాంటి విజ్ఞాన విభాగలెన్నో కలిస్తేకాని ఆర్థిక, రాజకీయ ఫణతులలో మానవుని ప్రవర్తనను మనం అర్థం చేసికోలేము అని, అసలు అంతరార్థం. అంతస్సంబంధాలు గల విభాగాలెన్నో పరిశోధన నైశిత్యంతో అభ్యసించబడి, ఎలెసీకి సమగ్రత, ఖ్యాతి చేకూర్చుతున్నాయి. ఏదో ఒక విభాగంలో చేరి ఏ బి.యస్.సి., యం.యస్.సి., పి.హెచ్.డి., డిగ్రీనో సాధించిన విద్యార్థికి ఆ దశలో ఈ సత్యం స్పష్టంగా మనసుకు అంటినా అంటకపోయినా,ఇలాంటి పునస్సమ్మేళన కార్యక్రమాలలో అది తొలిసంజల వెలుతురులాగా దృష్టికి వైశాల్యం కూర్చుతుంది.

జరిగిన కార్యక్రమాలన్నీ వర్ణించటం నా ఉద్దేశ్యంకాదు. వాటి ఎంపికలో ఉన్న నేర్పు, నిశితదృష్టి, నిరూపించడమే నా కోరిక. ఇది కూడ ఎలెసీకి గల ప్రత్యేకతలలో ఒకటి. చమత్కారాత్మకముగా అన్న శీర్షిక క్రింద ఏర్పఱచిన ఒకసభలో కారల్ మార్క్సును న్యాయస్థానంలో బోనులో ఎక్కించి విచారించారు. న్యాయాధిపతి కారల్ మార్క్సు మానవ **జాతియొక్క** కాలం **వ్యర్థబుచ్చాడు** అన్న ఫిర్యాదుపై విచారించబడుతున్నాడని వక్కాణించాడు. దీని నిజమైన అర్థం, మార్క్సును అనుసరించిన సంస్థలు సంపూర్ణ వలయం తిరిగి తమ వ్యర్థతను గుర్తించాయియని. అతడు నేరస్థుడని ఋజువయితే, శిక్ష - కారల్ మార్క్సు బ్రిటిష్ మ్యూజియం లైబ్రరీలో అడుగు పెట్టకూడదు, బ్రదికినన్నాళ్ళు బి.ఎస్‌సి. మొదటి సంవత్సరం రాజకీయ శాస్త్రమే ఏటేట చదువుతూ ఉండాలి, అని. (మార్క్సు రచనలు బ్రిటిష్ మ్యూజియం లైబ్రరీలో వాని చదువుల ఫలితమే). ఒక ప్రొఫెసర్ మార్క్సు మీద ప్రయోగం సాగించాడు, మార్క్సు రచనలలో ఉన్న లోపాలను నొక్కి చెపతూ. ప్రతివాది, మఱొక ప్రొఫెసర్, మార్క్సు పక్షాన వాదిస్తూ భావాలు, వాటిప్రభావం అన్న విషయాలను కొన్నింటిని సూక్ష్మశైలిలో సూచించాడు. చివరకు మార్క్సు తన వాఙ్మాలంలో తను వ్రాసినదల్లా ప్రజాస్మామ్యం కావాలనీ, కార్మికులకు, వ్యవసాయం కూలీలకు వోటింగు హక్కు నిజమైనది లేనంత కాలం ప్రజాస్వామ్యం ఉండదనీ, అంతే. జూరీ - సభాసదులందఱు - అధిక సంఖ్యలో మార్క్సు నిరపరాధి అని నిర్ణయించారు, చేతులెత్తి.

వాదికి 8 నిముషాలు, ప్రతివాదికి 8, ఎదురు ప్రశ్నలకు ఇరువురికి 10

నిముసాల చొపన ఇరువురి తుది ఉపన్యాసాలకు 8 నిముసాల చొప్పున, మార్క్సు వాఙ్మూలానికి 8 నిముషాలు న్యాయాధిపతి సూచించాడు. సరిగా యాంత్రిక గమనంతో ఒక గంట సేపులో అంతా అయిపోయింది. చమత్కారమైన వాక్యాలు విశేషంగా దొర్లినా, మార్క్సిజంకు సంబంధించిన స్థూలసత్యాలు విస్మరించ బడలేదు. అక్కడే ఉన్నది ఆ విచారణను వ్యవస్థీకరించటంలోని వైశిష్ట్యం. మార్క్సుగా నిలబడ్డ ఆయన లార్డు మేఘనాథ్ దేశాయి.

ఇలాంటి కార్యక్రమం మఱొకటి పేర్కొంటాను. ఎలెసీ చరిత్రను గుఱించి ఒక మాజీ డైరెక్టరు , డాక్టరు డారెన్‌డార్ఫ్, ఉపన్యసించాడు. కొన్ని ముఖ్య సంఘటనలను సేకరించి, మొత్తం చక్కని గొలుసు అల్లాడు. ఎలెసీ ఎన్నో రోజులు సిడ్లీవెబ్, బెర్నార్డుషాల ప్రభావంలో వామ పక్షానికి మొగ్గిందని ప్రతీతి. ఇక్కడ చదివిన చాలమంది తమతమ దేశాలలో సోషలిస్టు ప్రభుత్వాలను ప్లానింగు కమిషన్లను నడిపారని ఒక చారిత్రక పరిణామం కూడ అందఱి దృష్టిలోను ఉన్నది. అది క్రమంగా మారింది. ఈనాడు ఎలెసీలోని ఒకభాగం - సెంటర్ ఫార్ ఇకనామిక్ పర్‌ఫార్‌మెన్సు - తూర్పు యూరప్‌కు కమ్యూనిజం మంచులనుండి కాపిటలిజం సూర్యరశ్మికి శీఘ్రంగా దారిచూపే విజ్ఞానకేంద్రంగా ప్రపంచఖ్యాతి గాంచింది. జాగ్రత్తగా ఆలోచిస్తే ఇది ఎలెసీ మూలధ్యేయానికి అనుగుణమైన పరిణామం మాత్రమే. ఎందుకంటే ఈ స్కూల్ యొక్క సూత్రమే "Rerum cognoscere causas" -అనగా పరిస్థితులలోని కారణాలను పరిశీలించటం. దేశకాల పరిస్థితులను బట్టి నిర్ధారణ, విధానస్వరూపం ఉంటాయి. అంతేకాని వామపక్షం కాని, కుడిప్రక్క అని కాని పక్షపాతం ఇలాటి పరిశోధన సంస్థలో ఉండదు, ఉండరాదు. ఇదే ఎలెసీ ముద్రలో ఉన్న లాటిన్ చరణం. మనం సంస్కృత సూక్తులను ఎలా ఉపయోగిస్తామో - తేజస్వి నా వధీతమస్తు అన్న ఆంధ్రాయూనివర్సిటీ ముద్రలో వలె - వీరు లాటిన్ శబ్దాలను అలాగే గౌరవభావంతో ఉపయోగించుతారు.

చమత్కార కార్యకలాపంలో మఱొకటి పేర్కొనదగినది ఉన్నది. ఎలెసీ రుచి (A Taste of LSE) అన్న పేరుతో ఒక కాబెరే ( Cabaret) తయారు చేశారు. పెద్దపెద్ద ప్రొఫెసర్లే అందులో పాల్గొన్నారు. సిడ్నీవెబ్, బియట్రీస్ వెబ్, బెర్నార్డుషా మొదలగువారి తొలి అనుభవాల నుండి నేటివఱకు స్కూలుకు సంబంధించిన విషయాలన్నీ పాటలలో, హాస్య సంభాషణలలో సూచించారు. పూర్వవిద్యార్థి కెన్నడీయొక్క అధ్యక్షప్రథమ - ఉపన్యాసం కూడ ("Ask not.....") తమాషాగా మాటలు మార్చి వినిపించారు. ఇటీవలి ముగ్గురు డైరెక్టరులను చాల హృదయంగమంగా అనుకరించారు. ఈ కార్యక్రమం ఎందఱినో ఆకర్షించింది. అలా అని వారు ముందే ఊహించి రెండురోజులు ఆ కార్యక్రమం ప్రదర్శించారు - s ఓల్డు థియేటర్ లో. (అందులో కొన్నివందలు పడతారు).

ఇలాగే ఎన్నో ఆకర్షణీయమైన సభలతో, విందులతో, పునస్సమ్మేళనలతో, ప్రదర్శనలతో, ఎగ్జిబిషన్‌లతో వారంరోజులు ఉదయం నుండి రాత్రి వఱకు దాదాపు తెఱపి లేనట్లుగా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నీ గడియారం ముళ్ళు తిరిగినంత సహజంగా నడిచినాయి. ఎటుచూసినా విద్యార్థి వాలంటీర్లు, మిగత సహాయకులు తోపురంగు టీ-షర్టులతో వచ్చిన అతిథుల అనేక ప్రశ్నలకు విసుగులేకుండా, ఈసడింపు లేకుండా, సమాధానాలు చెపుతూ సహాయం చేశారు. అంతేకాని నిర్వాహకవర్గంలోని పెద్దలు ఆకాశం విఱుచుకుపడ్డట్లు అర్థంలేని బరువు చూపులతో అదేపనిగా అటు ఇటు తిరుగుతూ ఉండటంకాని, ధ్వని యంత్రాలను పదేపదే సరిదిద్దుతూ ఉండటం కాని, లేవు. నిజానికి వచ్చిన అతిథులందఱకు స్కూలుయొక్క భౌతిక స్వరూపం, అక్కడి అధికార-ఉపాధ్యాయ-వర్గాల ప్రవర్తన మార్గాలు బాగా తెలిసినవే కాబట్టి, ఒకరికొకరికి సులభంగా పరస్పరస్పందనం కలిగింది.

ఈ వ్యాసం ముగించేముందు రెండు ప్రత్యేకమైన ఊహలు మీ ముందు పెడతాను. మొదటిది ఆ వారంలో ఎలెసీలో మూగిన రెండువేలమంది కూటమి విజ్ఞానస్థాయిలో అరుదైనది, అత్యుత్తమమయినది అని చెప్పవచ్చును. పరస్పర సాన్నిహిత్యం ఉన్న ఎన్నో శాఖలలో ఉత్తీర్ణత పొందినవారు లెక్కకుమించినట్లు ఒక్కచోట ఎంతో ఆనందంతో, తల్లి మీద పిల్లలకు గల వాత్సల్యంతో, చేరారు. ఒకరిని చూసి ఒకరు తమ విజ్ఞానస్థాయిలో గల ఔన్నత్యం అవ్యక్తంగా అనుభవించారు.

రెండవది ఎలెసీకి గల ప్రఖ్యాతి వల్ల దానికి చెందిన పూర్వ విద్యార్థులకు ఉపాధ్యాయులకు గౌరవార్హత కలుగుతుందా, లేక వీరందఱి మేధాశక్తి, సాధించిన స్థానాలవల్ల, ఎలెసీకి ప్రఖ్యాతి కల్గుతుందా? ఇందులో తార్కికంగా కొంత వైచిత్ర్యం ఉన్నది. తొలిదినాలలో రెండవ తీరుకు ఎక్కువ అవకాశం ఉన్నదనవచ్చును. కాని కాలక్రమేణ - ఇప్పటికి వంద సంవత్సరాలుగా ఆ సంస్థ పనిచేస్తున్నది గదా - అది ఆర్జించుకొన్న ఖ్యాతిని బట్టి ఇటీవలి విద్యార్థులకు కొంతగానైనా విశిష్టత దక్కుతుంది. ఇది కొంతవఱకు సత్యమే కాని, వీరు సాధించే కీర్తిమంతమైన పరిశోధక రచనలనుబట్టి, దేశాభివృద్ధికి వీరు కలిగించే దోహద ప్రక్రియలనుబట్టి, వారి సంస్థకు కూడ పేరు పెరుగుతుంది. ఈ పరస్పర సంబంధం చాల విచిత్రమైనదని చెప్పాలి. మఱొకమాట. కాలక్రమేణ ఆ సంస్థకు గల విఖ్యాతి విస్పష్టంగా అందఱి హృదయఫలకాలమీద అచ్చుగుద్దినట్లు హత్తుకుపోయి ఉంటుంది కాబట్టి, అచ్చట చదివిన వారిలో, వైజ్ఞానికంగా ఒక నిర్ణీతమైన మెట్టుకు క్రిందకు జారకూడదు అన్న తపన దృఢంగా ఉవ్విళ్ళూరుతూ ఉంటుంది. ఇదేవారి ప్రజ్ఞకు నైసర్గిక ప్రోత్సాహం ఇస్తూ ఉంటుంది. గొప్ప పాఠశాలలో చదివినవారికి ఉన్న నిరంతర - శ్రద్ధా - వేదనయే యిది. నన్ను తయారు చేసినపాఠశాలకు నేను తగినట్లుగా నిరంతరం ఉండాలి. ఇదే నా గురువర్యులకు, గురుకులానికి నేను అర్పించగల నిర్మలమైన జోహారు.

ఎలెసీలో అప్పుడప్పుడు కొన్నికొన్ని సంవత్సరాల మధ్య చదివివారికి పునస్సమ్మేళనం కలిగిస్తూ ఉంటారు. మూడు నాలుగేండ్ల క్రింద మాఅమ్మాయి లీల అలాంటి కార్యక్రమంలో పాల్గొన్నది. నేను వెళ్ళినది నూరు సంవత్సరాల పండుగ. దానికై వచ్చినవారిలో నూనూగుమీసాల నూత్న యౌవనం గలవారేకాక, తమతమ శతవర్ధంతుల పొలిమేరలో ఉన్నవారు కూడ ఎంతటో, మెల్లగా నడుస్తూ, మెట్లు జాగ్రత్తగా దిగుతూ, అయిదారు దశాబ్దాల వెనుకలాగే తమ భోజనం పళ్ళాలను తామే పట్టుసడలకుండా మోస్తూ, వివిధ కార్యక్రమాలలో ఎంతో ఆనందంతో పాల్గొన్నారు. నిజానికి ఆ వారంరోజులు వయోవృధ్ధులు మానసికంగానే కాకుండా శారీరకంగా కూడ విద్యార్థిదశలోని సంతత నవ్యతను అనుభవించారు. అందఱిలోను వృధ్ధుడనిపించిన ఒకడు అదేపనిగా ఫోటోలు తీస్తూ, నేను, నా జమైకామిత్రుడు నాకన్న పెద్దవాడు ప్రొఫెసర్ మిల్సు కూర్చున్నవైపు రెండు, మూడు, నాల్గుసార్లు ఎక్కుపెట్టటం చూసి, నా కుతూహలం రేగి, నేను ఆయనదగ్గఱకు వెళ్ళి పరస్పరపరిచయం చేసికొన్న తరువాత తెలిసికొన్నాను, ఆయననోటినుండియే - చూడండి, ఫోటోలు తీస్తున్నాను కానీ, నాకు దృష్టి సరిగా కనపడదు - అని. భగవంతుని దయవల్ల, అర్జునుడి మత్స్యయంత్రంమీది బాణంలాగా ఆయన ఫోటోలగురి కూడ ఫలవంతమవుతుందేమో.

మామూలుకన్న ఈ వ్యాసం కొంచెం పొడుగు అయిందికాదూ, ఎంత కుదించినా. మాస్కూలుమీద - ఎలెసీ మీద - ఇంకా ఎంత అయినా వ్రాయవచ్చును............




బహుమతి కార్టూను

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

(718) 779-2947

LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

(908) 821-0873

3084 Highway 27
Kendall Park, NJ 08824

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

THE TELUGU FINE ARTS SOCIETY, INC.
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

TELUGU FINE ARTS SOCIETY

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ______________________ Last ______________________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ______________________ Last ______________________ First

______________________ Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ______________________

______________________

ADDRESS: ______________________ No. ______________________ Street

______________________ City ______________________ State/Zip Code

PHONE: ______________________ Home ______________________ Office

OCCUPATION: ______________________ Member's ______________________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:______________________ DATE:___________

=================================================

MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR
US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR
CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS

=================================================

Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:
Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by <u>THIRD CLASS BULK MAIL.</u> The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

*********************************************

Change in Address:
Name:______________________
Address:______________________

City/State/Zip Code______________________

______________________

# పరలోకమందుండెడు మాయొక్క తండ్రీ:

-కనక ప్రసాద్

> ఇందులో మంచి కథ కుండాల్సిన
> లక్షణాలన్నీ ఉన్నాయ్.
> చదివి ఓ పరిశీలన వ్రాయండి.
> ++సీయస్స్ మురళి

బోర్డింగ్ తలుపు తీసే ఉంది. చల్లటి చెక్కుడురాయి గచ్చుల మీద ఎండ పొడుగ్గా త్రిభుజాకారంగా పడి గాలి లోని ధూళిని బంగారపు రజనులా మెరిపిస్తోంది. లోపల మాత్రం చలి, కింద వంటశాలలోంచి పొద్దుట వండిన అంబలి వెచ్చటి వాసన. మడత మంచం మీద బోర్లా పడుకుని మోకాళ్ళు మాత్రం పైకి లేపి ముడేసి అరిచేతులు రెండూ గడ్డం కింద పెట్టుకుని బైబిల్ (కొత్త నిబంధన గ్రంధము) పేజీలు తిరగేస్తుంటే పిలగా వినబడ్డాది:

'సూరీ..... సూరి...! స్వామి రమ్మంతనారు.....'

'ఎందుకూ?'

'లెగిసెల్లి సూడరాదా....? ఎందికీ?! పెద్దస్వామి రమ్మంతనారు.... ఆఫీసు రూములోకి- ఎల్లిసూడూ....' అని దీర్ఘాలు తీసేడు ఎత్తిపొడుపు నవ్వు కళ్ళనిండా గొంతునిండా నింపుకుని.

'ఏట్రా ఎటకారము?..... దొంగరాస్కల్.... ఏట్న ఎటకారము...?'

స్ప్రింగులాగ మంచం మీంచి ఎగిరి సత్తీలు మీదికి విసిరేడు చెయ్యి. వాడు కిస్ కిస్ మని నవ్వుకుంటూ నాచుపట్టిన స్పైరల్ మెట్ల మీంచి అందకుండా తప్పించుకుని గబగబా పరిగెట్టి ధాన్యం పొల్లు కుప్పల్లోంచీ పంట పొలాల పక్కనుండీ ఆటల మైదానంలోకి మాయం ఐపోయేడు.

సూరి నాలుగురోజుల్నుంచి తొడుగుతున్న తెల్లచొక్కానే పెట్టె మీంచి తీసి మళ్ళీ తొడుక్కున్నాడు. నిలువుటద్దం మీద అంటించిన జీసస్ రెండు చేతుల మధ్యా వెలుగుతున్న రక్తసిక్తమైన గుండెని పట్టుకుని దయగా చూస్తున్నాడు. సూరి భుజాలమీంచి శిలువ గుర్తు వేసుకుని మెట్లు దిగుతూ తన తప్పు ఏమిటి చెప్మా అని ఆలోచించుకుంటున్నాడు.

జండాలు కట్టడాలకో కుప్పల నూర్పులకాడ నిలబడ్డాలకో కూరలు కొనడాలకో అయితే పెద్దస్వామే సగం మేడ మెట్లు ఎక్కిపోయి నిలబడి 'సూరిబాబూ!..... వోర గాజువాక సూరీ....! ఏరబ్బాయిలు సూరున్నాడా....' అని కేకలు పెడతారు. ఇది వేరు. పెద్ద ఫాదర్ స్వాంవారు ఆఫీసురూంలో కూర్చుని ఈ పిలిపించుకోడాలకి అర్థాలు ఇన్నోటి లేవు- దీని అర్థం ఒకటే.... గాజు పలక పరిచిన టేబిల్ వెనక తెల్లటి అంగీలో నెరిసిపోతున్న గడ్డం నిమురుకుంటూ కందగడ్డలా మొఖం వుబ్బరించుకుని ఈ కూర్చోడాలకి అర్థం అదే....... పూజ.....బడితెపూజ! గుడ్ ఫ్రైడే రోజు ఉల్లాఫిగా పోపుశనగలు అరిసెలు తినలేదా! సెకండ్ సాటర్ డేలంట రిష్కాలో కిరాణా సామాన్లు వేయించుకుని దొంగచాటుగా ఐస్ లు కొనుక్కు తిన్నప్పుడు లేదా?!

ఇవాళ బేడ్ సాటర్ డే!

అందుకే ఈ తేడా! లెట్రిన్ లో చార్మినా సిగరట్టు కాల్చిన సంగతి స్వాంవారికి ఎలాగ తెలిసింది?! నైన్త్ బీ లో సగం మంది సిగరట్లు కాల్చేవాళ్ళే. పెద్ద స్వామికి ఎదురుగా పడ్నంత కాలం ఏమీ అనరు- ఎందుకంటే ఆయనే రెండు పేకట్లు కాలుస్తారు, రోజుకి. ఎదురుగా దొరికిపోతే మాత్రం పనిష్మెంట్. ఇంకా మీ చిన్న చిన్న తప్పులకి- అంటే ప్రార్థనలప్పుడు పెద్దగొంతుకతో వెటకారంగా అరిచినందుకూ, బబ్బులగం నవిలి నవిలి లైన్ లో మీ ముందువాడి బుర్ర మీద అంటించినందుకూ, చిరంజీవి మొఖం పైకి వచ్చేలా అట్ట వేసినందుకూ- వీటికి పనిష్మెంట్లు బోర్డింగ్ వరండాల్లో చేతులు వెనక్కి మడుచుకుని రొండుల్ల కొడుతూ గట్టిగా అరిచి చెప్తారు-

'స్నానల కాడ సిన్నెలేమిటిరా? సాయంత్రం గేమ్స్ పీరెడ్ లో కుడితిల గోలేలు కడుగు!'

'పక్క బట్టలు ఎత్తలేదేమి? చర్చి తోట, ఆవులశాల తుడు!'

ఇంకా పెద్ద తప్పులు చేసినప్పుడు, అంటే సపోజ్ ఎగ్జాంపిల్ కింద దొంగ తనాలుగా వరసగా ఫస్ట్ పీరెడ్ ఎగ్గొట్టడం ఇలాటివి చేసినప్పుడు పొలాల స్వామి చేత చింతరువ్వతో పదేసి పదేసి 'కాజాలు' పడతాయి మీకు. పెద్దస్వామి ఎప్పుడూ తన చేత్తోటి తను కొట్టరు. అందుకే పొలాల స్వామి కొండగుడి పండుగకి విజయవాడ వెళ్ళి నప్పుడు ఆయన అలా వెళ్ళగానే ఇటు బోడ్రింగ్ గుంట ల అల్లరి ఇలా ఎక్కువైపోతుంది. పెద్దస్వామి సాయంత్రాలు గంట దగ్గర మొఖం ఇలా గడ్డలా పెట్టుకుని 'ఏంట్రా దొంగ మొకాలు! పొలాల స్వామి లేరన్న అల్లరి......ఏర టెన్త్ క్లాసు కొస్తున్నార్రా.....' అని మెత్త మెత్తగా చీవాట్లు పెట్టేటప్పుడు ఏ పాపం ఎరగని అమాయకం గొర్రె పిల్లల్లాగ గోడకి అతుక్కుపోయి బుర్ర పాతాళంలోకి దించీసుకుని గప్ చిప్ గా ఆయన పెట్టేవి తినేస్తే..... అందులో పెద్ద కష్టం ఏటుంది? మెల్లిక తిడితే మేడకి గట్టిక తిడితే గాలికి! కాని....కానీ ఇవాళ మట్టుకూ పొలాలస్వామి ఊళ్ళోనే ఉన్నారు.

సగం తెరిచి ఉన్న తలుపు బయట తచ్చాడు తుంటే 'ఏరబ్బాయి? రారా.....సూరీ....!'

మసక చీకట్లో పాత పురాణీ టైప్ రైటర్కి వెనకగా పెద్దస్వామి గుహలో పెద్దపులిలాగ అవుపించేరు. సూరిని లోపలికి రానిచ్చి గాడ్రెజ్ కుర్చీలో ముందుకీ వెనక్కీ ఊగటం మొదలెట్టేరు. ఆయన ఛాతీ బొజ్జతో కలిసే చోట మడతలో వెండి శిలువ ఇరుక్కుని మెరుస్తోంది. టేబిల్ మెద గాజు పలక కింద స్టిక్కర్ ని చదివేడు చప్పుడు చెయ్యకుండా పెదాలు కదుపుతూ-

చూచి విశ్వాసముంచు వారి కంటెను
చూడక విశ్వాసముంచు వారు ధన్యులు'.

ఫాదర్ తనకేసే ఎర్ర దళసరి ఫ్రేం కళ్ళద్దాల్లోంచి సూదిగా చూస్తున్నట్టు గ్రహించి ఇబ్బంది పడిపోయి 'రమ్మన్నారటండి...స్వాంవండి?!' అన్నాడు.

'ఊ!' రిజిస్టర్ల మీద ఉన్న పలకల బెత్తం తిప్పుతూ తిప్పుతూ పైకి తీసి ఫేన్ గాలికి కాయితాలు ఎగిరిపోబేతే మళ్ళీ వాటి మీద పడేసేరు గాని ఏమీ మాట్లాడలేదు. అలా చాలా సేపటివరకూ ఏమీ మాట్లాడకుండా కర్ర తిప్పుతూ మిమ్మల్ని డకోటా ఫేన్ కింద డక డకా డకా నిలబెడితే మీకూ భయం వేస్తుంది. ఇప్పుడు మీరు వినయంగా చేతులు కట్టుకుని నిలబడి ఉంటే అలా గమ్ముగా నిలబెడతారు, భయపించడానికి. టేబిల్ ముందు నిలబడిన ప్రతిసారీ ఎంతో కొంత చలేస్తుంది చొక్కాలోంచీ, ఎంత అలవాటైనా. సూరిగాడి ఎనిమిదేళ్ళ స్కూల్ జీవితంలో ఇలాటి నిశ్శబ్దాలు ఎన్నోటి చూశ్శాడు?

కుర్చీలో వెనక్కి చారబడిపోయి బొజ్జమీద రెండు చేతులూ కట్టుకుని కళ్ళద్దాల్లోంచి చూస్తూ 'ఏరబ్బాయి? నువ్వు ఈ స్కూలికొచ్చి ఎంత కాలవయ్యిందిరా?' అన్నారు.

'ఎనిమిదిలో కాడ్నుంచి స్వాంవండి'.

'ఏటో?'

'ఎనిమిదిల నుంచండి స్వామండి....' చేతులు కట్టుకుని అక్కర్లేకుండానే ముక్కు ఎగబీల్చి అమాయకంగా నిలబడ్డాడు.

పెద్దస్వామి రిజిష్టర్ తీసి బాల్ పెన్‌తో అడ్డంగా గళ్ళ మీద చూస్తూ 'అంబట సూరిబాబు, డేటాబ్బర్త్ నన...న్నా నానా....వూ....' అని సగంలో మింగేసి 'ఏడాది! దగ్గిర ఏడన్నరర్థం బట్టి బోర్డింగుల చదువుతన్నావు. ఊ...? నీ గురించి తెల్దేమిరా నాకు. ఏటి? గాజువోక సూరీ.... ఏ వూరా మీది? ఏటి.... ఏవూరా.... ఏరబ్బాయి?'

'దిబ్బడి పాలెం స్వాండి!'

'.......................'

'దిబ్బడి పాలెం స్వావండి.... పేపల దిబడపాలెం!' ధ్యానం అంతా బుర్ర వంచుకుని కాలి బొటనవేలి మీద పెట్టుకున్నాడు.

'సెవెన్త్ దాక ఎక్కడ చదివేవురా?'

నేరం ఏమిటో తెలీదు ఈ ప్రశ్నలెందుకో తెలీదు స్వామికి తన మీద......

'చెప్పురా అబ్బాయి... నీ యిస్టరీ...! ఊ....? మీ నాన్నేటి చేస్తాడు..... ఎక్కడ సదివేవు ఇక్కడికెలిపొచ్చేవు? నీ జీతం ఎవలు కడతన్నారు... ఏటండి?'

'మా నాన యెవసాయం స్వాంవండి.... తంబల వలస బోడ్రింగ్ లోన సెవంత వరకు సదివేను స్వాంవండి.... మా నాన 'జీతం కట్టలేము, సోల్లు వుల్లిపాయలు పంపిస్తాను' అంటె బ్రెదర్ స్వామి జీతం కట్టక్కర్లేదన్నారు, అన్నారు కదండి స్వాండి....!'

బెట వరండాలోన ఎవరో కుర్రాడు కోడి పెట్టల్ని గంపలకేసి తరుము కుంటూ కబ్డీ....కబ్డీ....కబ్డీ....కబ్డికబ్డికబ్డీ....కూస్తూ పరిగెడుతున్నాడు. చింతచెట్ల గొర్జి నీడలో బుగ్గిలో కబ్డీ ఆడు కోవలసిన ఉదయం...... సూరి వెనక్కి తిరిగి వినయంగా గది తలుపు పూర్తిగా వేసొచ్చి మళ్ళీ చేతులు కట్టుకు నిలబడ్డాడు.

'వుల్లిపాయలూ...?! ఏటా వుల్లిపాయలు....?'

'జీతం స్వాంవండి.'

'తంబలవలసా? ఐజక్ ఫాదరు కాదా....?'

'వూ!'

'దిబడపాలెం కాడ్నుంచి తంబల వలస- తంబలవలస కాంచి మా కాడికొచ్చేవురా? ... ఏరబ్బాయి ఈ వూరెందుకొచ్చేవురా? ఏవి నీకు తంబల వలసల బాగున్నాది కాదురా...? .... తంబలల్సల బాగుంది కాదో.....?'

'.............'

'ఏటా సిగ్గు....? ఏటి సిగ్గే... ఏటి?'

'అల్లరి చేస్తానానన్ని... టిసి ఇచ్చేసేరు సావండి! .. మీరు స్ట్రిక్టు కదండి స్వాండి..... అందుకన్ని... ఇకడకి ట్రాన్స్ఫర్ చేయించి సేరండి....'

''స్ట్రిక్టు'గా దరబ్బాయి... స్ట్రిక్ట! ఊ...... ఐజక్ స్వామి మెత్తన కదురా.... ఏవల్లర చేసేవురా? ఏంచేసేవు....?'

సిగ్గుగా నవ్వేడు, ఏం మాట్లాడకుండా.

'చింత బొట్టలు కొట్టడము....రాళ్ళపిరి రోడ్డు మీద నడిసినోల్లకి బుర్రలు బొక్క పెట్టడము....ఏటి...?'

'...........'

'మీ అయ్యొచ్చి బతిమాలితే ఇచ్చేమురా సీటు.... ఏరబ్బాయి.... బతిమాల్తె బతిమాల్తే .... బుద్ధిగుంటాడంటే.... ఏటి...?'

'అవుండి....స్వాండి....'

పెద్ద స్వామి ఏదో చెప్పవలసిన సంగతి ఆలోచించుకుంటున్నట్టు వెనక్కి వాలి వాసాలకేసి చూస్తూండిపోయేరు. ఉన్నట్టుండి చేతులు అంగి జేబుల్లో దోపుకుని ముందుకి వంగేరు. కుర్చీ కూడా ఆయనతో ముందుకి వంగింది బొజ్జని టేబిల్ అంచుకేసి నొక్కుతూ. తీక్షణంగా చూస్తూ చెయ్యి టేబిల్ మీదికి చాచి గుప్పిట తెరిచి

'ఈ వాచీ ఎప్పుడేన చూసేవా?' అన్నారు

సూరి ఆ వాచీకేసి చూసేడు. స్టీల్ వాచీ, నీలం రంగు డయల్. 'సూళ్ళేదండి స్వామండి-' అన్నాడు, సత్యప్రమాణంగా ఉన్న సంగతి ఉన్నట్టుగా చెపుతున్నందుకు 'ఓస్,ఇంతేనా' అన్నట్టు ప్రాణాలకు హాయిగా ఉంది.

పెద్దస్వామి అరచేతిలో వాచీ అలాగే పట్టుకుని సూటిగా ఆరో పణగా వాడి మొహంలోకి చూస్తూనే చెయ్యి వెనక్కిలాక్కుని వాచీ డెస్క్ డ్రాయర్‌లో పడేసేరు. నీలంవి తెల్లవి పువ్వులు చిమ్మినట్టుండే గాజు కోడిగుడ్డు పేపర్‌వెయిట్‌ని వెనక్కి తిరగేసి గిర్రుమని తిప్పుతూ-

'నీమూ ఇక్కడే సదివేమురా! నీమూ మాయన్నయ్యా ఇక్కడే సదివేము. ఈ స్కూలంటె ఈ బోర్డింగంటె మా కుటుంబం కింద లెక్క. ఏటి...? ఇరవై రెండేళ్ళు సర్వీసురా నాకు... ఇక్కడ్నుంచె స్టూడెంట్సుకి డిస్ట్రిక్టు రేంక్స్ తెప్పించేము.... ఏంటి నేనే వైజాగ్ హైదరాబాద్ ఎళ్ళ లేకా...ఏటి? ..... ఈ బడంటె మనకా ఇది.... ఈ చర్చంటె మనకా గౌరవము..... ప్రభువు సన్నిదిని పవిత్రమైన దేవాలయము విద్యాలయమురా ఇది.... ఏరబ్బాయి..... నీకు తిండిపెట్టి చదువు సెప్పిన పాటశాల....!' ఆవేశం తోటి మాటలు గట్టిగా వస్తున్నాయి.

'దొంగ వెదవలకి బళ్ళో ఉండ్నిస్తావేటా? ఏటి... దొంగోలకి - బోర్డింగ్ లోన - ఉండనివ్వము-స్కూల్లోనా-ఉండ్నివ్వము....' అన్నారు న్యూటన్ గ్రహగమన గతులు చెప్పేటప్పుడు గ్రహాల పేర్లలాగ ఒక్కో ముక్కా వత్తి వత్తి పలుకుతూ.

సూరిబాబు బుర్రదించుకుని మెదలలేదు ఏమీ మాటాడలేదు.

'దొంగ వెదవల్ని..... రవిడీ వెదవల్ని.... దొంగతనంగ స్వామి రూములోకొచ్చి వాచీలు ఉంగరాలు ఎత్తుకెల్లిన బేడ కాండక్టు వెదవల్ని..ఆ డర్టీ ఫెలోసికి బోర్డింగుల ఉండ్నిస్తానా? ఏటి?!'

బుర్ర అడ్డంగా అటూ ఇటూ ఆడించేడు.

పెద్దస్వామి మళ్ళీ వాచీని పైకితీసి గాల్లోకి వేలాడేలా ఎత్తి పట్టుకుని 'శుక్రవారం నాడు వాలీబాల్ ఆడింతరవాత ఎవడో దొంగడొచ్చి దొంగలాడిసేడు ఈ వాచీని..... పాలాల స్వామి పెన్స్త్రీళ్ళన్ని పెట్టి ఎతికిపించేరూ..... శనివారం పొద్దుటే వాచీ నా టేబిల్‌మీద పెట్టసున్నాది.... నేను కళ్ళాలకాడ్నుంచి వొచ్చేసరికి ఇదిగో.... ఈ పెన్నుల స్టేండుకాడ పెట్టసేడు....దొంగవెదవ! నేను పెట్టెలు ఎతికిపిస్తానని బయపడి..... ఏరబ్బాయి?..... ఆ బుద్ధి లేని స్కవుండ్రల్ ఎవడోగాని... ఆడొక్కడి వల్ల మొత్తం బోర్డింగంతటికీ చెడ్డపేరు! ఏటి... చెడ్డ-పేరు...! ఎవరో తెలీదనుకున్నావా....దేవుని ప్రమాణంగ ఆడెవడో....ఆ వెదవని పట్టేసి టిసి ఇచ్చేసి ఇంటికి పంపించుతాను...... ఈ సుట్టు మరి బతిమాల్టాలు గితిమాల్టాలు మరిలేవు..... ఏరబ్బాయ! .... ఎల్లురా....ఎళ్ళు మువ్వొళ్ళు....' శ్వాసకి ఇబ్బంది పడిపోతూ వెనక్కి చారబడిపోయేరు.

'స్వామండీ! ...ప్రమాన పూర్తండి....నీన్నియ్యాలేదండి....ఒట్టు తల్లితోడు....పరప్పతోడు....'

'పోరా....మవ్వా తీసేవన్నానా? ...ఎల్లమన్నానా....గో!'

సూరికి తలుపు వేసుంచాలో తీసే ఉంచాలో తెలీలేదు. ఓరగా తలుపేసి బిక్కమొహం వేసుకుని గదిలోంచి బైటకొచ్చేడు. ఎదురుగా ఎవరూ లేరు,గేటు దగ్గర చర్చిదగ్గర శాల దగ్గరా ఎవరూ లేరు. మెట్లెక్కి గదిలోకి వస్తే పత్రీలూ పక్కాడదాపూ లేరు. గదిలోనూ ఎవరూలేరు. పిట్టగోడమీంచి కిందికి చూస్తే కిచెన్ కాడా స్నానాల గదుల కాడా గిన్నెలు తోమే దగ్గరా ఎక్కడా ఎక్కడా ఎవరూ లేరు. ఆముదం వాసన వేస్తూ పిటకరాయిలాగ తలగడా ఉంది. తలగడని కావిలించుకుని 'ఎవడాడు....దొంగ వెదవంటె నీనై పోతానా..... నీ ప్రియ్యలేదు....' అన్నాడు. ఏడుపంతా గొంతుకలోనే తొక్కిపట్టుకుని అద్దం వేపుకి తిరిగి-

"పరలోక మందుండెడు మా యొక్క తండ్రీ! మీనామము పూజింపబడును గాక. మీ రాజ్యము....వచ్చును గాక! మీ చిత్తము పరలోకమందు నెరవేరునట్లు భూలోకమందునూ నెరవేరును గాక! నా నాటికి కావలసిన మాయన్నము మాకు నేటికిప్పించండి. మాయొద్ద అప్పు పడినవారిని మేము మన్నించునట్లు మాయప్పులను మీరు మన్నించండి.......".

ఇంక సుళ్ళు తిరుగుతూ వెక్కి వెక్కి దుఃఖమే వచ్చింది.

ꝊꝊꝊꝊꝊꝊꝊꝊ

(ఒక English story ఆధారంగా )

## ప్రమాణాలు

అవసరం ఒక కాలుష్యం!

అనుబంధం చెరుస్తుంది
అబద్ధాలు కురుస్తుంది
మర్యాదలు మరుస్తుంది

అహమహమిక ఒక కాలుష్యం!

ఆత్మతో దొంగాటకం
స్వేచ్ఛతోన చెలగాటం
శాంతితోన పోరాటం

పోటీ'త్వం' ఒక కాలుష్యం!

కాలంతో ఎదురీత
స్నేహంలో విషపూత
ఓడటమే తుదిరాత

అతి తరచూ జనబంధం
త్రిగుణాత్మక కాలుష్యం!
కోరేవో పరిణామం?
నవప్రమాణమనివార్యం!

--సీయస్స్ మురళి

## ఒక్కటా, తక్కువ?

"ఇదుగో, ఓ మంచు తునక బరువెంతో చెప్పు!" అని అడిగిందట, ఉడత ఒకటి ఓ పావురాయిని.

"ఆ ! మంచు తునక బరువెంతుంటుంది? సున్నా కన్నా ఎక్కువ కాదు." అందట పావురాయి

"అలాగా! అయితే నీకో చక్కటి కథ చెప్తా విను," అని మొదలెట్టిందట ఉడత.

ఓ రోజో చెట్టు కొమ్మన ఎక్కి కూర్చున్నాను నేను. అంతలో మంచు పడ్డం ప్రారంభించింది. నేకూర్చున్న కొమ్మ రెమ్మలమీద, ఆకుల మీద పడ్తున్న మంచుతెరకల్ని లెక్కపెడ్డం మొదలెట్టా, చేసేందుకు మరే పనీ లేక".


" ఒకటి...రెండు....మూడు... అలా అలా అలా మూడుకోట్ల ఏడు లక్షల నలభైనక వేయి తొమ్మిదివందల యాభై రెండు లెక్క పెట్టా. 'సున్నా కన్నా ఎక్కువేం బరువుండద'ని నువ్వన్నావే అలాంటి మరో మంచుతునక పడ్డంతోనే నే కూచున్న ఆ కొమ్మ విరిగి పడిపోయింది".

రాముల వారు లంకకి వారధి కట్టిచ్చిన్నాటి నుండి బ్రతికుండి జ్ఞానంతో పండిపోయిన ఆ పావురాయి కాసేపు ఆ కథ గురించి ఆలోచించి ఆలోచించి స్వగతం అనుకుందట, ఇలా:

" అలాగయితే, బహుశః ఈ ప్రపంచంలో శాంతి నెలకొనాలంటే పెగలాల్సింది మరొక్క గొంతుకేనేమో?! అన్యాయం జరక్కుండా ఆగాలన్నా అంతేనేమో!? "

(ఆంగ్లంలోని
Weight of Nothing ఆధారంతో )

'న్యూజెర్సీ' కథల పోటీలో 1000 రూపాయిల బహుమతి పొందిన కథ



# అస్తమించని సూర్యుడు!

వేదుల శకుంతల

తలారా స్నానం చేసినట్టున్నాయి, తడి నేల మీదున్న పూల మొక్కలు. సాయంత్రపు నీరెండలో చల్లగా వీచే గాలితెరల్లో, అలఓకగా కదులుతున్న ఆ పూల మొక్కల్ని, ఆప్యాయంగా తడుముతూ – బక్కెట్టు లోనుంచి నీళ్ళు ముంచి మళ్ళీ మళ్ళీ ఒక్కొక్క మొక్కకి పోస్తున్నారు, ధనుంజయరావుగారు.

ప్రతి సాయంత్రం నాలుగు ఐదు గంటల మధ్యలో తప్పనిసరిగా చేసే కార్యక్రమం అదే! డెబ్బైఐదేళ్ళ ధనుంజయరావుగారు, – శరీర దృఢత్వంలో పట్టుసడలకపోయినా, మానసికంగా పండుటాకులా కంపించిపోతూ వుంటారు.

ఇంటి ముందు చిన్న పూదోట – చుట్టూ ప్రహరీగోడ – రెండు కొబ్బరి చెట్లు – నిమ్మ, జామల మధ్య కొన్ని కూర పాదులు వగైరాలతో అందమైన చిన్న డాబా ఇల్లు అది. ప్రభుత్వోద్యోగం చేసి బాగానే ఆర్జించి సొంత ఇల్లు అమర్చుకుని – రెండు వాటాలు అద్దెకి కూడా ఇచ్చేరు. ఇల్లు కట్టి – పాతికేళ్ళు దాటినా – కొత్త ఇల్లులా కళకళలాడుతూనే వుందంటే – అది, ధనుంజయరావుగారి సంరక్షణే తప్ప మరోటి కాదు.

ఒక్కగా నొక్క కొడుకు ప్రసాద్. వాడి కోసం అన్ని హంగులు అమర్చిపెట్టాలనే పితృవాత్సల్యం ఆయనలో పెల్లుబికి వుండేది. అందుకే ప్రసాదుకి విద్యాబుద్ధులు – పూర్తై ఉద్యోగం రాగానే వివాహం జరిపించేసి కోడలు వచ్చేసరికి సొంత ఇల్లు సిద్ధంగా వుంచారు. తమ సర్వీసంతా అద్దె ఇళ్ళల్లో గడిపినా రిటైర్ అయి కోడలు ఇంటికి వచ్చే వేళకి సొంత ఇల్లు అమరటం – పార్వతమ్మకి ఎంతో సంతోషం కలిగించింది.

పార్వతమ్మ నిండు కుండలాంటిది. కష్టమైనా, సుఖమైనా తొణికిసలాడదు. చిరునవ్వు వెనుక అన్నీ దాచేస్తుంది. నోరు మంచిదైతే, ఊరు మంచిది అనే సామెత బహుశా పార్వతమ్మ వల్లే – ప్రచారంలోకి వచ్చి వుంటుంది. తమ ఇంట్లో అద్దెకుండేవాళ్ళే కాదు, ఆ పక్కింటివాళ్ళూ, ఈ పక్కింటివాళ్ళు, పనిమనిషి పాలమనిషి కూరగాయలవాళ్ళూ, అందరూ పార్వతమ్మంటే – 'ఆ పూజామందిరంలో నుంచి లేచి వచ్చిన అమ్మవారే' – అన్నంత భక్తిగౌరవాలు చూపిస్తారు. అయితే – ఇందరి అభిమానుల మధ్య, మమతానురాగాలు పంచుకున్నా హృదయాంతరాళంలో దాచుకున్న వ్యధ... అనుక్షణం ఆమెను సూదిలా గుచ్చుతూనే వుంది!

పండుటాకులా కంపించే ధనుంజయరావుగారూ, గుండెల్లో మండే గాయాన్ని భరిస్తున్న పార్వతమ్మగారూ, ఒకరినొకరు ఓదార్చుకుని – సానుభూతి జల్లుకుని, అనునయించుకోవటం – ఆ దంపతుల దినచర్యలో అంతర్భాగం!

ప్రసాదు – పద్మ చక్కగా పచ్చగా కాపురం చేస్తుంటే – మురిసిపోయారు, ధనుంజయరావుగారు. మళ్ళీ ఏటికి పండంటి మనమడు పుడితే ముద్దుమురిపాలతో తలమునకలైపోతుంది పార్వతమ్మ!

తాతయ్య బామ్మలై – ఇక ఇంతకన్నా కావల్సిందేమీ లేదు అనుకున్నారు–.

కానీ – మనుమడు బుడిబుడి నడకలు నడిచే వేళ – కొడుకు వడివడిగా నడిచేస్తాడనుకోలేదు ధనుంజయరావుగారు.

"నాన్నా! నాకు బొంబాయిలో మంచి కంపెనీలో జాబు వచ్చింది. వచ్చే వారంలోనే జాయిన్ అవాలి. తర్వాత నెలలో వాళ్ళు ఫ్లాట్ అదీ ఇచ్చేక పద్మని, చైతన్యని తీసుకెళతాను" అని ఓ రోజు సాయంత్రం ప్రసాద్ పిడుగుపాటులా అన్నాడు.

మొదట ధనుంజయరావుగారికి ఏదీ అర్థంగా లేదు. ప్రసాద్ మళ్ళీ విడమరచి చెప్పాక తనకి చెవులేమిటో దిబ్బెళ్ళు పడుతున్నట్టు అనిపించింది. మరికొంచెం సేపటికి ప్రసాద్ ఇంకా చెపుతున్న ధోరణికి కొద్దిగా తేరుకుని – "అదేమిట్రా? ఇప్పుడు ఈ ఉద్యోగానికేమైంది? మరొకటి ఎందుకు?

అసలు ఎందుకు అప్లై చేసేవు?" అనగలిగేరు.

"అదేమిటి నాన్నా? మంచి అవకాశం వస్తే అప్లై చేయవద్దూ? నీకు చెబుదామనుకున్నా. మరచిపోయాను" తేలిగ్గా అనేసేడు ప్రసాద్.

"ఇప్పుడున్నది మాత్రం మంచిది కాదా?" నాలిక తడుపుకుంటూ అడిగేరు.

"ఏమిటి నాన్నా? దీనికన్నా రెట్టింపు సంపాదించే ఉద్యోగం అది! మీరింకా సంతోషిస్తారనుకున్నాను" అన్నాడు చిన్నగా గొణిగినట్టు.

ధనుంజయరావుగారు చిన్నగా నిట్టూర్చి – "సంతోషమే! కానీ ఇప్పుడు మనకి ఉన్నది చాలదా? నేను కూడబెట్టినదంతా నీకు కాక మరెవరికి? దీన్నే రెట్టింపు చేసుకోవచ్చునుగదా?" అన్నారు.

"సంపాదించే సత్తా వుంది నాకు. ఉన్నదాన్ని బాగుచేసుకుని సంతృప్తిపడడం ఎందుకు? నేను వెళ్ళి జాయిన్ అవుతాను" అన్నాడు స్థిరంగా.

అన్న ప్రకారం ప్రసాద్ బొంబాయిలో కొత్త జాబులో చేరటం మళ్ళీ నెలలో పద్మని, చైతన్యని తీసుకెళ్ళిపోవడం తిరుగులేని విధంగా జరిగిపోయాయి!

ధనుంజయరావుగారు కొన్న ఫర్నిచర్‌లోనూ, ఇతరత్రా సామాన్లలోనూ కొద్దిపాటి మాత్రమే ప్రసాద్ బొంబాయి తీసుకునివెళ్ళాడు –

మిగిలినదంతా ఆ డాబా ఇంట్లోనే వుండిపోయింది!

ధనుంజయరావుగారూ, పార్వతమ్మ విలవిలలాడిపోయారు!!

నిలదొక్కుకుని, బోసిబోయిన ఇంట్లో బావురుమంటున్న మనసులతో బ్రతుకు బాటలో రాజీపడి సాగిపోవడానికి అలవాటుపడ్డారు.

అప్పుడప్పుడు ఎగదన్నుకుంటూ వచ్చే ఒంటరితనపు ఆవేదన – బలవంతంగా దిగమింగుకుంటూ – జీవితపు చివరి దశకు చేరుకున్నారు.

ఎప్పుడో చుట్టపుచూపుగా వచ్చిపోయే కోడలు, మనమడు – రాను రాను తగ్గించేయడంతో – నిర్వేదనతో ఓ నవ్వు నవ్వుకుని – 'పాపం! వాళ్ళకి తీరిక ఉండొద్దూ? మహానగరం కదా? పైగా చైతన్య చదువు పాడవదూ?' అని సమాధానపడ్డారు.

'అయినా ఇంకెన్నాళ్ళూ? అస్తమించే సూర్యుడు ఆగుతాడా? విశ్వం అంతా తిరిగిన చైతన్య శక్తి రాత్రికి పరిసమాప్తి కావటంలేదూ? మనమెంత? ఎప్పుడో రాలిపోతాం! ప్చ్! ప్చ్! తాపత్రయపడి ఎన్నెన్ని కొన్నాం! ఇల్లంతా నింపేము. ఎందుకు ఇవన్నీ? ఎన్నెన్ని ఆశలు పడి కొన్నామో? అంతా వృథా! వాడేమైనా తీసుకెళ్ళాడా? ఎవరి బ్రతుకులు వాళ్ళవి! ఎవరి అవసరాలు వాళ్ళవి! వాళ్ళకి కావల్సినవి వాళ్ళే కొనుక్కుంటారు! మనం వెర్రివాళ్ళం పార్వతీ! వెర్రివాళ్ళం!!

అంటూ ధనుంజయరావుగారు కన్నుల్లో నీరు నింపుకుంటే ఆ కన్నులు చీరచెంగుతో తుడిచి – తన చెమ్మగిల్లిన కళ్ళతో – "బాధపడకండి. అబ్బాయి ఎప్పుడో ఇవన్నీ అమ్మేసి డబ్బు చేసుకుంటాడు. వృథా ఎందుకవుతుందీ?" అని ఓదార్చేది –

"అవునులే" అని నిర్జీవంగా నవ్వే ధనుంజయరావుగారి కళ్ళలో ఓ ఊహాచిత్రం కదిలేది. సరిగ్గా పార్వతమ్మకీ ఆ ఊహే కదిలేది!

– తెలుగు ఇంటి జీవితం – ఓ వెలుగునిచ్చే దీపంలా వివాహం, సంసారం, సంతానం, మనవలు, మనవరాళ్ళతో పచ్చగా విస్తరించుకున్న మహావృక్షంలాంటిది. అతిథి అభ్యాగతులకు బంధుమిత్రులకూ స్వాగతం పలుకుతూ – జీవితంలో పరమార్థాన్ని చూపే ఆలయంలాంటిది! పచ్చని గడప – నిండైన తోరణం – పిల్లల కేరింతలు – పెద్దల ఆశీస్సులు ఇవన్నీ తెలుగువారి వెలుగు వాకిట్లో పండే సిరిసంపదలు!! –

అటువంటి చిత్రాల్ని ఊహించుకుని, ఊపిరి పోసుకున్న ఆశలు – రెక్కలు తెగిన పక్షిలా నేల రాలినట్టు గిలగిలలాడుతున్నట్టున్న ఆ దంపతులకు ఆ సాయంత్రం ఓ మలుపు చూపి గొప్ప సత్యం తెలిపింది!

ఒక్కొక్క మొక్కకి జాగ్రత్తగా ఒత్తిగించి నీళ్ళు పోస్తూ 'మంచి పూలు పూయండి. రేపు గుళ్ళో పూజకి ఇస్తాను" – అంటూ నవ్వుకుంటున్నారు తనలో తను–

"తాతయ్యగారూ మీకు ఉత్తరం వచ్చింది" అంటూ రోడ్డు మీద ఆడుకుంటున్న కుర్రాడు ఓ కవరు పట్టుకువచ్చి ఇచ్చాడు. లేచి, చప్పన తడిచేతులు తుడుచుకుని కవరు అందుకుని చింపేరు.

అది ప్రసాద్ రాసింది – మామూలుగా ఎప్పుడూ రాసేదే – ఈసారి కొంత మార్పుతో వివరంగా వుంది – ఆత్రంగా చదివేరు – మళ్ళీ చదివేరు! మళ్ళీ మళ్ళీ!!

అంతే! గబగబా ఇంట్లోకి వెళ్ళి పార్వతమ్మని పిలిచి విషయం చెప్పారు – ఆయన ముఖంలో ఓ కొత్త మార్పు వచ్చినా కళగానే వుంది!

"అయ్యో అలాగా?!! చైతన్య అమెరికా వెళ్ళిపోయాడా?! పాపం! మన ప్రసాద్ ఎంత బాధపడుతూ వ్రాసేడో?!" అంటూ పార్వతమ్మ బాధపడుతూవుంటే – "ఊరుకో బాధపడుతున్నాడా? దేనికీ? చైతన్యకి మంచి 'ఆఫర్' వచ్చిందిట మరి వెళ్ళడూ? బొంబాయిలోనే సరిపెట్టుకోమంటావా? అమెరికాలో మంచి భవిష్యత్తు వుంది వాడికి! అందుకే వెళ్ళివుంటాడు! ప్రసాద్ బాధ పడతాడా? మనమూ పడ్డున్నాం గదా? కానీ – ఇంక నాకు బాధ లేదు! ఎందుకో తెలుసా? ఇది జీవితం! ఎప్పటికీ ఒకలాగే సాగదు. మార్పు సహజం! చూడు! సూర్యుడు ఉదయం తూర్పున వుంటే – సాయంత్రం పడమటికి రాలేదూ? మళ్ళీ రేపు ఉదయించదూ?

పార్వతీ! నాకిప్పుడు ఓ సత్యం తెలిసింది! అసలు సూర్యుడు అస్తమించడు! ఎందుకో తెలుసా? అమెరికాలో మన చైతన్యకి కనిపిస్తాడుగదా?! రేపు మళ్ళీ మనకి! ఇంక అస్తమయం ఏమిటీ?? ఈ వసుధ అంతా ఒకే కుటుంబం!! ఇన్నాళ్ళు ఈ సంపాదన అంతా మనవళ్ళ కోసం అనుకున్నాను గానీ ... ఛ!ఛ! రేపే వెళ్ళి అనాథ ఆశ్రమానికీ హైస్కూలుకూ ఇచ్చేస్తాను. ఏమంటావు?" – అని ధనుంజయరావుగారు అడిగేసరికి – పార్వతమ్మ కళ్ళ నిండా వెలుగే నిండింది!

వరండాలో నుంచి ఇంకా అస్తమించని సూర్యుని కాంతి కళ్ళలో ప్రతిఫలించి – "నాది నాది" అనుకునే స్వార్థం నుంచి 'మనది' అనే సత్యాన్ని చూపించింది!!

## నీతి – లోకరీతి

తే. అందమైన మోము తనదు సొంతమైన గాని
దాని జూచి ముదము నందు నదియు బరులె
నీతి నాచరింపగ నాత్మతృప్తి తోడ
దాని యుపయోగమెపుడును బరుల గొఱకె

తే. నీతి నాచరింపగ నాత్మతృప్తితోడ
జగమున దరుగని యశము మిగులునెపుడు
యశమున కెపుడు జూడక నీతి గొఱకె
నీతి బాటించు నుత్తమ మానవుండు.

తే. నీతివలన మిగుల యశ మందనెంచి
గొప్పకార్యము లొనరింప జూచువారు
కర్తృభావములీడని మాధ్యమికులు
ఖ్యాతి కోసమే పనులొనరింతు రెపుడు

తే. నీతి బాటించుట గరినంపు బని గనుక
నీతి వలన గలుగు లాభమందజూచి
నీతి బరులకొదలి దా ఫలితమంద గోరు
యధములగువారి సంఖ్య నేడధికమాయె

ఆ.వె. శీఘ్రగతిని యాశల సఫలతను గోరి
బుద్ధియున్నగాని శుద్ధి మరచి
కుత్సితమైన దుగ్ధకు జొరవ యను బేర
బ్రగతి బ్రాకులాట ప్రబలమాయె.

– ప్రభాకర్

*New York, NY*

చిట్టికవిత 2

## శోషిల్లిన కల

వ్యర్థదృశ్య చిత్రీకరణలందు
ఓ స్వప్నమా! శోషిల్లబేకు, నీవు!
అదిగో! చెలియవచ్చెనింక,
.............. సేదదీరి, నవ్వు!

–పి. కుసుమకుమారి

*Hyderabad, AP*

# ఆంధ్ర వైభవం

వేదములచే కొనియాడబడిన భారత దేశము లో ఆంధ్రుల కు సముచితోన్నత స్థానం కలదు. స్వాతంత్ర వీర సావార్కారు భారత చరిత్ర లో 6 ఉత్తేజవ ంత వంతమయిన సంఘటనలు గురించి వ్రాస్తూ , హూణులను భారత దేశ సరిహద్దు ల నుంచి తరిమివేశిన , తెలుగు వాడయిన శ్రీ యశోవంతుడు ఆంధ్ర నుంచి పంజాబు వరకు తన జైత్ర యాత్ర సాగించాడని వివరించారు. విక్రమార్కుని ఓడించిన శాలివాహనుడు, మహమ్మదీయులను అరికట్టిన ప్రతాపరుద్రుడు, తిరిగి భారత వైభవం పునరుద్ధరించిన శ్రీ కృష్ణదేవరాయలు మనవారని మనం స్వగర్వంగా తలుచుకోవచ్చు.ఆనాడు కాని ఈ నాడు కాని మన ప్రాంతం పై ఎంత ఆదారాభిమానాలు ఉన్నా , చేయెత్తి తెలుగుకు జైకొట్టి నా , సంకుచిత భావాలకు, విభజన రాజకీయాలకు ఆంధ్రులు చోటివ్వలేదు. ఆంధ్రులు భారత సమగ్ర, సంపూర్ణ స్వరూపాని కే ,ఒకతట్టు తమ తెలుగు తనం నిలబెట్టుకుంటూ పాటుబడ్డారు. కింద ప్రక్కన ఉన్న ద్రవిడ మున్నేట్ర కజగం వలె విడిపోతామని వెర్రితలలు వేయలేదు.ఇది కూడా మన ఘనత అనే చెప్పుకోవచ్చు.

భారతీయ భాషలన్నిటిలో తెలుగు విజ్ఞాన శాస్త్ర భోధన కు చక్కగా అమరుతుందని జె.బి.హాల్డేన్ వివరించారు. తెలుగు లో జరిగిన కవితా పరిశ్రమ తెలియని ఆంధ్రుడు ఉండడు. తెలుగు వాడు పోతన భాగవతం లోఒక పద్యం ,ఒక పదం అయినా తెలియకుండా ఉన్నాడంటే వాడుదురదృష్టవంతుడని అనుకోవాలి. సంస్కృతం లో వ్యాస భగవానుని అనుకరిస్తున్నా, భక్తిపారవశ్యంలో పోతన వ్రాసిన భాగవతం ఆయన స్వంతరచన గానే వెలసింది.ఇక శ్రీ మహాభారతం తెలిగించడం కోసం జరిగిన పరిశ్రమ ,3 తరాలు పాటు ఇంకే భాష లోను జరుగ లేదు.గాసట బీసట గా ఉన్న తెలుగు సంస్కృతం తో సమంగా ఉన్నతికి ఎదిగింది. ఉభయ కావ్యాలు,రాఘవ పాండవీయం,ఇంకా రామయణ,భాగవత, భారత కథలు ను,మూడు కలపి ఒకే పదం ,ఒకే కావ్యంలో అర్ధం వచ్చే టట్లు రాఘవ ,యాదవ, పాండవీయాలు ఏర్పడ్డాయి.

ఈ విథంగా పరిశ్రమ చేసుందుకు కావలసిన తీరుబాటు,పోషణ,రక్షణ తమ సమాజంలో తెలుగు వారు నిలబెట్టి ,భారతీయ సంస్కృతి,సంప్రదాయలకు, స్వధర్మరక్షణ కు ఎంతో సేవ చేశమని కూడ మనం ఏ దేశమేగినా,ఎందు కాలి డి నా జాతి కీర్తి తెలుపు కోవచ్చు. రత్న గర్భ భారత దేశమయితే, ఆంధ్ర కౌస్తుభం. మన గోదావరి ప్రాంతం లోనే దొరికిన కోహినూరు వజ్రం ఈ నాటి కి లండన్ లో మిగిలిన, అన్యాక్రాంతమయిన సంపదలతోటి ప్రదర్శింప పడుతోంది.

కేవలం కూడబెట్టడం,తినడం కోసమే కాకుండా సంపాదన ,సముపార్జన కొంత అయినా పై విషయాలు గుర్తుచేసుకుంటూ తెలుగువారు ప్రవాసం లో కూడ సంస్థలు స్థాపించి తమ సంస్కృతి కి వినియోగించడం ముదావహం. ఈ ప్రాంతం లో ,దక్షిణ కాలిఫోర్నియా లో, మన తెలుగు సంఘం గత 25 ఏళ్ళు నుంచి పెదగడం మనకు సంతోషదాయకం.

గు.వెంకట చల్పపిళ్ళ
అధ్యక్షుడు, భారత మిత్రమండలి. అ.సం.రా.



# ఆర్జవజీవులు

వేమూరి వెంకటేశ్వరరావు

## 1

"అమ్మోయ్, నొప్పి" అంటూ పొత్తి కడుపు మీద చేతిని పక్కకి తోసేసింది తాయారమ్మ, "పచ్చి పుండులా ఉంది డాక్టర్ బాబూ"

అసంకల్ప ప్రతీకార చర్యలా నా చేతిని గభీమని వెనక్కి లాగేసేను. కాని పరీక్షని అర్థాంతరంగా ఇలా మధ్యలో ఆపేస్తే రోగ నిర్ణయం జరిగేదెలా?

"అమ్మా, మీరు ఒక్క క్షణం ఓపిక పట్టాలి" అని సముదాయించి, మరొక్క సారి పొత్తికడుపు కుడివైపు నెమ్మదిగా నొక్కి చూసేను. ఒక్క సారి కెవ్వుమని కేక వేసింది, ఏభయ్యో పడిలో పడుతూన్న తాయారమ్మ.

ఇక సందేహం లేదు. ఇది ఎపెండిసైటిస్. గాంధీ గారికి జైలులో ఎపెండిసైటిస్ రావడం వల్ల మన దేశంలో ఈ మాట వినని వాళ్లు అరుదు.

ఎపెండిక్స్ అంటే క్రిమిక. అయిటిస్ అంటే వాపు. కనుక ఎపెండిసైటిస్ అంటే క్రిమిక వాచడం అని అర్థం. మనం తిన్న ఆహారం చిన్న పేగులలో పూర్తిగా జీర్ణం అయిన తర్వాత పిప్పి పదార్థాలు పెద్ద పేగులలోకి ప్రవేశించే ముఖద్వారం దగ్గర ఉంటుంది క్రిమిక. చూడ్డానికి చిన్న వానపాములా ఉంటుంది. అప్పుడప్పుడు, అసంకల్పంగా, ఆంత్రోచ్ఛిష్టమయిన ఆహార ఉలూఖలాలు ఈ క్రిమిక దగ్గర చిక్కుకొంటే, ఈ క్రిమికకి చీము పట్టి వాచుతుంది. వెను వెంటనే శస్త్రచికిత్స చేసి, ఆ క్రిమికని కోసివెయ్యక పోతే ఆ క్రిమిక చితుకుతుంది. అది ప్రాణాపాయం. అందుకని సర్జన్‌కి కబురు పంపేను. ఆయన కూడా పరీక్ష చేసి, ఇది ఎపెండిసైటిస్ అని రూఢ చేస్తే, అప్పుడు ఆపరేషన్ చేస్తారు.

అమెరికాలో చాలా ఆసుపత్రులకి ఎమర్జెన్సీ గది అని ఒకటి ఉంటుంది. ప్రమాదం ముంచుకొస్తున్నాదని అనుమానం ఉన్న కేసులన్నీ ముందు ఈ ఎమర్జెన్సీ గదికి తీసుకొస్తారు. తుపాకి దెబ్బలకి, కత్తి పోట్లకి క్షతగాత్రులయిన వాళ్లూ, డ్రగ్గులని దుర్వినియోగం చేసి కొరివితో తల గోక్కున్న వాళ్లు, ఇలా రకరకాల ప్రజానీకంతో, చేపల బజారులా ఎప్పుడూ రద్దీగానే ఉంటుంది. రోగ నిర్ణయం చెయ్యగలిగినంత చేసి, చేతనయిన ప్రథమ చికిత్స చేసి, ఏ నైపుణ్యం ఉన్న వైద్యుడు అవసరమో నిర్ణయం చేసి, ఆ వైద్యుడిని పిలిపించడం మొదలయిన పనులతో ఎమర్జెన్సీ గదిలో సిబ్బంది ఇరవయి నాలుగు గంటలూ ఊపిరి తిరగని పనితో సతమతమవుతూ ఉంటారు.

ఆపరేషన్ అనగానే తాయారమ్మ, అవిడని ఆసుపత్రికి తీసికొని వచ్చిన కొడుకూ కొంచెం కంగారు పడ్డారు. భయపడ వలసిన అవసరం లేదనిన్నీ, ఇది రివాజుగా చేసే శస్త్ర ప్రక్రియే అనీ ధైర్యం చెప్పి అక్కడనుండి మరొక రోగిని చూడడానికి వెళదామని వెనక్కి తిరగబోతూ ఉంటే, నా తెల్లకోటు పట్టుకుని తాయారమ్మ వెనక్కి లాగింది.

"నాయన్నాయనవి కాదూ, అందాకా ఈ నొప్పి తగ్గడానికి ఏదయినా మాత్ర ఇయ్యి బాబూ" అని ప్రాధేయ పడుతూ బతిమాలింది.

"లేదమ్మా, సర్జన్ వచ్చి ఇది ఎపెండిసైటిస్ అని రూఢ చేసే వరకూ, మరే మందూ ఇవ్వడానికి వీలు లేదు. మందుతో నొప్పిని కప్పెడితే అసలు రోగం ఏమిటో తెలియక పోయే సావకాశం ఉంది. ఒక్క నిమిషం భరించండి" అని నచ్చ చెప్పి నర్సులు ఉండే బల్ల దగ్గరకి వెళ్లి, తాయారమ్మ ఛార్టుని మరొక్క సారి చదవడానికి వెళ్లేను.

ఇది అమెరికాలో నాకు తగిలిన తొలి తెలుగు కేసు. ఆంధ్రా మెడికల్ కాలేజీలో చదువు వెలగ బెట్టి, హవుస్ సర్జన్ అయిన తర్వాత, ఇ.సి.ఫ్.ఎమ్.జీ. పరీక్ష రాసేసి సరాసరి అమెరికా వచ్చేను. ఇన్నాళ్లకి తెలుగువాళ్లు తారస పడ్డారు. ఏదో మనవాళ్లే కదా అని మరికొంచెం పూనుకుని చూస్తున్నాను.

తాయారమ్మ టెంపరేచరు 101 డిగ్రీల మీద మరొక్క పిసరు ఉంది. తెల్ల కణాల లెక్క 19,000 దాటింది. ఆరోగ్యంగా ఉన్న వాళ్లకి ఈ లెక్క 4,300 కి10, 800 కి మధ్య ఉంటుంది. లెక్క 19, 000 అంటే తప్పకుండా ఒంట్లో ఎక్కడో సోకుడు, అంటే ఇన్ఫెక్షన్, పట్టి ఉండాలి. మెక్‌బర్నీ బిందువు (ఇది బొడ్డుకి, తుంటి ఎముకకి మధ్యస్థంగా, కుడివైపు పొత్తికడుపు మీద ఉండే ప్రదేశం) మెత్తగా ఉండి ముట్టుకోగానే మొర్రోమంటున్నాది తాయారమ్మ. పక్కనే ఉన్న ఆఫీసులో ఉన్న పుస్తకం తీసి మరొక సారి పేజీలు తిప్పి చూసేను. క్రిమిక వాచినప్పుడు, ఆ క్రిమిక వెళ్లి ఈ మెక్‌బర్నీ బిందువు ఉన్న స్థావరంలో పొత్తి కడుపు గోడకి ఉన్న నరాలని తాకుతుంది. అందుకే అక్కడ చెయ్యి పెట్టగానే కెవ్వుమని కేక వేసింది తాయారమ్మ. నేను చేసిన రోగ నిర్ణయం సరి అయినదే నని మనస్సులో మరొక సారి మననం చేసికొని, మళ్లా నర్సులుండే బల్ల దగ్గరకి వస్తూ ఉంటే నేను పంపిన కబురికి సమాధానంగా వచ్చినట్లున్నారు, ముగ్గురు సర్జన్లు తాయారమ్మ చుట్టూ మూగి పరీక్షిస్తున్నారు.

ఇంతలోనో ఇహలోనో, వీళ్లంతా తాయారమ్మని ఆపరేషన్ గదిలోకి తీసికెళతారు అని నేను అనుకుంటూ ఉండగానే సర్జికల్ రెసిడెంట్ నా వైపు వచ్చి, నా బుజం మీద చేత్తో తట్టి అన్నాడు.

"చూడు, రావూ, ఆవిడ పొట్ట పచ్చి పుండులా ఉన్న మాట నిజమే, ఆసుపత్రిలో వెంటనే చేర్పించాలి, నిజమే. కాని, ఆపరేషన్ మాత్రం అక్కర లేదోయ్".

నా ముఖకవళికలని గమనించి, నేనెక్కడ బాధ పడతానో అని కాబోలు, "అహా, నువ్వు పరీక్ష చేసినప్పటికీ, ఇప్పటికీ, లక్షణాలలో మార్పు వచ్చి ఉండొచ్చులే. నేను చూసే వేళకి నొప్పి పొట్టకి ఎడం పక్కని, మరీ పొత్తి కడుపు దగ్గర కాకుండా, బొడ్డుకి కొంచెం మీదని వస్తోంది. విరోచనాలు కూడ అవుతున్నాయని చెప్పింది. ఇది ఎపెండసైటిస్ మాత్రం కాదోయ్. ఇది ఎంటెరయిటిస్."

ఎంట్రెయిల్స్ అంటే చిన్న పేగులు. ఎంటెరయిటిస్ అంటే చిన్న పేగుల వాపు. ఈ వాపుని తెలుగులో ఆంత్రశోఫ అంటారు. నేను అనుకున్నట్టు, ఎపెండసైటిస్ కాదనేసరికి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో స్వర్ణపతకం గెలుచుకున్న నా అహం కొద్దిగా దెబ్బ తింది. ఎపెండసైటిస్ అని నేను రోగనిర్ణయం చేసినప్పుడు కడుపులో ఏది వాచిందో కచ్చితంగా చెబుతున్నాను. కాని ఎంటెరయిటిస్ అంటే వాపు పేగులలో ఎక్కడయినా కావచ్చు. మీది ఏ ఊరంటే, గోదావరి జిల్లా అన్నట్లుంది వరస. మరీ నేనంత తెలివి తక్కువ వాడ్ని కానని నిరూపించుకుందికా అన్నట్లు,

"ఎంటెరయిటిస్ అంటే వాపు ఎక్కడయినా కావచ్చు, అది రోగ నిర్ణయం ఎలా అవుతుంది?" అని మాట నమిలేను.

"ప్రస్తుతానికి అంతకంటె నేనూ ఏదీ చెప్పలేనోయ్. తెల్ల కణాల లెక్క మరీ అంత ఎక్కువగా ఉండడం మంచి లక్షణం కాదు. ఆసుపత్రిలో తప్పకుండా చేర్పించి మన పర్యవేక్షణలో ఉంచాలి. కాని కత్తికోత అక్కరలేదు." అని చెప్పి రెసిడెంటు అక్కడనుండి జరజరా మరొక కేసుని చూడడానికి వెళ్లి పోయాడు.

చేసేది, చెయ్యగలిగేది ఏదీ లేక, తెల్లకోటు ఒక సారి సర్దుకొని, మనస్సులోని భావాన్ని బయటకు వెళ్లగక్కకుండా గంభీరంగా ముఖం పెట్టి, మరొక సారి పరీక్ష చేసే నెపంతో తాయారమ్మ దగ్గరకి వెళ్లి,

"ఇప్పుడు నొప్పి ఎలా ఉంది?" అని అడిగి, "తాయారమ్మగారూ, మరేం భయపడకండి. ఒక మంచి వార్త, ఒక చెడ్డ వార్త. మంచి వార్త ఏమిటంటే, మూడొంతులు ఆపరేషన్ అక్కరలేదని పెద్ద డాక్టరుగారు చెబుతున్నారు.  చెడ్డ వార్త ఏమిటంటే, మీ జబ్బు ఏమిటో అంతూ, పై తెలియడం లేదు. మీరు నొప్పి, నొప్పి అని అరవకుండా కొంచెం కుదురుగా కొన్ని ప్రశ్నలకి సమాధానాలు చెబితే, మీ బాధ తగ్గించడానికి ప్రయత్నం చేస్తాను."

తన పొట్ట మీద తన చేత్తో తనే నొక్కుకుని, "అబ్బే, ఇప్పుడు అంత నొప్పిగా లేనే లేదు. అడుగు నాయనా చెబుతాను" అంది తాయారమ్మ.

కడుపులో వికారం, విరోచనాలు, వాంతులు, ఇవన్నీ క్రిమికశోఫ లక్షణాలే. అందువల్ల ఎపెండసైటిస్ రోగ నిర్ణయం అంత అనాయాసంగా జరిగే పనికాదు. అంతేకాదు. మూత్రపిండాలకి గాని పిత్తాశయానికి కాని రోగం వచ్చినా, ఇంకా మరెన్నో కారణాలవల్ల ఎపెండసైటిస్ లక్షణాలు పొడచూపే సావకాశం ఉంది. అందుకని తాయారమ్మగారిని మరొక కోణం నుండి పరీక్షించడం మొదలుపెట్టేను.

"అప్పుడప్పుడు ఉబ్బసం వస్తూ ఉంటుందని చెప్పేరు కదా, మందులు ఏమయినా తీసికొంటున్నారా?"

"ప్రొవెన్టిల్ ఇన్‌హేలర్ వాడుతోందండి. మరీ ఎక్కువగా వస్తే అప్పుడప్పుడు స్టీరాయిడ్ మాత్రలు వేసికొంటోందండి" తల్లి తరఫున కొడుకు సమాధానం చెప్పేడు.

ఉబ్బసం ఉన్నవాళ్లకి వ్యాధి విజృంభించినప్పుడల్లా ఎగఊపిరి వస్తుంది. దీనికి కారణం ఏమిటంటే ఊపిరితిత్తులలో ఉండే శ్వాసనాళికలలోని గాలిదారులు ముకుళించుకు పోవడమే. ఇలా ఇరుకయిపోయిన మార్గాలని విప్పారించడానికి ఇన్‌హేలర్ రామబాణంలా పనిచేస్తుంది. ఇన్‌హేలర్ అంటే మరేమీ కాదు. చిన్న గొట్టంలా ఉంటుంది. అది నోట్లో పెట్టుకుని గట్టిగా లోపలికి పీల్చితే, గొట్టంలో ఉన్న ప్రొవెన్టిల్ అనే మందు ఛాతీలోకి వెళుతుంది. అప్పుడు గురక ఉపశమించి, గాలి పీల్చడం కొంచెం తేలిక అవుతుంది.

ఇక స్టీరాయిడ్ సంగతి. స్టీరాయిడ్‌ని తెలుగులో ఘృతార్ధం అంటారు. అంటే నేతిని పోలిన కొవ్వు పదార్ధం అని అర్ధం. ఇదొక రసాయనం. దీని గొప్పతనం ఏమిటంటే ఇది వాపుని కలగజేసే పదార్ధాల ఉత్పత్తిని ఆపుతుంది. కనుక స్టీరాయిడ్ల సహాయంతో రకరకాల వాపులని, అరికట్ట వచ్చు. కాని అత్యవసర పరిస్థితులలో తప్ప స్టీరాయిడ్లని అతిగా వాడడం మంచిది కాదు. స్టీరాయిడ్లకి అలవాటు పడ్డ శరీరం రోగాలని ఎదిరించి పోరాడలేదు. అప్పుడు మొదటికే మోసం కదా. అందుకని రోగం విజృంభించినప్పుడు మాత్రం ఈ ఘృతార్ధాలని వాడి, దైనందిన అవసరాలకి ఇన్‌హేలర్ వాడతారు.

"అంతేనా? ఇంకేమయినా మందులు వాడుతున్నారా?"

"ఆమధ్య బ్రాంకైటిస్‌కని ఏంటీబయాటిక్స్ వాడమంటే వాడేమండి." తాయారమ్మ తనయుడు చెప్పేడు.

"ఆ విషయం ఇంతవరకు చెప్పలేదేమి?" నేను చేసిన తప్పు రోగనిర్ణయానికి రోగిదే బాధ్యత అని అని అర్ధం స్ఫురించేలా ధ్వనించిందా ప్రశ్న. "ఆ ఏంటీబయాటిక్స్ పేరేమిటో తెలుసా?"

"పేరు జ్ఞాపకం రావడం లేదండి. తెల్లగా ఉన్నాయండి. పెద్ద పెద్ద మాత్రలు."

"దాని పేరు బేక్ట్రిమ్ అయి ఉండవచ్చా?"

"అవునండి. అదేనండి. మీరు అనగానే గుర్తుకొచ్చింది"

"విరోచనాలు ఎప్పుడు మొదలయాయి?"

"నిన్ననండి. ఈరోజు బాగా ఎక్కువయాయండి."

"నీళ్ల విరోచనాలా? రక్తం పడుతోందా?"

"టుర్రునీళ్లు నాయనా. బిరడా తీసేసిన సీసా అనుకో" తాయారమ్మే చెప్పింది.

నా మనస్సులో గభీమని ఒక ఆలోచన మెరిసింది. కాని ఇందాకటిలా తొందర పడి తప్పుచేస్తే మరి ముఖం చెల్లదు. అందుకనీ, ఎందుకేనా మంచిదని మరో రెండు ప్రశ్నలు వేసేను.

"ఈ మధ్య కాని విదేశాలలో ప్రయాణం చేసి వచ్చేరా?"

"లేదు నాయనా"

"ఇండియాలో మీది ఏ ఊరు?"

"మొగల్తుర్రు. కాని మా వారితో కలసి చిన్నతనంలోనే ఈ దేశం వచ్చేసేను. అప్పటికి పద్దెనిమిదేళ్లు కూడా కడతేరా నిండలేదు. మా అబ్బాయి," కొడుకుని చూపిస్తూ, "ఈ దేశంలోనే పుట్టేడు......"

తాయారమ్మ ఇంకా ఏదో చెబుతూనే ఉంది. నేను ఆ మాటలు పూర్తి కాకుండానే చకచకా సర్జికల్ రెసిడెంటు దగ్గరకి వెళ్లేను.

"తాయారమ్మ రెండు వారాల క్రితం బేక్ట్రిన్ వాడిందట. ఆ విషయం మీకు చెప్పిందా?"

బుర్ర వంచుకుని ఏదో రాసుకుంటూన్న రెసిడెంటు బుర్ర ఎత్తకుండానే, "నేనూ అదే అనుకుంటున్నాను" అన్నాడు.

"అలాగా! అయితే తాయారమ్మకి వచ్చినది సూడో మెంబ్రేనస్ కోలయిటిస్ అని మీకూ అనుమానంగా ఉందా?"

"ఊహూ. ఆ అవకాశం ఉంది. పరీక్ష చేసి చూడండి"

సూడో మెంబ్రేనస్ కోలయిటిస్ ఒక మొండి రోగం. పెనిసిలిన్, ఏంపిసిలిన్, కీఫ్లెక్స్, మొదలయిన ఏంటీబయాటిక్కులని విచక్షణ లేకుండా విచ్చలవిడిగా వాడేస్తే వచ్చే ప్రమాదానికి ఈ సూడో మెంబ్రేనస్ కోలయిటిస్ ఒక ఉదాహరణ.

ఏంటీబయాటిక్కులు వాడకం వల్ల మంచితో పాటు కొంచెం చెడు కూడా జరుగుతుంది. ఇదేమిటో సోదాహరణంగా వివరిస్తాను. సావధానంగా వినండి. "ఏంటీబయాటిక్స్" అంటే ప్రాణాంతకులు లేదా ప్రాణం తీసేవి అని అక్షరాలా అర్థం. పొలంలో కలుపు మొక్కలని చంపడానికి మందు జల్లితే కలుపు మొక్కలతో పాటు పైరు మొక్కలు కూడ చచ్చిపోయే ప్రమాదం ఎలా ఉందో అలాగే, ఈ ఏంటీబయాటిక్కులని నిర్లక్ష్యంగా వాడితే ఇవి రోగాలని కలుగజేసే సూక్ష్మజీవులని చంపడమే కాకుండా శరీరానికి ఉపయోగ పడే సూక్ష్మజీవులని కూడ హతమార్చుతాయి. ఈ మందులని, అత్యవసరం కాని పరిస్థితులలో వైద్యులు విచ్చలవిడిగా వాడడం మొదలు పెడితే శరీరానికి హాని చేసే సూక్ష్మజీవులు వీటికి అలవాటు పడిపోయి క్రమేపీ ఆ మందుకి లొంగడం మానేస్తాయి. అది మరీ ప్రమాదం.

అలాగని తప్పంతా వైద్యులమీదకి తోసెయ్యడమూ న్యాయం కాదు. అవసరమని వైద్యుడు నిశ్చయించినప్పుడు, వైద్యుడు చెప్పినంత కాలం, మోతాదుని తు. చ. తప్పకుండా వాడాలి. మందు వేసికొన్న మూడు రోజులలోనే గుణం కనిపించినా సరే మందంతా వైద్యుడు చెప్పిన ప్రకారం వాడెయ్యాలి. అలా వాడక పోతే ఇంకా ప్రమాదం. ఎందుకంటే, మన శరీరంలో ఉన్న సూక్ష్మజీవులలో కొంచెం అర్భకంగా ఉన్నవి మందు ధాటికి ముందు చచ్చి పోయి, కొంచెం గుణం కనిపించినట్లు అనిపిస్తుంది. అప్పుడు మందు వేసికొనడం ఆపేసేమంటే, దృఢంగా ఉన్న సూక్ష్మజీవులు చావవు సరికదా ఈ మందుకి అలవాటు పడిపోయి, ఇంకా దృఢంగా ఉన్న పిల్లలని కంటాయి. అలా బలం పుంజుకున్న సూక్ష్మజీవులు ఒక శరీరంలోనుండి మరొక శరీరంలోకి వెళ్లినప్పుడు, రోగనిర్ణయం చేసి మందు వేసే లోగా రోగి ప్రాణం పోవచ్చు.

ఈ మధ్య మరొక విచిత్రం జరిగింది. ఏంటీబయాటిక్కులకి అలవాటు పడిపోవడమే కాదు. ఒక రకం సూక్ష్మజీవులు మనం ఇచ్చిన మందునే ఆహారంగా మార్చేసుకుంటున్నాయిట. ఇదే నిజమయితే మానవజాతి మనుగడకే ముప్పు. ఇదే నిజమయితే మానవ జాతిలో ముసలం పుట్టినట్లే. మన పుట్టి మునిగినట్లే.

మరొక సంగతి. మన పెద్ద పేగులలో ఎల్లప్పుడూ ఒక రకమయిన సూక్ష్మజీవులు ఉంటాయి. ఇవి మనకి హాని చెయ్యవు సరికదా, ఉపకారమే చేస్తాయి. మనం మందు రూపంలో వేసుకొన్న ఏంటీబయాటిక్‌లు ఈ సూక్ష్మజీవుల పాలిట కూడ యములాళ్లలా పని చేస్తాయి. మనకి ఉపకారం చేసే సూక్ష్మజీవులు ఇలా చచ్చి పోగానే, వాటి స్థానంలో ఆషాఢభూతిలా మరొక జాతి సూక్ష్మజీవులు చేరడానికి అవకాశం కలుగుతుంది. ఈ ఆషాఢభూతుల జాతికి చెందిన ఒకదానిని క్లోస్ట్రీడియమ్ డిఫిసిల్ అన్న పేరుతో పిలుస్తారు. ఈ క్లోస్ట్రీడియమ్ డిఫిసిల్ మనం తిన్న ఆహారంలో వాటా పుచ్చుకొని, తిన్న ఇంటి వాసాలని లెక్క పెట్టినట్లు, ఒక విషపదార్థాన్ని విసర్జిస్తాయి. ఈ విషపదార్థపు ప్రభావంలో మన పేగుల లోపలి పొర చివికి పోతుంది. ఆ చివికి పోయిన చోట మరొక దొంగ పొర పెరుగుతుంది. ఈ దొంగ పొరనే ఇంగ్లీషులో సూడో మెంబ్రేన్ అంటారు. కోలైటిస్ అంటే పేగు వాపు. కనుక సూడో మెంబ్రేనస్ కోలయిటిస్ అంటే దొంగపొర వల్ల పేగు వాచడం.

తమాషా ఏమిటంటే, అశ్రద్ధగా ఏంటీబయాటిక్కులని వాడడం వల్ల సంక్రమించిన ఈ సూడో మెంబ్రేనస్ కోలయిటిస్‌కి కారణభూతమయిన క్లోస్ట్రీడియమ్ డిఫిసిల్‌ని చంపాలంటే ఫ్లేజిల్ అన్న వ్యాపారనామంతో పిలవబడే వేంకోమయిసిన్ లాంటి ఏంటీ బయాటిక్‌ని వాడాలి. తీస్తే మంట, తియ్యక పోతే తంట అంటారే అలాగ, ఈ ఏంటీబయాటిక్‌లని వాడితే ఒక చిక్కు, వాడక పోతే మరొక చిక్కు.

ఏమయితేనేమి, తాయారమ్మగారిని పట్టుకుని పీడిస్తున్న రుగ్మత ఏమిటో కొంచెం అర్థం అయింది. కనీసం అయిందని అనుకుంటున్నాను. అందుకని నర్సు దగ్గరకి వెళ్లి తాయారమ్మని ఆసుపత్రిలో చేర్పించమని సిఫారసు చేసి, ఆవిడ మలం పరీక్షించమనీ, వెంటనే ఫ్లేజిల్ ఇవ్వమనీ ఉత్తర్వు జారీ చేసి, "అమ్మయ్య, నెగ్గేమురా బాబూ" అనుకుంటూ అని ఒక సారి గట్టిగా గాలి పీల్చుకుని ఇంటి ముఖం పట్టేను.

## 2

ముందు రోజు అలసట నుండి మర్నాటికి తేరుకున్నాను. ఫ్లేజిల్ ప్రభావానికి తాయారమ్మ కూడా తేరుకునే ఉంటుందన్న ధీమాతో ఆసుపత్రిలో అడుగు పెట్టేను. తలుపు తెరచి లోపలికి అడుగు పెట్టేనో లేదో, తాయారమ్మ కొడుకు తగులుకున్నాడు.

"డాక్టర్, అమ్మకి రాత్రల్లా కంటి మీద కునుకు లేదంటే నమ్మండి. ఎడ తెరిపి లేకుండా అలా ధారాపాతంగా విరేచనాలు అవుతూనే ఉన్నాయి."

పుండు మీద కారం చల్లినట్లు, తాయారమ్మ ఇంకా ఎమర్జెన్సీ వార్డులోని వరండాలోనే ఉంది. మేడ మీద గది ఇంకా ఖాళీ అవలేదుట. నాకు జాలి వేసింది. రాత్రి ఏమేమి మందులు ఇచ్చేరో ఒకసారి సింహావలోకనం చేసి చూసేను. నా ఉత్తర్వు ప్రకారం క్లోస్ట్రిడియమ్ డిఫిసిల్‌ని చంపడానికి ఫ్లేజీల్ అనే ఏంటీ బయాటిక్‌ని ఇవ్వడం మాత్రం ఇచ్చేరు. కాని రక్త ప్రవాహంలోకి తిన్నగా వెళ్లేలా సూదితో మందుని ఎక్కించేరు. పేగులలో ఉన్న సూక్ష్మజీవులని చంపడానికి మందుని నోటి ద్వారా ఇస్తే బాగుండేది కదా అని నైట్ డ్యూటీలో ఉన్న నరసమ్మలతో అంటే, "అలాగే డాక్టర్" అన్నారు వాళ్లు. మనం ఇంకొకళ్లకి పనులు పురమాయించినప్పుడు, సందర్భానికి ఆస్కారం లేకుండా చెప్పకపోతే, మనం అనుకునేది ఒకటి, వాళ్లు చేసేది ఒకటి. వైద్యుడిగా మొదలు పెడుతూన్న నా జీవితంలో మరో పాఠం నేర్చుకున్నాను.

"కొంచెం అవిడ బాధ ఉపశమించేలా చూడండి. ఏ కేవోపెక్టేటో, ఇమ్మోడియమ్ లాంటిది ఏదయినా ఇచ్చి దయచేసి ఆవిడ విరేచనాలని కొంచెం అదుపులో పెట్టండి." అని మరొకసారి అ నరసమ్మలతో చెప్పి, చెయ్యగలిగిందంతా చేస్తున్నామని తాయారమ్మ కొడుకుని సముదాయించి, నా పనులలో నేను మునిగి పోయాను.

జబ్బుకి కీలకమయిన కారణం తెలిసికోకుండా, బయటకి కనిపించే లక్షణాలని బట్టి వైద్యం చేస్తే ఇలాగే గుడ్డి గుర్రపు తాపులా ఉంటుంది. పలికితే పలుకుతుంది. లేక పోతే పేషెంటు హరీ మనిపోవచ్చు.

మర్నాడు ఉదయమే తాయారమ్మ పక్క పక్కకి చేరుకున్నాను. కనీసం ఈ రోజు వార్డులో పరుపు దొరికింది. విరోచనాల ఉధృతం కొద్దిగా తగ్గిందని విన్నాను. కాని మనిషి ముఖం మాత్రం తేట పడ లేదు.

"రాత్రి కంటి మీద రెప్ప వాల లేదంటే నమ్మ బాబూ" అని మొర పెట్టుకుంది తాయారమ్మ.

ఈవిడకి వచ్చిన మహామారి రోగం ఏమిటో అంతూ, పై తెలియడం లేదు. మలం పరీక్షకి పంపేను కదా. ఆ కోణం ఎలా ఉందో చూద్దామని లేబుకి వెళ్లేను.

"డాక్టర్, ఈ స్లయిడుని మీరు ఒక సారి చూడాలి, ఇలా రాండి" అని టెక్నీషియన్ కేకేస్తే ఏమిటా అని అటు వెళ్లేను. మైక్రోస్కోపులోకి తొంగి చూస్తూన్న టెక్నీషియన్ పక్కకి తప్పుకొని

"స్ట్రాంజిలాయిడ్లు. చూడండి" అని నన్ను కూడా చూడమని కొంచెం చోటు ఇచ్చేడు.

కళ్లజోడు సవరించుకొని, నాకు బాగా కనబడేలా కొంచెం ఫోకస్ ఇటూ అటూ సర్ది, "ఎవరయ్యా ఈ పేషెంటు?" అని ఆశ్చర్యపోతూ అడిగేను.

"మరెవరో అయితే మిమ్మల్నెందుకు చూడమంటానండి. మీ పేషెంటే. టాయారమ్మ" అంటూ తకారోచ్చారణ దోషంతో బాధ పడుతూన్న టెక్నీషియన్ చెబుతూ ఉంటే నమ్మలేక పోయాను. స్లయిడు మీద, మెలికలు తిరిగిన వాన పాముల్లా, డజన్ల కొద్దీ ఉన్నాయి, స్ట్రాంజిలాయిడ్లు.

## 3

స్ట్రాంజిలాయిడ్స్ స్టెర్‌కొరాలిస్ అన్న నోరు నిండిపోయే పేరు గల ఆసామీ నిజానికి ఒక మిల్లీమీటరు పాటి పొడుగుండే చిన్న పురుగు. సూక్ష్మజీవుల కంటె కొంచెం పెద్దగా ఉండే వీటిని సూక్ష్మంగా స్ట్రాంజిలాయిడ్లు అన్న ముద్దు పేరుతో పిలవడం కద్దు. ఈ రకం పురుగులని ఇంగ్లీషులో పేరసైట్లు అంటారు. "పేరసైటు" అంటే మరొకరి మీద ఆధారపడి బతికే జీవి అని అర్థం. ఒక విధంగా చూస్తే నల్లులు, పేలు, బేక్టీరియా, వైరసులు, వగైరాలన్నీ పేరసైట్లే. ముళ్లపూడి వెంకటరమణ సృష్టించిన అప్పారావు కూడా ఒక పేరసైటే. కానీ వైద్య పరిభాషలో పేరసైటు అన్న మాట వాడినప్పుడు అవి వైరసుల కంటె, బేక్టీరియా కంటె పెద్దవనిన్నీ, నల్లులు, పేలు వగైరాల కంటె చిన్నవి అయిన క్రిములు అని అర్థం చేసికోవాలి. మన కడుపులో ఉండే రకరకాల పురుగులు పేరసైట్లే. వీటిని తెలుగులో పరభాగ్యోపజీవి; పరాన్నభుక్కు; పరభుక్కు; పరాన్నజీవి; ఆర్జవజీవి అని రకరకాల పేర్లతో పిలవచ్చు. సర్వసాధారణంగా ఉష్ణ మండలాలలో ఉండే ప్రజలకి ఈ ఆర్జవజీవి తగులుకుంటుంది. ఈ పురుగు పట్టడం అంటే పేగులలో తిష్టవేసికొని ఉంటుందన్న మాట.

అసలు ఈ ఆర్జవజీవులు మనిషి శరీరంలో ప్రవేశించడమే ఒక వింత ప్రక్రియ. ఇవి మట్టిలో ఉండే సూక్ష్మమయిన జీవులు. కాని మట్టిలో ఉన్నన్నాళ్లూ ఇవి డింభాలు గానే ఉంటాయి. ఈ రకం పురుగులలో బోదకాలుని కలుగజేసే ఫైలేరిఫారం డింభాలు ఒక జాతివి. పాదరక్షలు లేకుండా మట్టిలోనూ, నీళ్లలోనూ పనిచేసే వాళ్ల చర్మాన్ని దొలుచుకుని ఇవి శరీరంలోకి, అక్కడ నుండి రక్త ప్రవాహంలోకి ప్రవేశిస్తాయి. రక్తంలోంచి ఊపిరితిత్తులలోకి చేరతాయి. అక్కడనుండి అవి మన శ్వాసనాళికలోకి పాకురుకుని వస్తాయి. దగ్గినప్పుడు అవి నోట్లోకి వచ్చి, మింగినప్పుడు కడుపులోకి, అక్కడనుండి పేగులలోకి చేరుకుంటాయి. చిన్న పేగులలో జీర్ణమయిన ఆహారాన్ని కొంతవరకు తస్కరించి అవి డింభక దశని వదలి, పెరిగి, పెద్దయి గుడ్లు పెడతాయి. ఈ గుడ్లు డింభములుగా మారి, మన మలవిసర్జనతో బయటకి వచ్చి మళ్లా మట్టిలో కలుస్తాయి. అక్కడనుండి మళ్లా మనిషి శరీరంలో ప్రవేశించడం మొదలుకొని మళ్లా ఈ తతంగం మొదలవుతుంది. అదీ ఈ ఆర్జవజీవుల జీవిత చక్రం, జాతక చక్రమూను.

చెప్పడానికలా ఉన్నా వీటి కథ వినడానికి అసహ్యంగా లేదూ? శుచి, శుభ్రత లేని దేశాలలోనూ, బహిరంగ పాంశుధ్యం పూజ్యమయిన దేశాలలోనూ ఈ ఆర్జవజీవులదే రాజ్యం. ఎక్కడ పెడితే అక్కడ మలమూత్రాదులు విసర్జించడం, ఆ మట్టితో

కల్మషమయిన బురద నీటిలో పాదాలకి రక్షణ లేకుండా నడవడం మొదలయిన పనులు చేస్తూ ఉంటే ఈ ఆర్జవజీవి మన చర్మాన్ని సునాయాసంగా దొలుచుకొని శరీరంలో ప్రవేశించ గలదు. ఇలాంటి ప్రమాదాలని ఊహించే కాబోలు మనవాళ్లు మడి అనీ, ఆచారం అనీ, ఆడవాళ్లు చెమ్మలో మసిలే అవకాశం ఎక్కువ ఉంది కనుక వాళ్ల పాదాలకి పసుపు రాసుకోవాలనీ ఏవేవో నిబంధనలు పెట్టి శుచీ శుభ్రం మనకి అలవాటు చేసేరు.

స్టాంజిలాయిడ్లు అన్ని ఆర్జవజీవుల వంటివీ కాదు. వీటికి కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి. ఇవి వాటి అభ్యాగతి శరీరం వదలి పెట్టకుండానే పేగులని దొలుచుకొని, తిన్నగా రక్త ప్రవాహంలో ప్రవేశించగలవు. అలా ప్రవేశిస్తాయి కూడ. అంటే ఏమిటన్నమాట. ఒక సారి శరీరంలో ప్రవేశించేయంటే, ఏళ్ల తరబడి అవి అలా రక్తంలోంచి ఊపిరితిత్తులలోకి, అక్కడనుండి కడుపులోకి, అక్కడనుండి రక్తంలోకి,..... అలా పచార్లు చేస్తూ ఉంటాయి.

స్టాంజిలాయిడ్లకి మరొక లక్షణం ఉంది. ఇవి ఊపిరితిత్తుల నుండి శ్వాస నాళికలోకి ప్రవేశించి, అక్కడనుండి కడుపులోకి వెళ్లే సమయంలో ఇవి శ్వాస నాళికని వాచేటట్లు చేస్తాయి. ఆ వాపు వల్ల దగ్గు, ఆయాసం, ఎగ ఊపిరి వస్తాయి. ఇవి చూస్తూ ఉంటే ఉబ్బసం లక్షణాలలాగే ఉంటాయి. తేడాని పసికట్టడం చాలా కష్టం.

అభ్యాగతికి జబ్బు చేసినా, లేకపోతే పోషణ సరిగ్గా లేక పోయినా, మరే కారణం వల్లయినా మనిషి నీరసించినా కడుపులో ఉండే స్టాంజిలాయిడ్ల జనాభా పెరుగుతుంది. అప్పుడు చిన్న జ్వరం, విపరీతమయిన కడుపునొప్పి, విరేచనాలు వచ్చి ఎపెండిసైటిస్ లక్షణాలు పొడచూపుతాయి. ఇదే లక్షణాలతో తాయారమ్మ ఎమర్జెన్సీ వార్డులో చేరింది.

ఉబ్బసం లక్షణాలని అదుపులో పెట్టడానికని ఘృతార్ధాలని (స్టీరాయిడ్లని) వాడితే, ఆ స్టీరాయిడ్ల ప్రభావానికి స్టాంజిలాయిడ్లు దినదిన ప్రవర్ధమానంగా పెరిగి వృద్ధి పొందుతాయి. తాయారమ్మగారికి ఉబ్బసం వచ్చినప్పుడల్లా వాడిన స్టీరాయిడ్‌ల ధర్మమా అని, ఆవిడ కడుపులో ఉన్న స్టాంజిలాయిడ్లు అల్లారు ముద్దుగా పెరుగుతూ వచ్చేయి. కొసకి కొంప ముంచేయి.

అసలు సంగతి అర్థం అవగానే చికిత్స చిటికెలమీద చెయ్యవచ్చు. తాయారమ్మ శరీరంలో ఏండ్ల తరబడి తిష్ట వేసికొని ఉన్న స్టాంజిలాయిడ్ల మీద రాంభాణంలా పనిచేసే మందు ఒకటి ఉంది. దాని పేరు థయోబెండజోల్.

మర్నాడు ఉదయమే థయోబెండజోల్ ఇద్దామని నేను తాయారమ్మగారి గదిలోకి వెళ్లేను. సామానంతా సర్దేసుకుని అసుపత్రి గదిని ఖాళీ చేయడానికి సిద్ధంగా ఉన్న తాయారమ్మని చూడగానే ఆశ్చర్యపడ్డాను.

"ఇంత బతుకూ బతికి ఇంటి వెనక్కాల చచ్చి నట్లు ఇదేమిటి బాబూ. రాత్రినుండి చూస్తున్నాను, కుష్ఠు రోగిని చూసినట్లు చూస్తున్నారు ఈ నర్సులు. నిప్పుని నీళ్లతో కడిగే ఆచారవంతుల ఇంట్లో పుట్టి పెరిగేను. ఆ ముదనష్టపు వైనా వాడు వచ్చి నా ఒళ్లంతా పురుగులు పట్టిపోయిందని చెబుతాడా. పైపెచ్చు, అందరూ ముక్కులకి, మూతులకి తెరలు వేసికొని ఏదో అంటు రోగిని చూసినట్లు చూస్తారా...."

నిస్పందేహంగా తాయారమ్మ అహం దెబ్బ తిన్నాది.

"మీరలా బాధ పడకండి. వైద్యం అర్థం కాని కుర్రకారు ఉద్యోగులు వాళ్లంతా" అని ధర్మరాజు చెప్పిన అబద్ధం లాంటి అబద్ధాన్ని ఒకటి చెప్పి, "పడిశం పట్టిన రోగిని చూసి పది బారలుపరిగెత్తే రకాలు వీళ్లంతా. చెరువు మీద అలిగి ఎవరో...." విరోచనాలతో బాధ పడుతూన్న పెద్ద ముత్తయిదువ ముందు వాడ తగిన సామెత కాదని, నాలుక కరుచుకొని మధ్యలోనే మాట ఆపీసేను. తాయారమ్మ గారు అర్థం చేసుకుంది.

ఒక మోతాదు మందిచ్చేను. ఏండ్ల తరబడి ఉన్న రోగం ఒక్క మోతాదుతో పొమ్మంటే పోతుందా? మళ్లా మళ్లా మల పరీక్ష చేయించుకొని మరో రెండు మోతాదులు మందు వేసికోవాలని చెప్పి ఆవిడని ఆసుపత్రి నుండి విడుదల చేయించేను.

ఆరోగ్యంగా ఉన్న సమయంలో చూసుంటే తాయారమ్మ అందగత్తే అయివుంటుందని అనుకున్నాను. నలభయి ఏండ్ల క్రితం పట్టు పావడా వేసికొని కాళ్లకి పారాణి రాసుకొని, శ్రావణ మంగళవారం పేరంటానికి వర్షంలో తడుస్తూ, మొగల్తుర్రు బురదలో నడుస్తూన్న చిన్న తాయారుని ఊహించుకుంటున్నాను, ఆవిడ వెళుతూన్న వేపే చూస్తూ. స్టాంజిలాయిడ్ల వంటి క్రిముల బారినుండి రక్షించడానికే నేమో పాదాలకి పసుపూ, పారాణీ రాసుకోవాలని మన వాళ్లు ఒక ఆచారాన్ని ప్రవేశపెట్టేరు. ఏమో, నాకు తెలియదు....

"డాక్టర్ రావ్, ఎమర్జెన్సీ" అని ఆసుపత్రిలోని లవుడ్ స్పీకర్ మీద పిలుపు వచ్చే సరికి ఈ లోకంలోకి వచ్చి పడ్డాను. మరో రోజు. మరో కేసు. (టోనీ డేవార్ రాసిన ట్రయంఫ్ బై ట్రెచరీ అన్న కథ దీనికి ఆధారం)

పశ్చిమ జర్మనీలో తయారైన ఒక వెంట్రుక వాసి పరికరాన్ని. అభిప్రాయం నిమిత్తం అన్ని దేశాలకు పంపించి, ఎవరికి తోచి నది వారిని రాయమన్నారట. బ్రిటిషర్లు దానికి ఒక నట్టు తయారు చేశారు. అమెరికనులు దానికి ఒక బాక్సు తయారుచేశారు. ఫ్రెంచివారు దాని సౌందర్యం అభివర్ణించారు. జపాన్‌వారు 'మేడ్ ఇన్ జపాన్' అని అలాంటిదే చేసి పంపారట.

—అమ్మాజీ, దుబెయ్

BURGDORFF
REALTORS
MOUNTAIN LAKES/PARSIPPANY OFFICE

TRIVENI GURIKAR, CRS, GRI
REALTOR®/BROKER SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990, 92, 93

101 ROUTE 46 WEST ■ MOUNTAIN LAKES, NJ 07046
(201) 335-2698 Fax (201) 335-9832

**Matrimonials............................................September 1995**

**F95087102:** Telugu parents invite alliance from broad minded professionally qualified candidates for their daughter, raised and educated in India upto MBBS, thereafter MD in USA, citizen, practicing, 31, 5'4", slim, good looking, innocent divorcee with a child, caste no bar, Reply with biodata to P.O. Box 360705, Strongsville, OH 44136-0012.

**M95085402:** Parents invite correspondence for Engineer son, 26, 5'8", citizen, employed in a fortune 100 company, born in US from professional girls. Caste no bar. Parents, PhDs, continuousUS residents since 1965. Please reply to 7477 Greenfarms Dr. Cincinnati, OH 45224. Ph: (513) 729-1430


**M95095501:** Brother invites matrimonial correspondence from Telugu Brahmin Girls for groom, 29 yrs, 5'6", news paper reporter for a Fortune 200 group. Call (609) 27-5191 for more details.

Address for Corres: 1 Wood Lake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. **TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to contiue the ad for another three times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family**

---

**Coding: 1st ltr., Male or Female, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No times it appeared.**




## స్వదేశంలో చాలాకాలం తరువాత

తెలుగింటి వంటకోసం తీరాలు దాటివచ్చాను
తీరా తీరం చేరీచేరగానే చెమట చికాకు వేసింది
వడగాల్పుల వాడి తాకిడికి వంటమాటే మంటగా మారింది
ఇంటికి చేరేవరకు ఇండియా ఫుడ్‌కోసం ఆగలేక
పూటకూళ్ళమ్మ పంచన చేరి ఇడ్లీ ఆర్డరిచ్చాను
ఆత్రుతగా ఇడ్లీసాంబారులో ముంచి తింటె
ఆ ఘాటుకి గొంతు కారానికి నాలుక కస్సున కాలాయి.
అయినా ఇడ్లీమీద మోజుతీరక తింటూంటె,
నాలుక నాతో అంది బ్లాక్ బ్రెడ్ బెటర్ కదా! అని
సరేనని తేనీరు తెమ్మంటే పానకం తెచ్చాడేమిటి?
ఓహో! రష్యాలోలా ఇక్కడ చక్కెర కొదువలేదుగదా!
స్వంత ఊరు చేరేందుకు శ్రమపడి రైలెక్కితే...
కంపార్టుమెంటులో పడేసిన తొక్కలు, తుక్కుని చూస్తే
మామిడిపళ్ళ సీజన్‌లో ఇండియాట్రిప్పా అన్నారెవరో!
ఓ! ఇండియాలో ఇన్ఫర్మేషన్ సర్వీస్ ఇంత ఈజీకదా!
ఇలా ఇనప్పెట్టెలాంటి రైలెక్కి ఇక్కట్లుపడి ఇల్లుచేరితే...
ముందుగా దోమలు ముద్దులు పెట్టుకొని మరీ
పలుకరించి పావులీటరు రక్తం ఫలహారం చేశాయి.
చుట్టాలంతా అక్కడిలా వార్మ్ వెల్కం కాకుండా
కోల్డ్ స్మైల్స్ (చల్లని చిరునవ్వులు) చిందించి
ప్రశ్నల పంజరంలో బంధించారు.
ఇంటివంటకోసం అర్రులు చాచిన నేను
వేపుడుకూరలు తింటూ విటమిన్స్ లేవని వాపోయాను.
బోర్ష్ తింటూ బోరుకొట్టిందనుకున్న నేను
సాంబారు తింటూ బోర్ష్‌కోసం బెంగపెట్టేసుకున్నానప్పుడె!
జిహ్వారాజా! చప్పనితిండి తింటూ సాత్వికుడిగా మారిన
నీవు నేడు పడేపాట్లు వర్ణించగలనా?
చలిమీర గదులకలవడిన చర్మమా!
చురుకు సూర్యుని శాపాన పడ్డావా?
అతి శుభ్రతకతికిన దేహమా!
దుమ్ము, ధూళితో స్నేహమా?
కాని మనసాక్కటె ఇంకా మనదేశం అంటూ
మారాము చేస్తోంది మరి!!!!

— రమ్య

*West Nyack, NY*

చిట్టికవిత *1*

## ఏకాకి తనము

చెలియ! నీవు నన్ను నిర్దయతో
విడచివెళ్ళినావు, సరే! సరే!
నాకు 'తోడు', 'ఒంటరితనము'న్నదిలే!
..................................బాగు! బాగు!

—పి. కుసుమకుమారి

*Hyderabad, AP*

# నీరు పల్ల మెరుగు- డబ్బు మెరక కరుగు!

ఎత్తు నుండి పల్లం వైపు ప్రవహిస్తాయట నీళ్ళు! అందుకే హిమవత్పర్వతాల నుండి దిగువనున్న మైదానాల్లోకి, లోయల్లోకి ఏళ్ళై, నదులై ప్రవహిస్తూంటాయి.

నీళ్ళు ప్రకృతి సృష్టించినవి కనుక, ప్రకృతి ధర్మాన్ని గౌరవిస్తూ, ఎత్తు నుండి పల్లానికి పోతుంటాయి, భూమ్యాకర్షణ శక్తికి లొంగి.

ఈ ప్రకృతి ధర్మాన్ని ఉపమానం చేస్తూ ఐశ్వర్యం కూడా పైనుంచి క్రిందికి ప్రవహిస్తుందని నమ్మమంటుంటారు ఉన్నవాళ్ళు. కాని డబ్బు ప్రకృతి సృష్టించినదికాదు! మనిషి సృష్టించింది! మనిషి సృష్టి-ప్రకృతి శక్తుల్ని నిరసించడమో, అధిగమించడమో, లొంగదీసుకోడమో చేసేది!

అందుకే డబ్బెప్పుడూ లేనివాళ్ళ దగ్గర్నుంచి ఉన్నవాళ్ళ వైపు ప్రవహిస్తూంటుంది. కొంచెం ఉన్నవాళ్ళ దగ్గర్నుంచి, ఎక్కువ ఉన్నవాళ్ల వైపు వెళ్ళి పోతుంటుంది!

'ట్రికిల్-డౌన్' కాదు, 'రష్-అప్'. అవ్ తుంది!

* * * *

నాచిన్న తనంలో ఇండియా అభివృధ్ధి గురించి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ లాంటి కాపిటలిస్టు పేపర్లలోనూ, ఇతరత్రాను ఎప్పుడూ ఒక వాదం ప్రచారంలో ఉండేది. ఈ వాదం నెహ్రూతరం మానవతా వాదులతో రాజకీయ ప్రతి ద్వంద్విత్వం నెరపుతుండేది.

"ముందు ఐశ్వర్యం బాగా సృష్టించండయ్యా! తర్వాత పంచి పెట్టచ్చు!" అనేవాళ్ళు వీళ్ళు!

"కరక్టే కదా! ," అంటారు ముప్పాతిక ముర్వీసం మంది. కాదు! కరక్టు లాగా కనబడే అబధ్ధం అది. బంపర్ స్టికర్ స్లోగాన్ లాగా సంకీర్ణమైన నిజాన్ని పల్చన చేసేది!

నిజంగా అదే నిజం అయితే, ఉదాహరణకి అమెరికా కంటే ప్రస్తుతం అభివృధ్ధి చెందిన దేశం లేదు. ఇక్కడ ఎవ్వరికి చదువుకు, తిండికి, బట్టకి, ఆరోగ్యవసరులకు, వసతికి కొరత ఉండడానికి వీలులేదు అయితే, ఈ దేశంలో అలాంటి కొరత లేదని అనడానికి, అతి మూర్ఖులు తప్ప సాహసం చెయ్యరు. 1980లలో కన్నా, 1990లలో ఈ దేశం ఎక్కువ ఐశ్వర్యవంత మైనది! కాని రేగన్ గారి 'స్వర్ణయుగం'లో ఈ దేశంలో లేనివాళ్ళ సంఖ్య పెరిగింది. అదే యుగంలో దేశం సంపత్తి ఎక్కువైంది!

ఉన్నవాళ్ళకి మరింత, లేనివాళ్ళకి లేనంతగా సద్దుకుంది ఆ సంపత్తి. ప్రపంచ కాపిటల్‌కు రేగన్ గారు చేసిన సేవకు గుర్తింపుగా 'సోనీ' వారు వారికి రిటైర్ కాగానే 2 మిలియన్ డాలర్ల 'భరణం' చదివించారు!

ఐనా ట్రికిల్ -డౌన్ సిధ్ధాంతానికి మాత్రం బలం తగ్గలేదు. ఎందుకంటే అబధ్ధానికి అంతు లేదు-నిజానికి పట్టు లేదు. అబధ్ధానికి 5 బిలియన్ల నాలుకలున్నాయ్! నిజానికి పది మిలియన్లు కూడా లేవ్!

* * * * *

20వ శతాబ్దం ముగుస్తున్న ఈ సమయంలో ఈ అబధ్ధం మరింత బలం పుంజు కుంటోంది! ఈ శతాబ్ది మొదట్లో దీని ప్రతిఘటించిన శక్తులన్నీ తొమ్మిదో దశాబ్ది నాటికి ఓడి పోయాయ్! ఆ అభ్యుదయ శక్తులన్నీ నిరంకుశ కమ్యూనిస్టు దేశాల రూపంలో వ్యక్తం కావడం కొంతమటుకే ఈ ఓటమి కి కారణం! అలా కావడంతో, ప్రపంచ కాపిటల్ ఆ వైరాన్ని స్వేఛ్ఛ-నిరంకుశత్వం అనే తప్పుడు పారడాక్స్ గా చిత్రించి ఓడించ గల్గింది! అంటే ముఖ్యమైన కారణం అబధ్ధానికున్న అత్యధిక శక్తులేనన్నది కాదనకూడదు! ప్రపంచకాపిటలిజం (ప్రపంచ వ్యాప్తంగా, లోతునుంచి మెరకకెళ్ళే సంపత్తిగుణం ) ముందు ప్రపంచ మానవత్వం (మెరక నుంచి సంపత్తిని లోతుకు మళ్ళించే సాంఘిక/ప్రభుత్వ శక్తి) ఓడిపోయ్యింది!

ప్రస్తుతం ప్రపంచ కాపిటల్ విశృంఖలంగా బోరవిరుచుకు నడుస్తోంది! అందుకే, 1930,1940లలో నిరంకుశకమ్యూనిజమూ, ఫాసిజాల ముప్పుకు భయపడి సృష్టించుకున్న సంక్షేమ సమాజం. (welfare society) మీద ఘూకుమ్మడి దాడి మొదలయ్యింది ,ఈ దేశంలో! ఈ దాడిని సమర్ధించడానికి బజెట్ లోటును ముఖ్యమైన సాకుగా వాడుకుంటున్నారు! ఈ దాడి విజయవంతం అయ్యే అవకాశం ఉంది!

* * * *

ఈ దాడిలో భాగంగానే ఇండియా వంటి దేశాల్లో 'లిబరలైజేషన్' అనే పేరిట చెలియలి కట్టల్ని తెగ్గొట్టడం జరుగు తోంది!

ఈ 'లిబరలైజేషన్' వల్ల దేశంలో సంపత్తి పెరుగుతుందనేందుకు సందేహం లేదు.

కాని ఈ సంపత్తి దానంతటదే పేద ప్రజలకు మంచి చేసే ప్రశ్న లేదు! దిగువ మెట్ల మీద నున్న 'లో-మధ్య'తరగతి ప్రజలు కూడా మరింత కిందికి జారే ప్రమాదం లేకపోలేదు. స్వతంత్రం వచ్చిననాటి నుండి జరిగిన పెట్టుబడుల ద్వారా పెరిగిన మధ్యతరగతి కూడా నష్టపోవచ్చు! మనకి తెలిసిన వాళ్ళకి ఉద్యోగమో, కాలేజీల్లో సీటో రానప్పుడు మాత్రమే ప్రస్తుతం ప్రబలు తున్న శక్తుల 'కర్కశత్వం'(ugliness and brutality) మనకి అనుభవంలోకి రావచ్చు! అయితే, ఈ అనుభవం కూడా నిజాన్ని అవగతం చేసుకునేందుకు సాయపడే బదులు, అబధ్ధాన్నే ఆసరా చేసుకుంటోందనే విషయంలో కూడా సందేహం లేదు!

ప్రజ అవసరాల మేరకు కొత్త విద్యాసంస్థలు స్థాపించడం, కావలసినవారందరికీ ఉద్యోగాలు సృష్టించే విధంగా labor-intensive infrastructural activities ( పెద్ద ఎత్తున రోడ్లు,ఇళ్ళు,స్కూళ్ళు,గ్రామీణ-స్థాయి ఆసుపత్రులు, అడవుల పెంపకం ) లో పెట్టుబడులు పెట్టమని, ఇళ్ళు,స్కూలుభవనాలు,గ్రామస్థాయి అవసరాలు తీరేట్టుగా, విద్యుత్తు,మంచినీరు మొదలైన నిత్యావసరాలు చిన్నస్థాయిన ఉత్పత్తి చేసే టెక్నాలజీ డెవలప్ చేసి, సరఫరా చేయించమని వత్తిడి సృష్టించడానికి బదులు, రిజర్వేషన్లవల్ల మా బ్రతుకు గడ్డుగా అయిపోయింది అనే ఫిర్యాదులే వినబడ తాయ్! ఈ రిజర్వేషన్ల వల్ల రాజకీయనాయకులకి తప్ప దళితులకి నిజమైన మేలు జరగడం లేదు. పదో, పాతికో లక్షలు ఇచ్చి సీట్లు కొనుక్కున్న వాళ్ళ బదులు, మొన్న,నిన్నటి వరకు బానిసత్వంలో గడిపి, ఈ రోజునే కాస్త సంకెళ్ళు విరుచుకుంటున్న వాడి మీదనే ఆగ్రహిస్తుంటారు అగ్రవర్ణాల మధ్య తరగతి వాళ్ళు!

నిజంలా కనబడే అబధ్ధాన్ని, అబధ్ధంగా చూడ్డం నేర్చుకున్నప్పుడే ప్రజలకు నిజమైన స్వతంత్రం వచ్చేది!

ఒకటి రెండు దశాబ్దాల్లో ప్రపంచ కాపిటల్ సృష్టించబోతున్న దరిద్రాన్ని, అరాచకాన్ని భరించలేక ప్రపంచ-మానవతా శక్తులు తిరగబడక పోవన్నది అసందర్భమైన నమ్మకం. కాదు!

అబధ్ధానికున్న కవచాన్ని వలిచిన నాడే నీరులాగా మెరకనుంచి పల్లానికి ప్రవహించే గుణాన్ని సంపాదించవచ్చు సంపత్తి. ప్రస్తుతం పేద ప్రజలకున్న ఒకే ఒక్క అస్త్రం ప్రజాతంత్ర ఎన్నికలు. వాటిని కూడా కాపాడుకోని వాడు కోల పోతే వాళ్ళతోపాటు, మధ్యతరగతి వాళ్ళకి వేరే రక్షలేదు!

దేవుడిమీద ఆ భారం వెయ్య వలసిన పని లేదు! ఎందు కంటే ఆయన ఎప్పుడో ఉన్నవాళ్ళతో కాంట్రాక్టు సంతకం చేసేశాడు! The poor and the vulnerable must exploit their numerical stre-ngth!

***సీయస్స్ మురళి.

# అపర కవి

ప్రొఫెసర్ ముదిగొండ శివ ప్రసాద్, Hyderabad, A.P.

రైలు ఈడ్చుకుంటూ తెనాలి స్టేషనునుండి బయలుదేరింది. అసలే ఎండా కాలం. దానికి తోడు పాసెంజరు బండి ప్రయాణీకులు విపరీతమైన ఉక్కతో వేడితో సతమతమైపోతూ వున్నారు. సరిగ్గా రైలు ప్లాటుఫారం మీదనుండి కదిలే సమయానికి ఓ పెద్దమనిషి తన కంటే పెద్దదైన ఓ బెడ్డింగుతో తోసుకుంటూ ఆ ఎండలో పెట్టెలోకి దూసుకు వచ్చాడు. వస్తూనే బారిష్టరు పార్వతీశంలాగ ఎదురుగ వున్న ఓ గుండు వ్యక్తిపైకి బెడ్డింగు విసిరేశాడు. ఆయనెవరో తిరుపతి పోయి వస్తున్నాడల్లే వుంది, నున్నగా గుండు పొన్నకాయల్లే వుంది. అసలే బరువైన బెడ్డింగు. అందులోనూ ఎండలో నుండి వచ్చింది అకస్మాత్తుగా నెత్తిన పడేసరికి బాధ భరించలేక ఓ మోస్తరు ఏడుపే లంకించుకున్నాడు. అప్పుడే రైలెక్కిన మన బారిష్టరు పార్వతీశం మోచేత్తో అవతలి సీటులోని వ్యక్తిని ఒక్క పోటు పొడిచాడు. ఆయన విలవిలా తన్నుకుంటూ జరిగాడు పక్కకు. పార్వతీశం ఆ ఖాళీ నాక్రమించి ఓ చిన్న సకిలింపు వంటి గర్జన ధ్వని చేసి నాలుగు వైపులా కలియ చూచాడు. కొంతమంది నివ్వెర పోయారు ఈయన సాహసానికి. మరికొందరు కోపంతో చూస్తున్నారీ చేష్టలను. పార్వతీశం అటు ఇటు చూచి సీటును మరి కొంచెం గట్టిగా స్థిరపరచుకొని నిర్లక్ష్యంగా ఓ సారి రైలు పెట్టెనంతా పరిశీలించి, ఒక్కసారి పెద్ద కేక పెట్టినట్లున్నాడు 'బొత్తిగా మన తెలుగువాళ్ళ కసలు బుద్ధే లేదండీ!'

అయితే ఆ ఎండలో, వేడిలో సందడిలో త్రొక్కిసలాటలో ఆ రెండో తరగతి జనరల్ రైలు పెట్టెలో, తెలుగు వాడికి బుద్ధి ఉన్నదా లేదా, లేకుంటే ఎందుకని లేదు? అన్న విషయాన్ని గురించి విచారించడం అటుంచి కనీసం వినే ఓపిక కూడా ఎవ్వరికీ లేదు. అందుకని ఈ పార్వతీశం ఏమంటున్నాడన్న మాట కనీసం ఆయన పక్కన కూర్చున్న వ్యక్తి గూడ పట్టించుకోలేదు. అయితే ఆయన అంతటితో ఊరుకో లేదు. తన మాట నిరూపించుకునేటందుకు సవ్యాఖ్యానంగ ఉపన్యాసం ప్రారంభించారు. అసలు బుద్ధి వున్నవాళ్ళయితే ఇలా ఒకే రైలు పెట్టెలో ఇంతమంది ఎక్కుతారా? అక్షరాలా ఇది తెలుగు రైలు. రేణిగుంట నుండి విజయవాడ దాకా పోతుంది దీనిలో ఈ రష్షేమిటి? ఎవడన్నా ఫారినర్ కనుక చూస్తే నవ్విపోతాడు, ఇది రైలా? అసలిది రైలేనా అని నేను అడుగుతున్నాను..... అది రైలునో కాదో చెప్పే ఓపిక లేక పాసెంజర్లు అలా సొమ్మసిల్లి వున్నారు గాలికి. కానీ పార్వతీశం అంతటితోనూ ఊరుకో లేదు. ఏ పల్లీ, చుడవా అమ్మేవాడికి మల్లేనో లేచి నిలబడి కంఠాన్ని కంచులా మోగించి ఉపన్యాసం పొడిగించాడు.

'తెలుగువాడికి బుద్ధిలేదనడానికి మరి కొన్ని కారణాలు కూడా చెపుతాను. చిత్తగించండి. తెలుగువాడికి తెలుగు వాడంటే పడదు. ఖర్మగాలి ఎవరైనా ఒక తెలుగువాడు పైకొస్తున్నాడంటే వాడి కాలు పట్టి లాగి కింద పడేవరకూ విశ్రమించడు రెండవవాడు. తాను పైకి పోవడం కాదు తెలుగువాడికి ముఖ్యం, తోటి తెలుగువాడు పోకుండా చూడటం. తెలుగు వాడికి తెలుగు వాతావరణం గిట్టదు. బెంగాల్ పంచకట్టు కావాలి, నిజాం పేఠాణీ కావాలి, మద్రాసు తంబాకు కావాలి, హిందీ కవిత్వం కావాలి, చివరకు పిల్లల్ని చదివించేందుకు ఇంగ్లీషు కాన్వెంటు కావాలి. అందాల తెలుగు, ఆనందాల తెలుగు నా వీరభాష తెలుగు. నా తేనెల భాష తెలుగు ఎవ్వడికి అక్కర్లేదు...అసలే అఖ్ఖర్లేదు...ఏమిటీ బుద్ధిహీనత ఎందుకీ నాన్సెన్స్, అసలేమిటీ అంట!' పార్వతీశం రాజకీయ నాయకునిలా మాంచి ఆవేశంగా ఉపన్యాస ధోరణిలో పడి తన్ను తాను మరచిపోయాడు.

ఇంత హడావుడి జరిగేసరికి బండిలోని అన్ని జతల కళ్ళూ కొంతవరకు పార్వతీశం వైపు ప్రసరించాయి, కొందరు వింతగానూ, మరికొందరు వినోదంగానూ చూస్తున్నారు... పార్వతీశం ఇంకా అలాగే ప్రసంగాన్ని సాగించాడు. 'నా మటుకు నేను కొన్ని వందల సంఘటనలతో ఉదహరించగలను ఈ విషయాన్ని బలపరిచేందుకు అసలు నా జీవిత చరిత్రలో వాటిన్నింటిని వ్రాస్తున్నాననుకోండి, అది వేరే సంగతి. ఒకసారి నేను ఆగ్రా పోయినాను. ఆగ్రా ఏది, తాజమహల్ వుండే ఆ ఆగ్రా. అక్కడ పూర్ణిమ పండు వెన్నెల రాత్రిలో కూర్చున్నాను. నా చుట్టూ నాలుగైదు భాషల మనుషులు, ఆ వాతావరణం నా మనసులో మల్లెల పందిరి వేయించింది – హృదయం పులకరించింది 'లలనా జనాపాంగే' అని మను చరిత్రలోని పద్యం రాగయుక్తంగా ప్రారంభించాను.'

'అయ్యా అది వసు చరిత్రలోది' రైల్లో ఓ మూలనుంచి కేక

'గుడ్డు కదూ...' పార్వతీశానికి కోపం వచ్చి అన్నాడు.

'గుడ్డు కాదండీ – పిల్లే' అంతా నవ్వారు.

వాతావరణం ఇలా నవ్వులపాలు కావడం ఆయనకు నచ్చలేదు. 'చాల్లేవయ్యా మహా విద్వాంసుడివి బయలుదేరావు. ఏదో ఒకటి మనువో, వసువో ఏం మునిగిపోయింది ఈ కొంచెంలో...చూచారా ఇది అస్సలైన తెలుగువాడి తెగులు. ఇదే పరాయి భాషవాడయితే ఆ తప్పొప్పులకు సున్నం పూసి పాలిష్ చేసి పారిస్ పంపి తమ భాష గొప్పతనం చెప్పుకుంటాడు. కాని మనవాళ్ళో...అంతా రంధ్రాన్వేషణ...'

'ఆ ఎవరికి కావాలండీ కాలక్షేపం బటాణీలు ఎవరిక్కావాలి? పక్క పెట్టెలో నుండి బటాణీల బుట్టతో ప్రవేశించాడొకాయన ఈ పెట్టెలోకి. అతని కంఠ ధ్వని ముందు పార్వతీశం కంఠం వినపడ లేదు. అందుకని గత్యంతరం లేక కొంచెంసేపు విరమించాడు ప్రసంగం బటాణీవాణ్ణి కోపంగా చూస్తూ. ఓ అయిదు నిమిషాల్లో బటాణీలవాడు పోయాడు. వాడు సాగడమే ఆలస్యం పార్వతీశం లంకించుకున్నాడు.'

'అందుకే నా కసలీ దేశమంటేనే బొత్తిగా నచ్చలేదు. ఏ ఫారిన్ పోయి హాయిగా బతకాలను కుంటున్నాను.'

'ఫో, ఇప్పుడే ఫో పీడ' అన్నాడెవరో అవతలి కిటికి వద్దనుండి.

'ఏమిటి సోది, ఎవడడిగాడు ఈయన్ను ప్రసంగించమని' అన్నట్లు ముఖం పెట్టారు చాలామంది చికాకుతో.

'అంతే కాదు మిత్రులారా! వినండి ఇకనుండి నేను తెలుగు భాషలో రచనలు చేయడం కూడా మానివేస్తాను.' కఠోరమైన తన అభినవ గుణాఢ్య ప్రతిజ్ఞ పలికాడు పార్వతీశం తెలుగువాళ్ళ మీద కోపంతో. దీనితో పక్కాయనకు ఆసక్తి పెరిగి అడిగాడు 'అయ్యా తన నామధేయం ఏమన్నారు?'

'వల్లభకవి' మన పార్వతీశం ఇక నుండి వల్లభకవే అందాం. ఖంగుమని సమాధాన మిచ్చాడు. 'వల్లభకవి' అన్న అయిదక్షరాలూ రైలుపెట్టె నొక్కసారి మంత్రముగ్ధం చేసివేశాయి. కంపార్ట్‌మెంటు మొత్తం ఒక్కసారి పునాదులతో కదిలినట్లయింది. వల్లభకవి, మహాకవి వల్లభకవి వీరా? ప్రముఖ ప్రజాకవి. సుప్రసిద్ధ నవలా రచయిత అత్యుత్తమ వాగ్గేయకారుడు, వేలాది ప్రజల ఆరాధ్యదైవం వల్లభకవి వీరేనా? ఓహో ఎంత ధన్యులయ్యాము. వా....రెక్కిన పెట్టెలో ఎక్కి ప్రయాణం చేయడంతో ఎంతో అదృష్టం లభించింది మనకు. ఇలా వెల్లువలాగా రైలు పెట్టెలో ఆలోచనలు పొర్లి పొంగాయి.

'స్వామీ, తమరేనా వల్లభ కవీంద్రులు! ఓహోహో!' పక్కన కూర్చున్న మనిషి పాదాభివందనంచేశాడు కవికి.

వల్లభకవి చిరునవ్వు నవ్వాడు.

'అసలా చమత్కార భరితమైన సహజ మృదుమధుర గంభీర సంభాషణా క్రమం చూసి నేను అప్పుడే అనుకున్నాను, ఈయనెవరో మహామహుడై వుంటాడని. అనుకున్నట్లే అయింది. మా అదృష్టం పండింది.' మరో భక్తుడు తన అభిమాన కవికి కైవారం సమర్పించాడు.

'అపర వాణీధవులు తమరు' ఒకరి నుండి.

'పుంభావ సరస్వతులు' మరొకరి స్తుతి.

'అపర కవులు అపర కవులు' ఓ అజ్ఞాని ప్రేలాపన.

'ఛత్ నోరు మూయి, అపర సరస్వతి అనాలి' మరో మిత్రుని సవరణ.

రైలు పెట్టె మొత్తమూ సంరంభంతో నిండిపోయింది. ఎటు చూచినా స్వాగత వాక్యాలే, సమ్మత ప్రసంగాలే, నవ్వుల వెల్లువలే, నర్మ గర్భ సంభాషణలే.. వీటన్నింటికీ వల్లభకవి హృదయపూర్వకంగా సంతోషించినట్లుగా అతని ముఖాన్ని బట్టే తేలికగా పోల్చుకోవచ్చు. పెట్టెలోని ప్రజలు అప్పటి వరకూ తన యెడల చేసిన అవజ్ఞను క్షమించానన్నట్లు దయార్ద్ర దృష్టి ప్రసరించాడు వల్లభకవి.

'స్వామీ తమరు సామాన్యునిలా థర్డు క్లాసులో ప్రయాణం చేయడమే మా అదృష్టం.'

'అదేమిటయ్యా! నేను గాంధేయవాదినని నీకు తెలుసు కదా ప్రజాకవి ప్రజ్జలలో నుండే పుడ్తాడు, ఆ ప్రజలలోనే బతుకుతాడు, ప్రజలలోననే చస్తాడు.'

'ఆహా!' కరతాళ ధ్వనులతో నిండిపోయింది పెట్టె. 'స్వామి మీ కుంటి గుర్రం రచనలో జానకి పాత్రనెందుకంత క్రూరంగా చిత్రించారు?'

'అది దాని ఖర్మ, ఆ జానకి క్రూరాత్మురాలు. భగవంతుడు ఆమెనలా సృష్టించాడు, అందుకు మనమేం చేస్తాము?'

'ఆ పాత్రనలా అర్ధాంతరంగా వదిలేశారే చివరికది ఏమవుతూందని మీ ఉద్దేశం?'

'ఆ ఏ ఏట్లోనో దూకి చస్తుంది.' నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడు వల్లభకవి.

ఆయననలాంటి ప్రశ్నలతో బాధించకూడదని మరొకరు ఆ పృచ్ఛకుణ్ణి మందలించారు. అంతలో ఓ చిన్న స్టేషను వచ్చింది. బండి ఓ నిముషమాగి మళ్ళీ బయలుదేరింది.

'మహాకవీ! మీ ప్రస్తుత కార్యక్రమమేమిటి?' ఆసక్తితో ప్రశ్నించారొకరు.

'ఆ! ఆ విషయానికే వస్తున్నాను.' వల్లభకవి అందరి సముఖాలూ ఒక్కసారి పరికించారు, కంపార్టుమెంటు మొత్తమూ తనవైపే చూస్తున్నది.

ముసలి తాత ఒకాయన కళ్ళజోడు ముక్కుమీదికి లాగి ఆప్యాయంగా చూస్తున్నాడు తన్ను. ఓ యువకుడు ఆటోగ్రాపు పుస్తకం చేతిలో పట్టుకుని రెడిగా వున్నాడు తన కొరకు. ఒక చిన్న గడ్డం పెద్ద మనిషి చేతిలో న్యూస్ పేపర్ పక్కకు నెట్టి పైన పడుకున్నవాడు కిందికి తొంగి చూస్తున్నాడు తనవైపే ఆసక్తిగా! పెట్టెలోని ఆడవాళ్ళంతా తన్నే చూస్తున్నారు. మగవాళ్ళంతా తన్నే చూస్తున్నారు, అంతా తన్నే చూస్తున్నారు.

'నేనొక బృహత్తర సంకలనం ప్రచురింప బోతున్నాను.'

ఆటంబాంబు వదిలినట్లు రైలు పెట్టెలో తన అపూర్వ కార్యక్రమాన్ని ప్రచురించాడు వల్లభకవి.

'సంకలనమంటే సంకలనం కాదు — అపూర్వ సంకలనం, చిట్టాపద్దు పుస్తకాల్లా చిత్తుకాగితాల్లో ముద్రించి అమ్మరు దాన్ని. మేలిమి కాగితంపై ఏ మాంచెస్టరులోనో ముద్రిస్తారు.

'తెలుగులోనా?' ఒక సంశయాత్ముని ప్రశ్న.

'ఊష్! మాట్లాడరాదు. వారు చెప్పేది చిత్తగించు.' పక్కవాని సర్దుబాటు.

'తెలుగులో ఉత్తమపుస్తకాలు నశించాయి. సాహిత్యస్థాయి పతనమైపోయింది. మనిషికో గ్రంధాలయం పెరుగుతున్నది నిజమె కాని లైబ్రరీల పొడవూ, వెడల్పూ ఎటూ పెరిగాయ్ కాని లోతు మాత్రం లేదు.'

'గుంట తప్పితే సరి' అని ఓ గుంట డిసైడ్ కామెంట్ చిన్నగా.

అందుకనే నా లోకోత్తమ సాహిత్యాన్ని అందరికి అందుబాటులోకి రావాలని ప్రయత్నంతో ఒకటి ప్రారంభించాను. దానికి మీరంతా హృదయపూర్వకంగా ఉదారంగా యధాశక్తి ఇప్పుడే ధనం ఇవ్వాలి'. ధనం మాట వచ్చేసరికి రైలు పెట్టె స్తంభించి పోయింది రైలు కదులుతున్నా. పెట్టెలో మనుషుల ఊపిరి ఆడుతున్నదో లేదో పోల్చుకోవడం కష్టం.

ముసలాయన కళ్ళు అలాగే తేలవేసి కునికి పాట్లు పడసాగాడు. యువకుడి ఆటోగ్రాపు బుక్ జేబులోకి పోయింది. ఎదురుగా కూర్చున్నా తన ముఖాన్ని దిన పత్రికలో దాచుకున్నాడు.

ఇంకా ఇద్దరు ముగ్గురు ఆవలిస్తు ఏదో ఎలక్షన్ల గూర్చి విజయవాడ ఎండలగూర్చి సంభాషణ ప్రారంభించారు. దూరం తరిగిపోతున్నది, విజయవాడ వచ్చేస్తున్నది. వల్లభ కవికి తిక్క తిరుక్కొచ్చింది. ఈ వాతావరణంలో మార్పును చూచి ఛీ! ఏం జాతి నీరసమైన జాతి! డబ్బనంగానే చస్తుంది జాతి, హరిశ్చంద్రుడి నాడెరుగుదుమా, భోజరాజు నాడెరుగుదుమా, శ్రీనాధు నా డెరుగుదుమా, శ్రీ కృష్ణదేవరాయలనాడు తెలుసా మనకీ దుర్గతి? ఎన్నడూ లేనిది స్వతంత్ర భారతంలో ఏమిటీ అవమానం? ఆవేశంతో ఓ చందాల పుస్తకం తీసి, అందుకే నేనన్నాను తెలుగు వాడికి తెలుగు తప్ప మరేమి తెలీదని. పక్క భాషల వాళ్ళను చూచి బుద్ధి తెచ్చుకుంటే సరి. ఆ పేపరు తర్వాత చదువుదురు. విజయవాడ వచ్చేస్తున్నది. దిగిపోతే పత్తా దొరకరు మీరు వెయ్యండి. మీ ఇష్టం పుస్తకం బలవంతంగా ఎదురు బల్ల మీద వ్యక్తి ముందుకు నెట్టాడు. ఆ పెద్ద మనిషి వల్లభకవి దబాయింపుకు తట్టుకో లేక డబ్బు అచ్చుకో లేక వచ్చి వెలక్కాయ మింగినట్లు ముఖం పెట్టి నాలుక వ్రేలాడ వేశాడు పళ్ళసందునుంచి.

'తియ్యండి తియ్యండి డబ్బు ధబాయిస్తున్నాడు వల్లభ కవి, దొంగతనం కాదు బందిపోటు అన్నట్లున్నది వ్యవహారం అనుకుంటున్నారు పాసెంజర్లు.'

'ఏయ్ గడ్డం పెద్ద మనిషి, కిందకి దిగి రావయ్యా! ఇదిగో సంతకం చెయ్యి' వల్లభ కవి హుంకారానికి గడ్డం పెద్ద మనిషి కిందికి దిగక తప్పలేదు, సినిమాలకు క్యూలో నిలబడి చొక్కాలు చింపించుకొని జేబులు కత్తెరలు వేయించుకొని పళ్ళికిలించుకొని డబ్బులు ఖర్చు చేసుకొని కొంప చేరుతారు. ఉత్తమ సాహిత్యమంటే సరి ఎక్కడలేని దరిద్రమూ వస్తుంది. మనకు ఆ వెయ్యండమ్మా చందాలు వెయ్యండి. డిటెక్టివులయితే చదువుతారు కాని సాహిత్యం అక్కర్లేదా మీకు?'

వల్లభ కవి వామనుని వలె ప్రారంభించి చూస్తుండగానే త్రివిక్రముడైనాడు.

'మీకిచ్చిన చందాకు ప్రతిఫలంగా మా కేమిటి ముడుతుంది?' పైనుంచి దిగిన గడ్డం మనిషి ప్రశ్నించాడు. వల్లభ కవికి కోపం వచ్చింది 'ఏమయ్యా గడ్డపు పెద్ద మనిషి, బ్రతుకు నంతా యుటిలిటేరియన్ పర్పస్‌తోనే చూస్తారా? చంద్రుడు ఎందుకు వెన్నెల కురుస్తున్నాడు? పండ్లు ఎందుకు కాస్తున్నాయి? వర్షాలు ఎందుకు పడుతున్నాయి? దేవుడెందుకు సృష్టిస్తున్నాడు?'

'పని లేక' గడ్డం మనిషి సమాధానం.

'ఏడ్చినట్లుంది నీ తెలివి. ఇదంతా నిష్కామ కర్మయోగం, మహా కవుల గ్రంధాలు కొనడమూ, చదవడమూ, ముద్రించడమూ నిష్కామంగానే జరగాలి. అయినా అంత కోరుతున్నావు కాబట్టి నీకో ఫ్రీ కాపీ ఆ పుస్తకం పంపుతాలే.'

'ఇంతకూ మీరు మహా కవేనని ఏమిటి నమ్మకం?' గడ్డం మనిషి సూటి ప్రశ్నకు వల్లభకవి మండి పడ్డాడు.

'లోకమంతా అంగీకరించగా నీవు మాత్రం నన్ను మహాకవిగా అంగీకరించవా?'

'అందరూ అంగీకరిస్తే నేను కూడా అంగీకరించాలని ఏముందీ'

'మీ 'మారని కొలను' నవలలో ముప్ఫై ఎనక్రానిజమ్స్ ఉన్నాయని నేను ఆరోపిస్తున్నాను. ముంగీసని కరిచిన పాము నవల అసలు మీరు వ్రాయలేదని నేను నిరూపిస్తున్నాను. మీ మకరంద మాధుర్యం కావ్యంలో ప్రతి పదానికి ఓ తప్పును చూపిస్తాను మరెలా సమర్థించుకోగలరు? గడ్డం పెద్దమనిషి గడుగ్గాయిగా పరిణమించే సరికి రైలులో తిరిగి రసవత్తమైన వాతావరణం నెలకొన్నది. అందరి నిద్రా పారిపోయింది. దిన పత్రిక చాటు నుండి దీరువు బెంచే ఆయన ముఖం ఆశతో రంగస్థలం పైకి వచ్చింది. సర్కసు చూస్తున్నంత వేడుకతో జనమంతా ఒళ్ళంతా కళ్ళు చేసుకొని ఉత్సాహంగా కూర్చున్నారు. మహాకవితో గడ్డం అర్భకుడు దెబ్బలాట పెట్టుకున్నాడు. ఇతని పొగరు ఎలా అణుస్తాడో చూడాలని పాసింజర్ల వేడుక. 'కుర్ర విమర్శకుడా' వల్లభకవి గాండ్రించారు పెద్దపులిలా.

'నీవు పైసలివ్వకపోతే మానేయి అంతేకాని ఇచ్చే వాడికి రాహువులా నీ గడ్డం అడ్డం పెట్టకు' శ్రోతలంతా సానుభూతే అకారణంగా మళ్ళీ వల్లభ కవి వైపే తిరిగింది. తాము పైసలివ్వక పోవచ్చు. వల్లభ కవి వాపే తిరిగింది.

తాము పైసలివ్వక పోవచ్చు. వల్లభ కవి తమ్ము దబాయించ వచ్చు, అది వేరే విషయం. కాని ఎవడో ఓ గడ్డంవాలా ఇలా మహాకవిని విసర్శించడం వాళ్ళకు నచ్చలేదు. అతను మనలో ఒకడనే తమ్ము చందాబారి నుండి రక్షించేందుకే పోట్లాటకు దిగాడనే ప్రజలు మరిచిపోయారు.

'అడ్డం పెట్టే తీరుతాను, మిత్రులారా! ఈ వల్లభ కవికి ఎప్పుడూ ఒక్క పైసా ఇవ్వకండి' తెగబడి అడ్డు పిలిచి గడ్డం మనిషి అరిచాడు కీచురాయిలా.

వల్లభకవి ఒక్క దెబ్బతో ఈ గడ్డం వాలాను పడుకోబెడతాడని అందరూ ఆశించారు కాని అలాంటిదేమి జరగలేదు. చందా పుస్తకం తీసి వల్లభకవి సంచీలో సర్దుకోవడం చూచి టిక్కట్టు లేని ఈ వినోదం ఇంకా చిత్తగించాలనుకున్న ప్రజలు అసంతృప్తి చెందారు. గడ్డం మనిషి ఇలా ఆశించని విజయం పొందడమూ వారికంత నచ్చలేదు. 'వల్లభ కవికీ జై... వల్లభ కవికీ జిందాబాద్' ప్లాట్‌ఫారం పై కేకలు మజాలో పడి రైలు ప్లాటుఫారం చేరడం కూడ మరిచిన ప్రజలు గబగబా సామాన్లు సర్దుకో సాగారు.

'అయ్యా! తమకేదో సన్మానంలోగుంది' పక్కనున్న మనిషి ప్రశ్నను కూడా వినిపించుకోకుండా వల్లభకవి బెడ్డింగును తలుపు దగ్గరికి లాక్కున్నాడు. ' వల్లభ కవి వర్ధిల్లాలి... వల్లభ కవి జిందాబాద్' కార్యకర్తలు ఈ డబ్బా దగ్గరికి వచ్చి చూచారు. ఆనందంతో ఒక్కసారి లోపలికివచ్చి పూలదండలు వేశారు.

'తమరు సెకండుక్లాసులో వచ్చారేమిటీ? మీ కోసం మేము ఫస్టుక్లాసు పెట్టెలు వెతుకు తున్నాము.'

'అది సరె చూడండి ఈ గుమ్మం దగ్గర బెడ్డింగుతో ఒకాయన' కార్యకర్తలు చూచారు. గుమ్మం దగ్గరి వల్లభ కవి ఎప్పుడో ప్లాటుఫారంపై జనంలో కలసిపోయాడని నినాదాలు చేస్తున్న కార్యకర్తల మధ్యకు దిగి కృతజ్ఞత సూచకంగా చేతులు మోడ్చి. పిలిచి బరువైన పూలదండలతో ముందుకు సాగాడు గడ్డం మనిషి!

## శ్రీ సూర్యనారాయణా!

శ్రీ సూర్యనారాయణా! 'ఛాయా' మనోరమణా!
'హర్షవల్లీ' పురము ఉదయాద్రిగా అవతరించిన
లోకకళ్యాణ కారణా!
ఉదయించవయ్యా! వేదపారాయణా!

॥శ్రీ సూర్య॥

భూమాత సవరించె 'భూపాల' రాగం
నీరాకకై 'మలయమారుతం' గీతం
'ఉదయ రవిచంద్రికల' ప్రసరించె ఉదయం.
లోకమే వేకువై పలికె సుస్వాగతం.

॥శ్రీ సూర్య॥

ఈ వంక 'ఛాయ', ఆవంక 'పద్మిని'
సరసచేరిన 'ఉషా' సహితమై నిలిచి
నిత్యదర్శనమిచ్చు ప్రత్యక్షదైవమా!
విశ్వమానవ జీవనాధార కిరణమా!

॥శ్రీ సూర్య॥

చీకటులు మూసినవి కనులతామరల
చైతన్యమేలేదు వెలుగు కనరాదు
కిరణాలు ప్రసరించి కురిపించి కరుణ
లోకాల వెలిగించవో తిమిరహరణా!

॥శ్రీ సూర్య॥

— దూసి ధర్మారావు
*Sringavarapukota, AP*

క్రొత్త శీర్షిక

## సమస్యాపూరణం

నిర్వహణ – శేషం సుప్రసన్నాచార్యులు

Sirpur-Kagaznagar, AP

(ఈ శీర్షికలో ప్రతినెలా కొన్ని సమస్యలు యివ్వబడుతాయి. ఎవరైనా ఈ సమస్యలను పద్యరూపంగా పూరించవచ్చును. పూరించిన సమస్యలను పై సంచికలో ప్రచురింపబడుతాయి. సమస్యలను కూడా ఎవరైనా పంపవచ్చును. సమస్యల యితివృత్తంలో తుది నిర్ణయం సంపాదకులదే.)

సమస్య I : వానదేవుడు కరుణించి వార్ధిజొచ్చె

ఇంతకుముందు పూర్తిచెయ్యబడిన సమస్యలు. పూరించినవారు నిర్వాహకులే.

*హాహాకార విదార రోదనలు మోహావేశమౌ సెక్సుతో*
*సాహిత్యమ్మున ఛందమున్ మరచి నిస్సారంపు గ్రంథమ్ములన్*
*బాహాటమ్ముగ వ్రాయుచుండ కవితా ప్రావీణ్యతల్లగ్గి రీ*
*సాహిత్యాధ్వము దుమ్మురేగినది దుష్కాలమ్ము ప్రారంభమై.*

*వరములుపొంది గర్వమున "భస్మ హిరణ్యులు, రావణాసురుల్*
*ధరణిన జీవరాసులను దారుణమున్ నశియింప జేయగన్*
*వరములు బ్రోవలేదుగద వారిని పాపపు ఊబినుండి, ఏ*
*వరములు గావనేరవు ప్రవర్తిలుమా గత ధర్మబుద్ధివై.*

### గతంలో పూరింపబడిన కొన్ని దత్తపదులు.

డాబు, బాబు, జాబు, జేబు – పంజాబు సమస్యపై

డాబులు కృంగిపోయి ధన డంబములన్ని నశించిపోయి, ఆ
బాబులు వేయు మారణపు బాంబులు శక్తిని గోలుపోయి,
పంజాబున టెర్రరిస్టుల ప్రభావము హో! యని పర్వులెత్తగా
జేబున నిండవే యపుడు జే! యను శాంతి విహారభావనల్.

-----------------------------------

శ్రీ సీయస్సీ మురళి , క్లారెమాంట్ పూరించినది, ఇచ్చిన క్రొత్త సమస్య

సమస్య – ఆమెను, భర్తయున్ కొడుకు మామయు కూడిరి, అప్పుడాపనిన్!

పూరణ –

దోమలు కుట్టి చంప కుపితోద్ధత మండు చితాగ్ని నేత్రియై
ఛీ! మము నిద్రపోవనిడరేల? యిదో ఫ్లిటుగన్లతో యమా
ద్ధామము చేర్తు మిమ్మనెడి ఆకరభీకకాళికాహాళిన్
ఆమెను, భర్తయున్ కొడుకు మామయు కూడిరి, అప్పుడాపనిన్!

క్రొత్త సమస్య

రావణుచేరె సీత, యనురాగములొల్కెడు పల్కులాడుచున్.

సక్రమమైన అర్థం వచ్చేటట్లుగా పై నాలుగవ పాదం వాడి పద్యాన్ని పూర్తిచేసి పంపండి.

# ప్రయాణంలో అనుకోని ఆపదలు

మంగళా కందూర్, India

నా జాతకమేమో గాని, ఎప్పుడు నేను ఒంటరిగ ఎక్కడికైనా వెళ్ళినా, వచ్చినా దేశ విదేశాలలో ఏదో అనర్థం జరగక మానదు. ఒక్క WTC కోసం న్యూయార్క్ వెళ్ళినప్పుడు తప్ప ఎప్పుడూ మనసుకు శాంతి వుండదు.

మొదటిమారు 92లో అమెరికా వెళ్ళినప్పుడు నేను, మావారు 5,6 నెలలు వుండి వద్దాం అనుకొన్నాం. మా మనవరాలిని చూశాక వదల బుద్ధికాక నేను మరో సంవత్సరం వుండిపోయాను.

ఇండియా తిరుగు ప్రయాణం కోసం డేట్ నిర్ణయమయ్యాక షికాగోలో జగన్‌కు ఫోన్‌చేసి 93 సెప్టెంబర్ 6 నాటికి బుక్ చేయమని చెప్పాడు మా అల్లుడు లక్ష్మణ్ కైలాస్. మేము ఫాండ్‌లాక్‌లో వున్నాము. ఇంగ్లండు నుండి అయితే 11గంటలు వెయిటింగ్ కాబట్టి సింగపూర్ నుండి వెళ్ళాలని నిశ్చయించు కొన్నాం. ట్రావెల్ ఏజన్సీ వారు ఆ సీజన్‌లో సింగపూర్ ఎయిర్ పోర్ట్‌లో హొటల్ ఒక రూము ఫ్రీగా ఒక రోజుకు ఇస్తారని బుక్ చేశాక దానిని ఉపయోగించ లేక పోతే 60 డాలర్లు ఫైన్ అని చెబితే, ఎందుకొచ్చిన గొడవ వద్దులే అన్నా. కాని మా అమ్మాయి అన్నది ఏక బిగిన 16 గంటలు ప్రయాణం చేసి ఒళ్ళు నొప్పులతో వుంటావు. హాయిగ ఓ రెండు గంటలు స్ట్రెచ్ చేసుకోవచ్చు కదా అని నన్ను ఒప్పించింది.

నాకు వెజ్ కావాలనీ, ఐల్ సీట్ (isle) అదీ C గానిH గాని కావాలని అడిగా టికెట్, ఐటినరరీ వచ్చాక ప్యాకింగ్ మొదలెట్టా. మావారు వెళ్ళేటప్పుడు క్యారిఆన్ లగేజ్‌గ ఒక చిన్న సూట్‌కేస్, ఒక పెద్ద బ్యాగ్ మోసుకెళ్ళారు. నేను అలా కష్టపడకుండ వ్యానిటీ బ్యాగ్, VIP జ్యుయల్ బాక్స్ మాత్రం తీసికెళ్ళాలనుకొన్నా. తీరా చూస్తే పెద్ద బ్యాగ్ తప్పలేదు. అన్ని ఐటమ్స్ తీసుకెళ్ళాలని అనిపిస్తుంది మరి. లాస్ ఏంజిల్స్‌లో వీల్ చైయిర్‌లో ఒకతను ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో జాగ్రత్తగ చేర్చాడు నన్ను, సింగపూర్ ఎయిర్ లైన్స్ గేటు దగ్గర. అతనికి 5 డాలర్ల టిప్ ఇచ్చా. ఇండియాలో 150 రూ. టిప్ అంటే అబ్బో అనిపిస్తుంది. ఓ 20 రూ. ఇవ్వటానికి గిజగిజలాడ్తాం.

ప్లేన్ రెండు గంటలు ఆలస్యమని కాఫీ, టీ, కేక్, శాండ్‌విచ్ అక్కడనే సర్వ్ చేశారు. బాగా బరువుగనున్న క్యారీఆన్ లగేజ్‌ను మాతో పాటు తీసికెళ్ళటానికి ఒప్పుకోలేదు. నా బ్యాగ్‌తో పాటు ఓ 10మంది లగేజ్‌ను సెపరేట్ క్యాబిన్‌లో వుంచుకొన్నారు. బరువు మోత తగ్గి నందుకు బ్రతుకు జీవుడా అనుకొన్నా. ప్లేన్‌లో అంత బోర్ అనిపించ లేదు. గంటకోమారు ఏదో ఒకటి ఇస్తుంటే శుభ్రంగా తింటూ సినిమాలు చూస్తూ కాస్త నిద్రపోతూ గడిపా. Adams family, Sister act II, Mrs. Doubtfire లాంటి ఎన్నో సినిమాలు చూశాను ప్లేన్‌లో. 16 నెలలు అలవాటయిన మాయాకుసుంను వదిలి రావటం అంటే చెప్పలేనంత బాధ! చిన్నారి పాపను తల్చుకుంటే వచ్చే కన్నీటిని ఎవరూ చూడకుంటే తుడుచు కొనేదానిని.

'తైపే' లో 2 గంటలు మమ్మల్ని ఎయిర్‌పోర్ట్‌లోనే తిరిగి రమ్మ న్నారు. డ్యూటీ ఫ్రీ షాప్స్‌లోని వస్తువుల ధరలు చూస్తే అబ్బో! అనిపించింది. అమెరికాలో ఇవే వస్తువులు పదింతలు తక్కువ ధరకు దొరుకుతాయి. స్క్రీన్ మీద ఎంత దూరం వచ్చామో, ఎన్ని గంటలు ప్రయాణించామో, ఇంకెంత దూరం, ఎన్ని గంటలు, వాతావరణం లాంటి వివరాలు చూస్తూ సింగపూర్ చేరాం. వీల్‌చైర్ వాళ్ళనంత కలిపి ఒక బండిలో తీసికెళ్ళి వాళ్ళ రూము దగ్గర దింపారు. నా భేగ్ గురించి అడిగితే అది నేరుగ మెడ్రాస్ వెళ్తుందండీ, కౌంటర్‌లో తిరిగి అడిగి గ్యారంటీ చేసుకొన్నాక వివరాలు కనుగొంటే వీలుచైర్‌లోని ప్రయాణీకులను వూరు చూడటానికి పంపరండీ, అప్పుడు దానిని కాన్సిల్ చేయించుకొన్నా.

నేనిప్పుడు ఫ్రీ బర్డ్ అన్నమాట. ఎంక్వయిరీలో సైట్‌సీయింగ్ విషయం తెలుసుకొని నా పేరు నామోదు చేసుకొని ఇంకా రెండు గంటలు టైము వున్నందు వల్ల హొటలుకు వెళ్ళి, స్నానం చేసి, బాగా రెస్ట్ తీసుకొన్నా. బాగా ఫ్రెష్ అయినందు వల్ల హాయి అనిపించింది. పైగా మోతకు బ్యాగ్ కూడ లేదు. 2,3 గంటలు బస్సులో ఫ్రీగ సింగపూర్‌లో త్రిప్పి మ్యూజియం వద్ద ఓ 20 నిమిషాలు ఆపారు. జినిజిని అని సన్నటి వాన చినుకులు పడ్తుంటే చాలా ఆహ్లాదకరంగా అనిపించింది. అంతా చూసి హొటల్ ఖాళి చేసి శాండ్‌విచ్ తిని రాత్రి 8 గంటలకంతా లౌంజ్‌లో కూచొని ఇతర ప్రయాణీకులను పరిచయం చేసుకొని, వాళ్ళతో కొన్ని ఫొటోలు తీయించుకొన్నా నా కెమెరాతో.

మెడ్రాసు చేరేవరకు ఏ ఇబ్బందీ లేనందుకు నాకే ఆశ్చర్యమనిపించింది. మా వారితో చూడండి ఏ గొడవా లేకుండా ఒంటరిగ ప్రయాణించి వచ్చానని ఇక గర్వంగ చెప్ప కోవచ్చు నేను. ఇండియాలో అడుగు పెడ్తూనే నా అనుభూతి ఏమిటో చెప్పమంది మా అమ్మాయి.

ప్లేన్ దిగుతూనే ఇక ఎక్కడ చూసినా గుంపు. ఇమిగ్రేషన్ వద్ద 'క్యూ'. మామూలు క్యూ కాదు. పే.....ద్ద క్యూ. కార్పెట్ లేని నేల. అక్కడినుండి బయట పడడానికి గంట పట్టింది. లగేజ్ తెచ్చుకో టానికి వెళ్ళేటప్పటికి, స్పెషల్ పర్మిషన్ తెచ్చుకొని మావారు వచ్చారు లోపలికి. ఎంతకూ నా సూట్‌కేసులు కనిపించవే. 10 గంటలనుండి కాచుకొంటే ఎప్పుడో ఒకటి కనిపించింది. ఆఖర వరకు చూసినా, ఇంకో సూటుకేస్, బ్యాగు రాలేదు. కంప్లెయింట్ ఇచ్చి బరువైన హృదయంతో ఇల్లు చేరా. ఆ సూటుకేసులోనే విలువైన చీరలు, నగలు వున్నాయి. భగవంతుడా... ఏడుకొండలవాడా నా సామాను నాకు క్షేమంగా చేరితే కొండకొచ్చి దర్శించుకొంటానని మొక్కుకున్నా.

నామొర ఆలకించాడు స్వామి. మరురోజు తైపిలో నా బ్యాగ్ వుందని చెప్పగా, ఇంకో రోజు సింగపూర్‌లో నా సూట్‌కేస్ వుందని చెప్పారు. సోమవారం ఇండియాలో అడుగు పెట్టిన నాకు గురువారం నా లగేజి చేరింది. నా సూటుకేస్ లివ్వటానికి కస్టమ్స్ వాళ్ళు సవాలక్ష ప్రశ్నలు వేశారు, నేనేదో స్మగ్లర్‌లాగ. వాళ్ళ తాపత్రయమంతా మమ్మల్ని ఇబ్బందిలో పెట్టి డబ్బు లాగాలని. నాకు చిర్రెత్తుకొచ్చింది. అసలే నాకు కోపం ఎక్కువ. మావారు వూరుకో అంటున్నా నాకు సహనం నశించి అన్నా — కావాలంటే చూసుకోండి సూటుకేసు తెరుస్తా. అక్కడ వస్తువులు కొని ఇక్కడ ఎక్కువ డబ్బుకు అమ్మి లాభాలు పొందేవాళ్ళం కాదు మేము అని. ఏమనుకున్నారో మరి వూరికే వదిలారు. నా బ్యాగ్‌కు ఇంకో చోట వెళ్ళాం. దాని స్టాండ్ లేదని దబాయిస్తే వేరే ఏదో చూపాడు. ఇంత మంచిగ వున్నదేమిటా అనుకొన్న. బయట ప్యాకెట్‌లోని మంచి చీర అలానే వుంది. ఇంటికొచ్చి చూస్తే తెలిసింది, వాడి మంచి తనానికి కారణం, నా రిస్ట్‌వాచ్ ఒకటి కొట్టేశాడని. కంప్లెయింట్ ఇచ్చి తిరిగే ఓపిక లేకపోయింది. నా అనుభవాన్ని మా అమ్మాయికు ఫోన్‌చేసి చెబితే అయ్యో సారీ మమ్మీ! అంది.

శనివారం తిరుపతి వెళ్దామంటే, మా వారు పడనీయలేదు. ఆదివారం తిరిగి బళ్ళారి ప్రయాణం పెట్టుకొన్నాం కద హడావిడిగ ఎందుకు నింపాదిగ వద్దాం అన్నారు. ఏరు దాటాక తెప్ప తగిలేసే రకం. నేనొక్కదానిని వెళ్తాలెండి. బస్సులో వెళ్ళి, బస్సులో రావటం ఏం కష్టం అన్నా చిరాకుగ. సరె అన్నారె గాని, నేనూ వస్తాలే అనలేదు మొండి మహారాజు. ఇలాంటి మనిషితో ఇలా ప్రతీదానికీ 40 ఏళ్ళుగ నెట్టుకొస్తున్న నాకు ఇవ్వాలి పద్మశ్రీ లాంటి బిరుదులు. మా సునీత 11 ఏళ్ళ తన కొడుకు శరత్‌ను నా వెంట పంపుతానంటె సరె అన్నా.

ప్రొద్దుట 6 గంటలకంతా బస్సుస్టాపుకెళ్తే 7 గంటలకు వచ్చింది బస్సు. మా అల్లుడు మమ్మల్ని ఎక్కించి బస్సు నెంబర్ నోట్ చేసుకొని రాత్రి 9 గంటలకొస్తానని చెప్పి వెళ్ళాడు మారుతీలో. ఇక మా నంబర్‌లో

కూచుందామంటే అప్పటికే ఎవరో వున్నారు. అది మా నంబరు సీట్లంటే, మావని వారన్నారు. చూస్తే ఇద్దరికీ అవే నంబర్లు ఇచ్చాడు. కండక్టర్ వచ్చేదాకా ఫ్రంట్ లైనులోని సీట్లు చాలా బాగుంది, కాళీగా వుంటే అందులో కూచున్నాం నేను, నా మనవడు.

కండక్టర్ వచ్చాక పొరపాటు తెలుసుకొని, తరువాతి స్టాప్‌లో వేరే బస్సు ఎక్కండని ఆ బస్సునంబరు ఇచ్చాడు. తీరా ఆ బస్సులో చూస్తే ఆ సీట్లు మధ్యలో ఇరుక్కొని ఏమి బాగు లేదు. అందుకే మీ వల్ల జరిగిన పొరపాటుకు మేమెలా బాధ్యులం. మా అల్లుడు రాత్రి ఈ నంబరు బస్సులో మేము లేకపోతే కంగారు పడ్తారని మొండికేసి చక్కటి ఆ ముందు సీట్లో కూచొన్నా. ఈ హడావిడిలో బ్రేక్‌ఫాస్ట్ కూపన్ కూడ అందలేదు మాకు. పోతే పోయింది లెమ్మని అమ్మాయి ప్యాక్ చేసిన శాండ్‌విచ్ తిన్నాం.

బస్సులో అంతా కండక్టర్ నస ఇంకో బస్సులో వెళ్ళమని. నేనేమి మాట్లాడ లేదు. చిత్తూరులో కాబోలు ఒక హెడ్ కానిస్టేబుల్ బస్సు ఎక్కితే అతనితో ఏదేదో చెప్పి నన్ను దింపాలని చూశాడు. కాని ఆ హెడ్‌గారిని పిలిచి మా వారు ఎవరో చెప్పి ఫలానా ఫలానా ఎస్.పి.లు ఎక్కడున్నారని వివరాలన్నీ అడిగా. అతను దిగేటప్పుడు వెళ్ళొస్తాను మేడం అని సెల్యూట్ చేసి వెళ్ళాడు. ఇక అప్పటి నుండి కండక్టర్ మా గొడవకు రాలేదు. ఎంతో టెన్షన్‌లో ఇదంతా గమనిస్తున్న మా ఈశ్వర్ శరణ్ పెద్ద రిలీఫ్‌గా ఫీలయ్యాడు.

సీజన్ కానందువల్ల స్వామిదర్శనం హాయిగా నిదానంగా చేయగలిగాం. దైవ దర్శనం ప్రశాంతంగ జరిగినందుకు బాగా తృప్తిగ అనిపించింది. ఎన్ని ఆటంకాలొచ్చినా సుఖాంతం అయినందుకు దేవుడికి మనసులోనే ధన్యవాదాలర్పించాను.

94లో తిరిగి రెండవమారు కనీసం 2 ఏళ్ళు వుండాలని వెళ్ళా అమెరికాకు ఒంటరిగానే! ఇంగ్లండ్‌లో గేట్ దగ్గరకు రాలేదు అమెరికా వెళ్ళే ప్లేను. మమ్మలినందరిని ఓ బస్సులో అరమైలు దూరంలో వున్న ప్లేను దగ్గరికి తీసికెళ్ళి ఎక్కించారు. ఎందుకని అడిగితే లేటు అవకూడదని ముక్తసరిగ జవాబిచ్చారు. అంతకు ముందు రోజు సందడిలో అమ్మాయి ఇంట్లో మెడ్రాస్‌లో వార్తలు వినలేదు. వినివుంటే కారణం తెలిసేది. ఫొందు లాక్ చేరాక మనమరాలు అమ్మమ్మ కేమ్, అమ్మమ్మ కేమ్ ఝూ...య్ అని చేతులు, కాళ్ళు, కళ్ళు త్రిప్పుతూ డాన్స్ చేస్తుంటే ఆనందిస్తూ అసంకల్పితంగ టి.వి. వార్తలు విన్నా. అందులో IRA వాళ్ళు లండన్ హీత్రూ ఎయిర్ పోర్టులో వరుసగ రెండవరోజు కూడ బాంబులు పెట్టగ, సెక్యూరిటీ వాళ్ళు కనుగొన్నారని తెలిసింది. కొంచెంలో తప్పింది ఆపద. Anyway నేను ఎక్కడికి వెళ్ళినా ఆపదలు 0000000వెంటపడుతూనే వుంటాయనేది నగ్న సత్యం! 2,3, నెలలో పోయాక మావారు, పిన్ని గారు కూడ అమెరికా వచ్చే వుండింది. But man proposes and God disposes! అనేది అక్షరాల నిజం అయింది నా విషయంలో. రెండేళ్ళు వుందామనుకొన్న నేను రెండు నెలల్లోనే తిరిగి వచ్చా ఇండియాకు, పిన్నిగారి అనారోగ్యం వల్ల.

ఈమారు సింగపూర్ ఎయిర్‌వేస్‌లో వెళ్ళదలుచుకో లేదు. 11 గంటలో ఇంగ్లండ్‌లో గడిపినా ఫరవా లేదు నా సామాను జాగ్రత్తగ వస్తాయని బ్రిటిష్ ఎయిర్ వేస్‌లో మెడ్రాస్‌కు తీసుకొన్న వయా బొంబాయి. ముగ్గురు అమ్మాయిలు పరిచయం అవడం వల్ల ఇంగ్లండ్‌లో బోర్ అనిపించ లేదు. ఒంటరిగ సైట్ సీయింగ్ వెళ్ళే రిస్క్ తీసుకో లేదు నేను. అసలే ఒంటరిగ వెళ్తే ఆపదలు వెన్నంటి వుంటాయి నాకు. ఏ గొడవలూ లేక ఇండియా చేరితే చాలు దేవుడా అనుకొన్నా. అయ్యో అంత అదృష్టం కూడానా నాకు.

బొంబాయిలో 2 గంటలు ఆగిన మా విమానం, వీల్ ఏదో స్టక్ అయినందువల్ల మెడ్రాస్ వెళ్ళదన్నారు. ఏరాయి అయితేనేం పళ్ళూడగొట్టడానికని – కారణం ఏదైనా ఇబ్బంది తప్పదు కద నాకు. బ్యాచెస్ ప్రకారం డొమెస్టిక్ ప్లేన్స్‌లో మెడ్రాసు పంపుతామనీ, వీలుకాని వారిని హోటల్‌లో వుంచి మరు రోజు పంపుతామనీ అన్నారు. ఎలాగో తంటాలు పడి ఫస్ట్ బ్యాచ్‌లో వెళ్ళే 12 మందితో నా పేరు కలిపాను.

సరె 2 దయ్యంలాంటి సూట్‌కాసులు బుద్ధి లేక తీసుకొచ్చిన పెద్ద న్యావీబ్లూ బ్యాగ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి, బస్సులో శాంతా క్రూజ్ ఎయిర్‌పోర్టుకు తెచ్చాం. గుడ్డిలో మెల్ల! 100రూ. టిప్గ తీసుకన్నా బస్సులోని మనిషి బాగ హెల్ప్ చేశాడు. ఇక ఆ ఎయిర్‌పోర్ట్ చూడాలి! చేపల బజారులాగ హీనాతి హీనంగా వుంది. మన హైదరాబాద్ విమానాశ్రయం, అందులోని బాత్‌రూమ్స్ ఎన్నోరెట్లు బాగున్నాయి. ప్లేన్ గేటు దగ్గరికి రాదు కాబట్టి, దున్నపోతు లాంటి ఆబ్యాగ్‌ను ఈడ్చి కెళ్ళా. నా అవస్థ చూడలేక జమైకా నుండి విజయవాడ వస్తున్న కాట్రగడ్డ మణి బాగా సహాయం చేసింది. ఇక మీదట ఇటువంటి సందర్భం వచ్చినా క్యారీఆన్ లగేజ్ బరువని తీసికెళ్ళకూడదని బాగ బుద్ధి వచ్చిందనీ చెంపలు వాయించుకున్నా.

మెడ్రాస్‌కు ఫలానా వారు వస్తున్నారని మెసేజ్ ఇస్తామన్నారు బ్రిటిష్ ఎయిర్ వేస్‌వాళ్ళు. కాని మెడ్రాస్‌లో దిగాక మా అల్లుడు కనిపించ లేదు. సామాను కార్టులో వేసుకొని నేను, మణి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు వెళ్తే అక్కడ లేరు. అరగంట గడిచాక మణి కజిన్ వస్తే తను వెళ్ళింది. ఇంటికి ఫోన్ చేస్తే నో రెస్పాన్స్! ఏమి చేయాలో తోచక భగవన్నామ స్మరణ చేస్తూ బయటనే వున్న సామాను వున్న కార్టుతో. మరో 15 నిమిషాలకు మా అల్లుడు అజిత్, వియ్యంకులు కృష్ణమూర్తిగారు వచ్చారు. అప్పుడు తెలిసింది బ్రిటిష్ ఎయిర్‌వేస్ వాళ్లు ఏ మెసేజ్ ఇవ్వలేదనీ, రాత్రి 7:30కు ప్లేను 4,5 గంటలు లేటుగ వస్తుందని. అందుకే ఇంటికి వెళ్ళి వచ్చారట.

బళ్ళారి వచ్చాక ఇక చూడాలి మావారి ఎగతాళి! ఈవిడగారు ఒంటరిగ ఎప్పుడు ఎక్కడికెళ్ళినా ఏదో గలాటా చేసుకొస్తుంది. నీకు సరె...పాపం నీతో పాటు ప్రయాణం చేసిన వారికి కూడ ఇక్కట్లు తప్పవే! అని అక్కడికేదో ఆపదల మీద ప్రేమతో నేనే వాటిని కొని తెచ్చుకున్నట్లు!


ఏ చిన్న విషయమైనా ఎంతో ఇబ్బంది పడ్తేకాని నాకు లభించదు. అది నా జాతక ప్రభావం! ఎటొచ్చీ అన్నీ సుఖాంతం అవుతాయి. అదే తృప్తి! నా జీవితంలో చిన్నచిన్న ఆపదలు లెక్కలేనన్ని వున్నాయి. నాకు ప్రతి ఒక్కటీ జ్ఞాపకమే! ఎవరన్నా మధుర స్మృతులు గుర్తించుకొంటారేమో గాని, నాలాగ ఎదురైన ఆపదలను జ్ఞాపకం వుంచుకోరేమో!


# Peter Santhosh Kollory

**Attorney at Law**

216 Stelton Road, Suite A-1
Piscataway, NJ 08854
(908) 424-0505

General practice of law with emphasis on immigration, wills, estates, taxes, credits, collections and other legal matters. Available in the evenings and weekends for consultation. Please note fluency in TELUGU.



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

## Financial Planning For:

- Education
- Business Issues
- Retirement Planning
- Tax Management
- Estate Planning Design
- Investments

Call today for a free introductory consultation

Sekhar Vemparala MBA, CFP

61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

(800) 437-8526

AMERICAN EXPRESS®

FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**

Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents